సత్యం, సమర్థత, విశ్వసనీయత

# సాక్ష్యం

తెలుగు దినపత్రిక

Telangana

హైదరాబాద్
మంగళవారం 22 జూలై 2025
Published from Hyderabad, Karim nagar & Nalgonda, Vijayawada.

సంపుటి: 16 | సంచిక: 204
పేజీలు: 08 | వెల: రూ.2:00

WWW.SAKSHYAM.COM



## రాజకీయ పోరాటాల్లో ఈడీని ఎందుకు లాగుతారు

ఇవన్నీ బయట చూసుకోండి
ముడా కేసులో ఈడీపై సుప్రీం ఆగ్రహం
కేసును కొట్టివేస్తూ అత్యున్నత న్యాయస్థానం తీర్పు

న్యూఢిల్లీ,జూలై21(సాక్ష్యం): కర్ణాటకలోని రూ.వందల కోట్ల విలువైన మైసూరు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ కుంభకోణానికి సంబంధించి.. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌కు సుప్రీం కోర్టులో చుక్కెదురైంది. ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్ధరామయ్య సతీమణి బీఎం పార్వతికి సమన్లు

మిగతా 3 లో..



## చీదరించుకునేలా రాజకీయ నేతల భాష

మండలిచైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి

నల్లగొండ,జూలై21(సాక్ష్యం): రాజకీయ నాయకులు మాట్లాడే భాష వింటున్న ప్రజలు చీదరించు కుంటున్నారని శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. రాజకీయాల్లో భాషా వ్యవహారం పూర్తిగా దిగజారిందని అసహనం వ్యక్తం చేశారు. ప్రతి నాయకుడు ఆత్మపరిశీలన చేసుకోవాలన్నారు.

మిగతా 3 లో..



# జాగ్రత్తలు తీసుకోండి

## భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండండి

- ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలి
- అధికారులు క్షేత్రస్తాయిలో పర్యవేక్షించాలి
- హైదరాబాద్‌లో ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూడండి
- అంటువ్యాధులు ప్రబలకుండా గిరిజన ప్రాంతాల్లో ప్రత్యేక దృష్టి
- యూరియా కొరత లేకున్నా కొందరు అసత్య ప్రచారాలు
- 25నుంచి కొత్తరేషన్ కార్డుల పంపిణీకి చర్యలు
- కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో సీఎం రేవంత్ రెడ్డి

భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్లను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. అన్ని విభాగాల అధికారులను అప్రమత్తం చేయాలని వారికి సూచించారు. సోమవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో అన్ని జిల్లాల కలెక్టర్లతో సీఎం రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జూన్ నుంచి ఇప్పటి వరకు 21 శాతం వర్షపాతం నమోదు అయ్యిందని.. ఇది తక్కువ వర్షపాతమని సీఎం పేర్కొన్నారు. అయితే గత మూడు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయని.. అన్ని విభాగాలను అప్రమత్తం చేసి ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూడాలని ఆదేశించారు. భారీ వర్షాల నేపథ్యంలో హైదరాబాద్ నగరంలో ఇప్పటికే 150 బృందాలను ఏర్పాటు- చేశామని ముఖ్యమంత్రి చెప్పుకొచ్చారు. వాతావరణ సూచనలకు అనుగుణంగా కమాండ్ కంట్రోల్ రూమ్ నుంచి సమన్వయం చేసుకుని ముందుగానే బృందాలను పంపిస్తున్నామని చెప్పారు.

హైదరాబాద్,జూలై21(సాక్ష్యం): పోలీస్ కమిషనరేట్లల్లోని ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో ఉ ఒడాలని ఆదేశించారు. హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా సమన్వయంతో పని చేయాలని సూచించారు. జిల్లాల్లో పిడుగుపాటు- కారణంగా జరిగే నష్టాల వివరాలు నమోదు చేయాలని వారికి వివరించారు. గిరిజనులు అంటువ్యాధుల బారిన పడకుండా ఐటీడీఏ ప్రాంతాల అధికారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యులు ఎల్లవేళలా ప్రజలకు అందుబాటు-లో ఉ ఒడేలా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే పశువులకు సంబంధించి వెటర్నరీ విభాగం సైతం అప్రమత్తంగా ఉండాలని హుకుం జారీ చేశారు. ఆ క్రమంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్లను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. అజాగ్రత్తగా ఉంటే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి తేల్చి చెప్పారు. ప్రతీరోజు జిల్లా కలెక్టర్ల కార్యాచరణకు సంబంధించి ప్రభుత్వానికి పూర్తి నివేదికను అందించాలని సీఎస్ రామకృష్ణారావును ఈ సందర్భంగా సిఎం ఆదేశించారు. భారీ వర్షాలను దృష్టిలో పెట్టుకుని.. సాగునీటికి సంబంధించి వాటర్ మేనేజ్‌మెంట్ ఉండాలని సీఎం రేవంత్ రెడ్డిగ అభిప్రాయపడ్డారు. 2 కోట్ల 85 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం ఉత్పత్తి చేయడం ద్వారా దేశంలోనే తెలంగాణ నెంబర్ వన్ స్థానంలో నిలిచిందని ఆయన గుర్తు చేశారు. యూరియా స్టాక్‌కు సంబంధించి

మిగతా 3 లో..

## విజయోత్సవ వేళ పార్లమెంట్
# సమావేశాలు

- ఉగ్రవాదం, నక్సలిజం నుంచి విముక్తి
- దేశ సైనిక శక్తిని ప్రపంచం గుర్తించింది
- అంతరిక్షంలో త్రివరణ పతాకం ఎగరేసిన శుభాంశు శుక్లా
- పార్లమెంట్ ముందు మీడియాతో ప్రధాని మోడీ
- పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభం
- లోక్‌సభలో నినాదాలతో తొలిరోజు వాయిదా
- రాజ్యసభలో నలుగురు కొత్త సభ్యుల ప్రమాణం
- తొలిరోజు లోక్‌సభలో గందరగోళం
- విపక్షాల నిరసనల మధ్యే నేటికి వాయిదా



న్యూఢిల్లీ,జూలై21 : స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి భారతదేశం ఉగ్రవాదం, నక్సలిజం వంటి సమస్యలను ఎదుర్కొంటోందని ప్రధాని మోడీ అన్నారు. నేడు నక్సలిజం, మావోయిజం ప్రభావం వేగంగా తగ్గుతోందని చెప్పారు. దేశ భద్రతా దళాలు ఉత్సాహంతో విజయం వైపు పయనిస్తున్నాయని, వందలాది జిల్లాలు నక్సలిజం ప్రభావం నుంచి విముక్తి పొందాయని ఆయన తెలిపారు. గతంలో రెడ్ కారిడార్‌గా పిలిచే ప్రాంతాలు ఇప్పుడు గ్రీన్ జోన్‌లుగా మారుతున్నాయని, ఇది దేశ ఉజ్వల భవిష్యత్తుకు నిదర్శనమని

మిగతా 5 లో..

### ఆపరేషన్ సిందూర్‌పై చర్చించాలి

- ట్రంప్ వ్యాఖ్యలపై వివరణ ఇవ్వాలి
- రాజ్యసభలో విపక్షనేత ఖర్గే డిమాండ్
- లోక్‌సభలో గొంతు నొక్కారు
- మాట్లాడే అవకాశం ఇవ్వడం లేదు
- ఏక పక్షంగా సమావేశాల తీరు
- విపక్షనేత రాహుల్ గాంధీ ఆరోపణ

న్యూఢిల్లీ,జూలై21 : వర్షాకాల పార్లమెంట్ సమావేశాలు ప్రారంభమయ్యాయి. ఉభయ సభల కార్యకలాపాలు ప్రారంభమయ్యాయి. ఈ క్రమంలో రాజ్యసభలో ప్రతిపక్ష నేత మల్లికార్జున్ ఖర్గే ఇటీవలి భారత్-పాకిస్తాన్ సంఘర్షణ సమయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన శాంతి ఒప్పందం వాదనలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఏప్రిల్ 22న జరిగిన పెహల్గామ్ దాడి గురించి మాట్లాడుతూ, ఖర్గే ఆందోళన వ్యక్తం చేశారు. ఈ దాడి జరిగి నెలలు గడిచినా, ఆ ఉగ్రవాదులను ఇప్పటి వరకు పట్టుకోలేదు,

మిగతా 5 లో..

### కేరళ మాజీ సిఎం విఎస్ అచ్యుతానందన్
# కన్నుమూత

- 101 ఏళ్ల వయసులో గుండెపోటుతో మృతి
- సిపిఎం ఏర్పాటు, ఉద్యమాల్లో కీలక భూమిక
- భూస్వాములపై పోరాటంలో అలుపెరగని నేత



తిరువనంతపురం,జూలై21(సాక్ష్యం): కమ్యూనిస్టు కురువృద్ధుడు, కేరళ మాజీ ముఖ్యమంత్రి వి.ఎస్.అచ్యుతానందన్ (101) కన్నుమూశారు. గత నెల 23న గుండెపోటుతో ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చేరగా.. ఆయన ఆరోగ్య పరిస్థితి మరింతగా క్షీణించడంతో సోమవారం తుదిశ్వాస విడిచారు. 2006 నుంచి 2011 వరకు ఆయన కేరళకు సీఎంగా పనిచేసారు. అవిభక్త వామపక్ష పార్టీలో చీలిక తర్వాత సీపీఎంను స్థాపించిన వ్యక్తుల్లో అచ్యుతానందన్ కూడా ఒకరు. 1923 అక్టోబరు 20న కేరళలో వెనకబడిన ఓ నిరుపేద కుటుంబంలో

మిగతా 3 లో..

### పార్లమెంట్‌లో వ్యూహంపై మోడీ చర్చలు
### మంత్రులతో ప్రధాని సమీక్ష

న్యూఢిల్లీ,జూలై21(సాక్ష్యం): పార్లమెంటు- సమావేశాల్లో తొలిరోజు గందరగోళ పరిస్థితి నెలకొంది. పహల్గాం దాడి, ఆపరేషన్ సింధూర్, అహ్మదాబాద్ విమాన ప్రమాదాలపై మోడీ స్పందించాలని ప్రతిపక్ష సభ్యులు పట్టుబట్టడంతో గందరగోళం నెలకొంది. ఈ సమయంలోనే ప్రధాని నరేంద్ర మోడీ అధ్యక్షతన పార్లమెంట్ హౌస్‌లో ఉ న్నతస్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశానికి జెపి నడ్డా, ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్, న్యాయ మంత్రి అర్జున్ మేఘ్వాల్, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు, వ్యవసాయ మంత్రి శివరాజ్‌సింగ్

మిగతా 2 లో..

## వేసవిలోనూ సాగునీరిచ్చిన
# ఘనత బిఆర్ఎస్‌ది

- హల్దీవాగులో లిఫ్ట్ ద్వారా నీరిచ్చి ఆదున్నాం
- కాంగ్రెస్ రాకతో పడిపోయిన భూముల ధరలు
- గజ్వేల్ కార్యకర్తల సమావేశలో హరీష్‌రావు విమర్శలు
- స్థానిక ఎన్నికల్లో సత్తా చాటుతాం
- ఎన్నికలు ఎప్పుడు జరిగినా విజయం మాదే



గజ్వెల్,జూలై21(సాక్ష్యం): భారత రాష్ట్ర సమితి హయాంలో వేసవిలోనూ పంటల సాగుకు తగినంత నీరు ఇచ్చామని సిదిపేట బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. గతంలో హల్దీ వాగులో లిఫ్ట్ పెట్టి గద్దర్ వాళ్ల ఊరికి నీళు వచ్చేలా చేశామని చెప్పారు. కేసీఆర్ పాలనను

మిగతా 2 లో..

## జివో 49ని నిలిపివేత

- ఆదివాసీల ఆందోళనతో దిగొచ్చిన ప్రభుత్వం
- జివో 49ని నిలిపివేస్తూ సిఎం రేవంత్ నిర్ణయం
- సీఎంను కలిసిన మంత్రి సీతక్క తదితరులు

హైదరాబాద్,జూలై21(సాక్ష్యం): ఆదిలాబాద్ జిల్లాలో కుమురం భీం కన్జర్వేషన్ కారిడార్ కోసం ఇచ్చిన జీవో 49ని రాష్ట్ర ప్రభుత్వం నిలిపివేసింది. ఆదివాసీల అనుమానాలు, ఆందోళనల నేపథ్యంలో జీవో 49 నిలిపివేయాలని అధికారులను సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. తడోబా -టైగర్ రిజర్వ్, కవ్వాల్ -టైగర్ రిజర్వ్‌లను కలుపుతూ మధ్యలో ఉన్న ప్రాంతంలో

మిగతా 2 లో..

### 42శాతం రిజర్వేషన్లపై
# కాంగ్రెస్ మోసం

## సాధ్యం కాదని తెలిసీ బీసీ ఓట్ల రాజకీయం

రిజర్వేషన్లను తొమ్మిదో షెడ్యూల్‌లో ఎలా పెడతారు

ఢిల్లీలో మీడియా సమావేశంలో బిజెపి అధ్యక్షుడు రామ్



న్యూఢిల్లీ,జూలై21(సాక్ష్యం): బీసీ రిజర్వేషన్ల విషయంలో కేంద్ర ప్రభుత్వం, భాజపాపై నిందలు వేస్తే ఊరుకోబోమని ఆ పార్టీ తెలంగాణ అధ్యక్షుడు రామచంద్రరావు అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని మోసం చేశారని.. సాధ్యం కాదని తెలిసినా బిల్లు తీసుకొచ్చారని విమర్శించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధ్యం కాదని తెలిసినా.. ఓటు- బ్యాంకు పాలిటిక్స్ కోసం మోసం చేస్తున్నారని మండిపడ్డారు. దిల్లీలో నిర్వహించిన మీడియా సమావేశంలో రామచంద్రరావు మాట్లాడారు. అసాధ్యమైన పనిని కేంద్రంపైకి నెట్టివేస్తున్నారన్నారు. భాజపా, కేంద్ర ప్రభుత్వంపై నిందలు వస్తే ఊరుకోం. మీకు న్యాయ సలహాదారులు లేరా?ముస్లింలకు 10 శాతం రిజర్వేషన్ తీసివేసి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలి. ముస్లింలకు ఇచ్చినవి రాజకీయ రిజర్వేషన్లు.. అందుకే వ్యతిరేకిస్తున్నాం.

## లిక్కర్ మాఫియా గుప్పిట్లో ప్రభుత్వం

- కల్లు కాంపౌడ్‌లను ఎత్తేసే కుట్ర
- కులవృత్తులను అగౌరవపరుస్తున్న కాంగ్రెస్
- మండిపడ్డ మాజీమంత్రి శ్రీనివాస్ గౌడ్




హైదరాబాద్,జూలై21 : కుల వృత్తులను కాపాడుతామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు వాటిని నాశనం చేయాలని చూస్తుందని మాజీ మంత్రి వి.శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఏ కుల వృత్తిపై ప్రభుత్వం దృష్టి సారించడం లేదన్నారు. సోమవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో మీడియాతో ఆయన మాట్లాడారు. ఆదాయం వచ్చే కుల

మిగతా 3 లో..



# బెట్టింగ్ యాప్ కేసు దర్యాప్తు ముమ్మరం

రానా, విజయ్ దేవరకొండ, ప్రకాశ్ రాజ్, మంచు లక్ష్మిలకు నోటీసులు

## విచారణకు రావాలని ఆదేశించిన ఈడీ

హైదరాబాద్,జూలై21(సాక్ష్యం): బెట్టింగ్ యాప్ కేసులో ఈడీ అధికారులు సినీ సెలబ్రిటీలకు షాక్ ఇచ్చారు. ఈ కేసులో ముమ్మరంగా విచారణ చేస్తున్న క్రమంలో బెట్టింగ్ యాప్ కేసులో నిందితులుగా ఉన్న సినీ సెలబ్రెటీలకు సోమవారం నోటీసులు జారీ చేశారు. ఇప్పటికే పలువురిని పోలీసులు విచారించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో దగ్గుబాటి రానా, ప్రకాష్‌రాజ్, విజయ్ దేవరకొండ, మంచు లక్ష్మీప్రసన్న విచారణకి హాజరవ్వాలని ఈడీ అధికారులు నోటీసులు పంపించారు. జులై 23న దగ్గుబాటి రానా, జులై30న ప్రకాష్‌రాజ్,

మిగతా 2 లో..

LIC HFL
LIC HOUSING FINANCE LTD.

# ఎల్ఐసి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

బ్యాక్ ఆఫీస్, 201, 2వ అంతస్తు, క్రిష్ సఫైర్, మాదాపూర్, హైటెక్ సిటీ, మెయిన్ రోడ్, హైదరాబాద్-500081, ఫోన్ నెం. 040-40052223

## డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద నోటీజు జారీ చేయడమైనది.

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా మీ అభ్యర్ధన మేరకు (ఈ క్రింద తెలిపిన కాలమ్ నెం. 2లోని వ్యక్తులకు) **ఎల్ఐసి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్** వారు కాలమ్ నెం. 3లో పొందుపర్చిన వివరముల ప్రకారం షెడ్యూల్ ఆస్తులపై హౌసింగ్ లోన్ మంజూరు చేయడమైనది. **ఎల్ఐసి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్** వారికి మీరు చెల్లించవలసిన బకాయిలు చెల్లించుటలో విఫలమైనందున మీ రుణ ఖాతాలను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారు జారీ చేసిన సూచనలు అనుసరించి నిరర్ధక ఆస్తులుగా వర్గీకరించడమైనది. ఇందుకు సంబంధించి బకాయి చెల్లించమని కోరుతూ రిజిస్టర్డ్ పోస్టు ద్వారా మీకు పంపిన **డిమాండ్ నోటీసులు** బట్వాడా కాకుండానే మాకు తిరిగి వచ్చినవి. కావున సదరు నోటీసును ఈ పత్రికా ప్రచురణ ద్వారా తెలియజేయుచున్నాము.
ఒక వేళ మీరు (ఈ క్రింద తెలిపిన కాలమ్ నెం. 2లోని వ్యక్తులు) SARFAESI యాక్ట్ 2002లోని **సెక్షన్ 13(2)** క్రింద తెలిపిన విధంగా కాలమ్ నెం. 4లోని బకాయి మొత్తమును & భవిష్య వడ్డీ, అనుషంగిక ఖర్చులు, చార్జీలతో సహా ఈ నోటీసు తేదీ నుండి **60 రోజులలోగా** తిరిగి చెల్లించుటలో విఫలమైనట్లయితే **ఎల్ఐసి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్** వారి SARFAESI యాక్ట్ సెక్షన్ 13(4) క్రింద మరియు వర్తించు ఇతర నిబంధనల క్రింద అన్ని లేదా ఏవేని హక్కులను వినియోగించుకొనెదరు. **ఎల్ఐసి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్** వారు చట్టములోని ఏదైనా ఇతర నిబంధనల క్రింద అవసరమని భావిస్తే సదరు ఇతర చర్యలు లేదా లీగల్ ప్రొసీడింగ్స్ చేపట్టుటకు ఎటువంటి ప్రతికూలాభిప్రాయం లేకుండా ఈ నోటీసు జారీ చేయడమైనది.

| క్ర. సం. | రుణగ్రహీతల పేరు & చిరునామాలు | తనఖాపెట్టిన ఆస్తులు | రావలసిన బకాయి మొత్తము (రూ.లలో) |
|---|---|---|---|
| 1 | **1) శ్రీమతి విజయ మల్లం (ప్రాథమిక దరఖాస్తుదారు),** ఇం.నెం. 3-4-1006/1/8, పి. నెం. 1, సత్యం ఎపిటిఎస్ బస్ డిపో లైన్, బర్కత్‌పూర్, హిమాయత్ నగర్, కాచిగూడ, హైదరాబాద్, తెలంగాణ-500027. **ఇంకా ఇక్కడ కూడా శ్రీమతి విజయ మల్లం,** రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, ఎం పి పి ఎల్లా రెడ్డి, తెలంగాణ ప్రభుత్వం, హైదరాబాద్, తెలంగాణ-503122 **ఇంకా ఇక్కడ కూడా శ్రీమతి విజయ మల్లం,** ఫ్లాట్ నెం. ఎస్1, 2వ అంతస్తు, మున్సిపల్ నెం. 3-4-1006/1/8, సత్యం అపార్ట్‌మెంట్స్, బర్కత్‌పుర, హైదరాబాద్, తెలంగాణ-500027. **2) శ్రీమతి సుభద్ర మల్లం (సహ-దరఖాస్తుదారు),** ఇం.నెం. 2-1-332/1/8/ఎ, నల్లకుంట, హైదరాబాద్, తెలంగాణ-500044 ఇంకా ఇక్కడ కూడా: **శ్రీమతి సుభద్ర మల్లం,** ఫ్లాట్ నెం. ఎస్1, 2వ అంతస్తు, మున్సిపల్ నెం. 3-4-1006/1/8, సత్యం అపార్ట్‌మెంట్స్, బర్కత్‌పుర, హైదరాబాద్, తెలంగాణ-500027. **3) శ్రీ రమణ వి కె మల్లం (హామీదారు),** ఇడబ్ల్యుఎస్-71, శివాలయం రోడ్, రోడ్ నెం. 3, కెపిహెచ్‌బి కాలనీ, తిరుమలగిరి, హైదరాబాద్, తెలంగాణ-500085 ఇంకా ఇక్కడ కూడా: **శ్రీ రమణ వి కె మల్లం,** ఫ్లాట్ నెం. ఎస్1, 2వ అంతస్తు, మున్సిపల్ నెం. 3-4-1006/1/8, సత్యం అపార్ట్‌మెంట్స్, బర్కత్‌పుర, హైదరాబాద్, తెలంగాణ-500027. **రుణ ఖాతా నెంలు. 712500002098/712500002250, డిమాండ్ నోటీసు తేది: 19.06.2025** | శ్రీమతి విజయ మల్లం కి చెందియుండి రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 3277/2018, తేది: 08.10.2018 ప్రకారం తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్, బర్కత్‌పుర వద్ద 572.2 చ॥గ॥లలో 47.68 చ॥గ॥ల భూబి 1/12వ అవిభాజ్యవాటాలో 900 చ॥అ॥ల బిల్టప్ ఏరియా, కార్ పార్కింగ్‌తో కలుపుకొని "సత్యం అపార్ట్‌మెంట్" భవన కాంప్లెక్స్‌లోని రెండవ అంతస్తులో నిర్మించబడిన మున్సిపల్ నెం. 3-4-1006/1/డిలోని ఫ్లాట్ నెం. ఎస్1, తూర్పు వైపు ఇం.నెం. 3-4-1006 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: రోడ్డు (ఖాళీ ప్రదేశం), దక్షిణం: ఫ్లాట్ నెం. ఎస్2, తూర్పు: కారిడార్, స్టెయిర్ కేస్, ఖాళీ ప్రదేశం, పడమర: ఖాళీ ప్రదేశం. | **తేది: 20.06.2025** నాటికి దిగువ వివరించిన విధముగా రూ. **20,30,422.67 + వడ్డీ + చెల్లింపు తేదీ వరకు అన్ని ఇతర చార్జీలు అదనము** |
| 2 | **1) శ్రీ సత్యనారాయణ మైలారం (దరఖాస్తుదారు), తండ్రి ఎం. కిష్టయ్య,** ఇం.నెం. 3-10-212, గుంటి జంగయ్య కాలనీ, చింతలకుంట, హైదరాబాద్, తెలంగాణ-500074 ఇంకా ఇక్కడ కూడా **శ్రీ సత్యనారాయణ మైలారం,** ఎంప్లాయి నెం. 12122, జిహెచ్‌ఎంసి ఫలక్‌నుమా, హైదరాబాద్, తెలంగాణ-500 009 ఇంకా ఇక్కడ కూడా **శ్రీ సత్యనారాయణ మైలారం,** ఫ్లాట్ నెం. 311, 3వ అంతస్తు, సుధాకర్స్ లేక్ వ్యూ అపార్ట్‌మెంట్, మీర్‌పేట్ గ్రా॥, బాలాపూర్ మండలం, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ-500 007. **2) శ్రీమతి మైలారం స్వప్న (సహ-దరఖాస్తుదారు),** ఇం.నెం. 3-10-212, గుంటి జంగయ్య కాలనీ, చింతలకుంట, హైదరాబాద్, తెలంగాణ-500074 ఇంకా ఇక్కడ కూడా **శ్రీమతి మైలారం స్వప్న,** ఫ్లాట్ నెం. 311, 3వ అంతస్తు, సుధాకర్స్ లేక్ వ్యూ అపార్ట్‌మెంట్, మీర్‌పేట్ గ్రామం, బాలాపూర్ మండల్, రంగారెడ్డిజిల్లా, తెలంగాణ-500007. **రుణ ఖాతా నెంలు. 7001020001944 డిమాండ్ నోటీసు తేది: 19.06.2025** | శ్రీ ఎం సత్యనారాయణ కి చెందియుండి రిజిస్టర్డ్ సేల్‌డీడ్ డాక్యుమెంట్ నెం. 1941/2024 తేది: 29.02.2024 ప్రకారం రంగారెడ్డి, ఎల్.బి. నగర్, రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా ఆఫీస్, మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ క్రింద, రంగారెడ్డి జిల్లా, బాలాపూర్ రెవెన్యూ మం॥, మీర్‌పేట్ గ్రా॥ వద్ద సర్వే నెం. 81ఎఎ లో మొత్తం 2385.98 చ॥గ॥లు లేదా ఓపెన్ ల్యాండ్‌లో నిర్మించిన 1994.97 చ॥మీ॥ల విస్తీర్ణములో 39.25 చ॥గ॥ల విస్తీర్ణంలోని భూమి అవిభాజ్య వాటా గల "శుధాకర్స్ లేక్ వ్యూ అపార్ట్‌మెంట్"గా పిలువబడే 1060 చ॥అ॥లు ఫ్లింత్ ఏరియా (కామన్ ఏరియాలు కలుపుకొని మరియు కార్ పార్కింగ్‌తో సహా) మూడవ అంతస్తులోని నివాస ఫ్లాట్ నెం. 311 యావదాస్తి. సరిహద్దులు: మొత్తం భూమి సరిహద్దులు: ఉత్తరం: యజమానుల భూమి, దక్షజణం: ఫ్లాట్ నెంలు. 106 & 115, తూర్పు: అదే సర్వే నంబరులోని యజమానుల భూమి, పడమర: 30' వెడల్పు రోడ్డు, ఫ్లాట్ కొరకు సరిహద్దులు: ఉత్తరం: ఖాళీ ప్రదేశం, దక్షిణం: ఖాళీ ప్రదేశం & స్టెయిర్‌కేస్, తూర్పు: 7'-6" వెడల్పు కారిడార్, పడమర: ఖాళీ ప్రదేశం. | **తేది: 19.06.2025** నాటికి దిగువ వివరించిన విధముగా రూ. **42,81,288.09 + వడ్డీ + చెల్లింపు తేదీ వరకు అన్ని ఇతర చార్జీలు అదనము** |
| 3 | **1) శ్రీ కుంధూరు యాకూబ్ రెడ్డి** (ప్రాథమిక దరఖాస్తుదారు) రోటోమేకర్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, ఎ-9, సర్వే నెం. 610/2 మరియు 612, ఇండస్ట్రియల్ ఏరియా, మౌలాలీ, హైదరాబాద్, తెలంగాణ-500084. ఇంకా ఇక్కడ కూడా **శ్రీ కుంధూరు యాకూబ్ రెడ్డి,** ఫ్లాట్ నెం. 186 పార్ట్, కె ఎస్ ఆర్ టౌన్‌షిప్, కీసర మండలం, సర్వే నెం. 156 పార్ట్, కుందన్‌పల్లి గ్రామం, హైదరాబాద్, తెలంగాణ-500084 **రుణ ఖాతా నెంలు. 710300016683 డిమాండ్ నోటీసు తేది: 08.06.2025** | శ్రీ కుంధూరు యాకూబ్ రెడ్డి కి చెందియుండి రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 2221/2023, తేది: 24.02.2023 ప్రకారం మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, కీసర మం॥, కుందన్‌పల్లి గ్రా॥ (దమ్మాయిగూడ మున్సిపాలిటీ క్రింద) వద్ద ఫైల్ నెం. 14494/MP2/Plg/H/2006, లేఅవుట్ పర్మిట్ నెం. 17/MP2/PLG/HUDA/07, సర్వే నెం. 156 భాగములో 100.0 చ॥గ॥లు (217.0 చ॥గ॥లలోనిది) విస్తీర్ణము కలిగిన ఫ్లాట్ నెం. 186 భాగములోని "కె.ఎస్.ఆర్. టౌన్‌షిప్‌లోని (1400.0 చ॥అ॥ల ఆర్.సి.సి.ఫ్లింత్ ఏరియాతో కలుపుకొని, గ్రౌండ్ ఫ్లోర్‌లో 700.0 చ॥అ॥లు మరియు మొదటి అంతస్తులో 700.0 చ॥అ॥లు) నివాస ఇండిపెండెంట్ గృహము యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ఫ్లాట్ నెం. 186 భాగము, దక్షిణం: ఫ్లాట్ నెం. 186 భాగము, తూర్పు: 40' వెడల్పు రోడ్డు, పడమర: అహ్మెద్‌గూడ గ్రామ సరిహద్దు. | **తేది: 08.06.2025** నాటికి దిగువ వివరించిన విధముగా రూ. **53,34,997.12 + వడ్డీ + చెల్లింపు తేదీ వరకు అన్ని ఇతర చార్జీలు అదనము** |
| 4 | **1) శ్రీ రాహుల్ రాజ్ శ్రీవాస్తవ (దరఖాస్తుదారు), తండ్రి శ్రీ శ్రీవాస్తవ రాధా రామన్,** ఫ్లాట్ నెం. 501, కౌశల్య హైట్స్, సంగీత్ నగర్, కూకట్‌పల్లి, హైదరాబాద్, తెలంగాణ-500072 ఇంకా ఇక్కడ కూడా **శ్రీ రాహుల్ రాజ్ శ్రీవాస్తవ,** మేనేజర్ ఐటి. వెబ్ ఫర్దర్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, మాదాపూర్, హైదరాబాద్, తెలంగాణ-500081 ఇంకా ఇక్కడ కూడా **శ్రీ రాహుల్ రాజ్ శ్రీవాస్తవ,** ఫ్లాట్ నెం. 511, 5వ అంతస్తు, బ్లాక్ ఎ, జి.కె'స్ జెనిత్, యాప్రాల్ గ్రామం, అల్వాల్ మండలం, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, తెలంగాణ-501501. **2) శ్రీమతి సుమన దేబాసిస్ మోండల్ (సహ-దరఖాస్తుదారు), భర్త శ్రీ రాహుల్ రాజ్ శ్రీవాస్తవ,** ఫ్లాట్ నెం. 501, కౌశల్య హైట్స్, సంగీత్ నగర్, కూకట్‌పల్లి, హైదరాబాద్, తెలంగాణ-500072 ఇంకా ఇక్కడ కూడా **శ్రీమతి సుమనా దేబాసిస్ మోండల్,** ఫ్లాట్ నెం. 511, 5వ అంతస్తు, బ్లాక్ ఎ, జి.కె'స్ జెనిత్, యాప్రాల్ గ్రా॥, అల్వాల్ మం॥, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, తెలంగాణ -501501. **రుణ ఖాతా నెంలు. 7001180002575 డిమాండ్ నోటీసు తేది: 20.06.2025** | షెడ్యూల్ ఎ: జిల్లా రిజిస్ట్రార్ మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా మరియు సబ్ రిజిస్ట్రార్ మల్కాజ్‌గిరి అధికార పరిధి క్రింద, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, అల్వాల్ మం॥, మల్కాజ్‌గిరి సర్కిల్, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ క్రింద, యాప్రాల్ గ్రా॥ వద్ద సర్వే నెంలు. 37 భాగము, 38 భాగము, 62 భాగము, 29, 59 భాగము & 64 లలో ఎ. 2-15 గుంటల భూమి విస్తీర్ణములోని జి.కె'స్ జెనిత్" అనుపేరు గల నివాస భవనము యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: రోడ్డు, దక్షిణం: స్వర్ణాంధ్ర కాలనీ, తూర్పు: జి.కెఎస్ ప్రైడ్, పడమర: సర్వే నెం. 65లోని భాగము & స్వర్ణాంధ్ర కాలనీ, షెడ్యూల్ బి: శ్రీ రాహుల్ రాజ్ శ్రీవాస్తవ మరియు శ్రీమతి సుమ మోండల్ లకు చెందియుండి రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 5367/2024, తేది: 06.08.2024 ప్రకారం జిల్లా రిజిస్ట్రార్ మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా మరియు సబ్ రిజిస్ట్రార్ మల్కాజ్‌గిరి అధికార పరిధి క్రింద, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, అల్వాల్ మం॥, మల్కాజ్‌గిరి సర్కిల్, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ క్రింద, యాప్రాల్ గ్రా॥ వద్ద సర్వే నెంలు. 37 భాగము, 58 భాగము, 62 భాగము, 29, 59 భాగము & 64 లలో ఎ. 2-15 గుంటల భూమి విస్తీర్ణములోని 82.5 చ॥గ॥లు లేదా 68.98 చ॥మీ॥ల భూమి అవిభాజ్యవాటా గల "జి.కె'స్ జెనిత్" అనుపేరు గల నివాస భవనములోని 5వ అంతస్తులో 1910 చ॥అ॥ల బిల్టప్ ఏరియా, కామన్ ఏరియాలతో కలుపుకొని బ్లాక్-ఎలోని నివాస ఫ్లాట్ నెం. 511 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ఫ్లాట్ నెం. 510, దక్షిణం: ఖాళీ ప్రదేశం, తూర్పు: ఖాళీ ప్రదేశం, పడమర: కారిడార్ & స్టెయిర్‌కేస్. | **తేది: 20.06.2025** నాటికి దిగువ వివరించిన విధముగా రూ. **75,09,643.03 + వడ్డీ + చెల్లింపు తేదీ వరకు అన్ని ఇతర చార్జీలు అదనము** |
| 5 | **1) శ్రీమతి గనగాని లావణ్య (దరఖాస్తుదారుడు), భర్త గనగాని భాస్కర్ గౌడ్,** ఎ-3, శ్రీ చక్ర రెసిడెన్సీ అపార్ట్‌మెంట్, ముత్యం రెడ్డి నగర్, దమ్మాయిగూడ, హైదరాబాద్, తెలంగాణ-500084 ఇంకా ఇక్కడ కూడా **శ్రీమతి గనగాని లావణ్య,** నవరస్ ఎడ్యుటెక్ ప్రైవేట్ లిమిటెడ్, జెబిఆర్ ప్లాజా, రోడ్ నెం. 1, చక్రాపురం, ఎ.ఎస్.రావ్ నగర్, హైదరాబాద్, తెలంగాణ- 500 084 ఇంకా ఇక్కడ కూడా **శ్రీమతి గనగాని లావణ్య,** ఫ్లాట్ నెం. 61ఇపిలోని ఇల్లు, సర్వే నెం. 406, 409 & 410, శ్రీ స్వామి అయ్యప్ప కాలనీ-2, దమ్మాయిగూడ గ్రామం, కీసర మండలం, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, తెలంగాణ-500084. **2) శ్రీ గంగాని భాస్కర్ గౌడ్ (సహ-దరఖాస్తుదారు) తండ్రి శ్రీ గంగాని కిష్టయ్య గౌడ్,** ఎ-3, శ్రీ చక్ర రెసిడెన్సీ అపార్ట్‌మెంట్, ముత్యం రెడ్డి నగర్, దమ్మాయిగూడ, హైదరాబాద్, తెలంగాణ-500084 ఇంకా ఇక్కడ కూడా **శ్రీ గంగాని భాస్కర్ గౌడ్,** సుందరం ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్, చెర్లపల్లి, హైదరాబాద్, తెలంగాణ-500084 ఇంకా ఇక్కడ కూడా **శ్రీ గంగాని భాస్కర్ గౌడ్,** ఫ్లాట్ నెం. 61 ఇపిలోని ఇల్లు, సర్వే నెం. 406, 409 & 410, శ్రీ స్వామి అయ్యప్ప కాలనీ- 2, దమ్మాయిగూడ గ్రామం, కీసర మండలం, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, తెలంగాణ- 500 084. **రుణ ఖాతా నెంలు. 710500020556 డిమాండ్ నోటీసు తేది: 21.06.2025** | శ్రీమతి గంగాని లావణ్య & శ్రీ గంగాని భ్కార్ గౌడ్ కి చెందియుండి రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 6148/2022, తేది: 06.05.2022 ప్రకారం మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, కీసర మం॥, దమ్మాయిగూ గ్రా॥ మరియు మున్సిపాలిటీ వద్ద శ్రీ స్వామి అయ్యప్ప కాలనీ -2లోని సర్వే నెం. 406, 409 & 410లలో 134 చ॥గ॥లు లేదా 112.02 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన ఫ్లాట్ నెం. 61 తూర్పు భాగము (2200 చ॥అ॥ల ఆర్‌సిసి ఫ్లింత్‌ఏరియాతో కలుపుకొని, గ్రౌండ్ 1100 చ॥అ॥లు మరియు మొదటి అంతస్తు 1100 చ॥అ॥లు)లోని నివాస గృహము యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ఫ్లాట్ నెం. 62, దక్షిణం: 30' వెడల్పు రోడ్డు, తూర్పు: ఫ్లాట్ నెం. 60, పడమర: ఫ్లాట్ నెం. 61 పడమటి భాగము. | **తేది: 21.06.2025** నాటికి దిగువ వివరించిన విధముగా రూ. **60,13,929.81 + వడ్డీ + చెల్లింపు తేదీ వరకు అన్ని ఇతర చార్జీలు అదనము** |
| 6 | **1) శ్రీమతి అనూష సంగి (ప్రాథమిక దరఖాస్తుదారు) భర్త శ్రీ సంగి శోభన్,** ఇం.నెం. 9-3-434/435, రెజిమెంటల్ బజార్, హిమాయత్‌నగర్, మేడ్చల్-మల్కాజ్‌గిరి, హైదరాబాద్, తెలంగాణ-500025 ఇంకా ఇక్కడ కూడా **శ్రీమతి అనూష సంగి,** ఫ్లాట్ నెం. 203, 1వ అంతస్తు, శేషాద్రి నిలయం, మల్కాజ్‌గిరి మునిసిపాలిటీ, శక్తినగర్, రామకృష్ణాపురం, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, హైదరాబాద్, తెలంగాణ-500056. **2) శ్రీ శోభన్ సంగి (సహ-దరఖాస్తుదారుడు),** ఇం.నెం. 9-3-434/435, రెజిమెంటల్ బజార్, మేడ్చల్-మల్కాజ్‌గిరి, హైదరాబాద్, తెలంగాణ-500025 ఇంకా ఇక్కడ కూడా **శ్రీ శోభన్ సంగి,** ఎంప్లాయి ఐడి: ఎస్-ఎస్1653, 1, మెర్సిడెస్, హైదరాబాద్, తెలంగాణ-500018 ఇంకా ఇక్కడ కూడా **శ్రీ శోభన్ సంగి,** ఫ్లాట్ నెం. 203, 1వ అంతస్తు, శేషాద్రి నిలయం, మల్కాజ్‌గిరి మున్సిపాలిటీ, శక్తినగర్, రామకృష్ణాపురం, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా, హైదరాబాద్, తెలంగాణ-500056. **రుణ ఖాతా నెంలు. 7001060000518 డిమాండ్ నోటీసు తేది: 21.06.2025** | శ్రీమతి అనూష సంగి కి చెందియుండి రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 4780/2023, తేది: 28.06.2023 ప్రకారం మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, మల్కాజ్‌గిరి సర్కిల్ మరియు మం॥, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో, రామకృష్ణాపురం, శక్తినగర్ వద్ద సర్వే నెంలు. 206, 209, 210 మరియు 211 లలోమొత్తం భూమి ఏరియా 245 చ॥గ॥లు లేదా 204.92 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. 5లో 30 చ॥గ॥లులేదా 25.08 చ॥మీ॥ల అవిభాజ్యవాటాతో సంబంధం కలిగి "శేషాద్రి నిలయం" నివాస సముదాయంలోని మొదటి అంతస్తులో, కామన్ ఏరియాలతో కలుపుకొని, 1000 చ॥అ॥ల విస్తీర్ణంలో ఉన్న నివాస ఫ్లాట్ నెం. 203 లోని మున్సిపల్ నెం. 33-166/5/203 (పిటిఐ నెం. 1170867123) కలిగిన యావదాస్తి. ఫ్లాట్ సరిహద్దులు: ఉత్తరం: ఖాళీ ప్రదేశం, దక్షిణం: ఖాళీ ప్రదేశం, తూర్పు: కారిడార్ & ప్రవేశ ద్వారం (రోడ్డు ఫేసింగ్), పడమర: కారిడార్ & ఖాళీ ప్రదేశం. భవనము సరిహద్దులు: ఉత్తరం: ఇం.నెం. 33-166/3, దక్షిణం: ఇం.నెం. 33-166/5, తూర్పు: 30' వెడల్పు రోడ్డు, పడమర: మిలిటరీ వ్యవసాయ పొలం. | **తేది: 21.06.2025** నాటికి దిగువ వివరించిన విధముగా రూ. **30,19,747.93 + వడ్డీ + చెల్లింపు తేదీ వరకు అన్ని ఇతర చార్జీలు అదనము** |
| 7 | 1) **శ్రీ పుల్లెల శ్రీధర్ (ప్రాథమిక దరఖాస్తుదారు) తండ్రి శ్రీ రాములు మంకమ్మతోట,** కరీంనగర్, తెలంగాణ-505001 ఇంకా ఇక్కడ కూడా **శ్రీ పుల్లెల శ్రీధర్ తండ్రి శ్రీ రాములు,** ఇం.నెం. 8-6-281/1, సర్వే నెం. 759, కోతిరాంపూర్, కరీంనగర్ సిటీ, కరీంనగర్, తెలంగాణ-505001. **రుణ ఖాతా నెంలు. 711600002689 డిమాండ్ నోటీసు తేది: 21.06.2025** | శ్రీ పుల్లెల శ్రీధర్ కు చెందియుండి రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 3840/2013, తేది: 23.03.2013 ప్రకారం రిజిస్ట్రేషన్ జిల్లా కరీంనగర్ మరియు కరీంనగర్, ఎస్ఆర్ఓ, జిల్లా పరిషత్, మం॥, కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్, కరీంనగర్‌లోని కరీంనగర్ లొకాలిటీ వద్ద సర్వే నెం. 759లో 244.44 చ॥గ॥లు లేదా 205.33 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన ప్లాట్‌లో 1936 చ॥అ॥ల విస్తీర్ణము గల ఫ్లింత్ ఏరియా గల ఆర్‌సిసి ఇంటి నెం. 8-6-281/1 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: 8 అడుగుల వెడల్పు రోడ్డు, దక్షిణం: సర్దార్ బచన్ సింగ్ (8-6-281) యొక్క ఇల్లు, తూర్పు: సర్దార్ బచన్ సింగ్ (8-6-281) యొక్క ఇల్లు, పడమర: 100 అడుగుల వెడల్పు రోడ్డు. | **తేది: 21.06.2025** నాటికి దిగువ వివరించిన విధముగా రూ. **6,72,010.92 + వడ్డీ + చెల్లింపు తేదీ వరకు అన్ని ఇతర చార్జీలు అదనము** |
| 8 | **1) శ్రీమతి వసంత విమల్ ముత్యాల (దరఖాస్తుదారు), భర్త శ్రీ ముత్యాల విమల్ బాబు,** ఫ్లాట్ నెం. 23-డి, ఈశాన్య ఫ్లాట్, శ్రీ అరవింద ఎన్‌క్లేవ్, చంగిచెర్ల, బోడుప్పల్ మునిసిపాలిటీ, మేడిపల్లి మండలం, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, హైదరాబాద్-500039. **2) శ్రీ ముత్యాల విమల్ బాబు,** ఫ్లాట్ నెం. 23-డి, ఈశాన్య ఫ్లాట్, శ్రీ అరవింద ఎన్‌క్లేవ్, చంగిచెర్ల, బోడుప్పల్ మునిసిపాలిటీ, మేడిపల్లి మండలం, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, హైదరాబాద్-500039 ఇంకా ఇక్కడ కూడా **శ్రీ ముత్యాల విమల్ బాబు,** సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ, అజామాబాద్, అజామాబాద్ డివిజన్ సెంట్రల్ సర్కిల్, హైదరాబాద్-500020. **రుణ ఖాతా నెంలు. 710500021453 డిమాండ్ నోటీసు తేది: 21.06.2025** | శ్రీ ముత్యాల వసంత విమల్ భర్త శ్రీ ముత్యాల విమల్ బాబుకు చెందియుండి సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 899/2019, తేది: 25.01.2019 ప్రకారం సబ్ రిజిస్ట్రేషన్ జిల్లా నారపల్లిలోని బోడుప్పల్ మునిసిపాలిటీ, మేడిపల్లి మండలం, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా పరిధిలోని చెంగిచెర్ల గ్రామం వద్ద సర్వే నెం. 126లో 106 చ॥గ॥లు లేదా 88.61 చ॥మీ॥ల విస్తీర్ణము కలిఇన ఖాళీ ప్లాట్ నెం. 23-డి ఈశాన్య ప్లాట్‌లో "శ్రీ అరవింద ఎన్‌క్లేవ్"లోని నివాస గృహము యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: 30 అడుగుల వెడల్పు రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెం. 23-డి దక్షిణ భాగం, తూర్పు: 40 అడుగుల వెడల్పు రోడ్డు, పడమర: ప్లాట్ నెం. 23-డి వాయువ్య భాగం. | **తేది: 21.06.2025** నాటికి దిగువ వివరించిన విధముగా రూ. **42,67,550.37 + వడ్డీ + చెల్లింపు తేదీ వరకు అన్ని ఇతర చార్జీలు అదనము** |
| 9 | **1) శ్రీ అరెవరపు వేణు (ప్రాథమిక దరఖాస్తుదారు) తండ్రి అరెవరపు వెంకట చిట్టియ్య,** ఫ్లాట్ నెం. 04, శారదా నిలయం, ఇం.నెం. 8-167/4/1, ప్రసన్న నగర్, హైదరాబాద్, తెలంగాణ-500084 ఇంకా ఇక్కడ కూడా **శ్రీ అరెవరపు వేణు,** అక్జోనోబెల్ ఇండియా లిమిటెడ్, పోస్ట్ బ్యాగ్ నెం. 1, బాలానగర్, హైదరాబాద్, తెలంగాణ-500037 ఇంకా ఇక్కడ కూడా **శ్రీ అరెవరపు వేణు,** ఫ్లాట్ నెం. 302, 3వ అంతస్తు, ప్లాట్ నెం. 686, సర్వే నెం. 101, ఫేజ్-2, లక్ష్మీ నిలయం, పద్మా నగర్ కాలనీ, కుత్బుల్లాపూర్ మండల్ మరియు సర్కిల్, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, జిహెచ్‌ఎంసి, హైదరాబాద్, తెలంగాణ- 500084. **2) శ్రీమతి అరెవరపు నాగ దుర్గ (సహ-దరఖాస్తుదారు) భర్త అరెవరపు వేణు,** ఫ్లాట్ నెం. 04, శారదా నిలయం, ఇం.నెం. 8-167/4/1, ప్రసన్న నగర్, హైదరాబాద్, తెలంగాణ-500084 ఇంకా ఇక్కడ కూడా **శ్రీమతి అరెవరపు నాగ దుర్గా,** ఫ్లాట్ నెం. 302, 3వ అంతస్తు, ప్లాట్ నెం. 681, సర్వే నెం. 101, ఫేజ్-2, లక్ష్మీ నిలయం, పద్మానగర్ కాలనీ, కుత్బుల్లాపూర్ మండల్ మరియు సర్కిల్, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, జిహెచ్‌ఎంసి, హైదరాబాద్, తెలంగాణ - 500084. **రుణ ఖాతా నెంలు. 710400033007 డిమాండ్ నోటీసు తేది: 23.06.2025** | శ్రీ అరెవరపు వేణు కి చెందియుండి రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 14249/2022, తేది: 12.05.2022 ప్రకారం తెలంగాణ రాష్ట్రం, గతంలో రంగారెడ్డి జిల్లాగా పిలువబడేది, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, కుత్బుల్లాపూర్ మం॥, ఫేజ్-2, పద్మానగర్ వద్ద సర్వే నెం. 101లోని "వజ్రాల లక్ష్మీ నిలయం" అని పిలువబడే నివాస అపార్ట్‌మెంట్‌లోని 905 చ॥అ॥ల విస్తీర్ణంలో (కామన్ ఏరియాలతో కలుపుకొని) మరియు లాట్ నెం. 3 ఉన్న కార్ పార్కింగ్, ప్లాట్ నెం. 686లో అవిభాజ్యవాటా స్థలంతో పాటు 3వ అంతస్తులోని ఫ్లాట్ నెం. 302 యావదాస్తి. భూమి కొరకు సరిహద్దులు: ఉత్తరం: 30' రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెం. 689, తూర్పు ప్లాట్ నెం. 685, పడమర: ప్లాట్ నెం. 687. ఫ్లాట్ కొరకు సరిహద్దులు: ఉత్తరం: ఫ్లాట్ నెం. 301, దక్షిణం: ఫ్లాట్ నెం. 303, తూర్పు: కారిడార్, స్టెయిర్‌కేస్ & లిఫ్ట్, పడమర: ఖాళీ ప్రదేశం. | **తేది: 21.06.2025** నాటికి దిగువ వివరించిన విధముగా రూ. **37,06,004.61 + వడ్డీ + చెల్లింపు తేదీ వరకు అన్ని ఇతర చార్జీలు అదనము** |
| 10 | **1) శ్రీ బుర్రి బాలయ్య (ప్రాథమిక దరఖాస్తుదారు) తండ్రి బి. రాములు,** ఇం.నెం. 19-298, వల్లభాయ్ పటేల్ నగర్, కుత్బుల్లాపూర్, గాజులరామారం గ్రామం, సర్వే నెం. 220, రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్, తెలంగాణ-500055 ఇంకా ఇక్కడ కూడా **శ్రీ బుర్రి బాలయ్య జై సారా టూలింగ్ సిస్టమ్ ప్రైవేట్ లిమిటెడ్,** ఫ్లాట్ నెం. 24, జీడిమెట్ల, రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్, తెలంగాణ-500055. **రుణ ఖాతా నెంలు. 17064206531/710500001652 డిమాండ్ నోటీసు తేది: 21.06.2025** | శ్రీ బుర్రి బాలయ్య కు చెందియుండి సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 4178/2009, తేది: 09.06.2009 ప్రకారం రంగారెడ్డి జిల్లా, కుత్బుల్లాపూర్ మం॥, గాజులరామారం గ్రా॥, వల్లభాయి పటేల్ నగర్ వద్ద సర్వే నెం. 220 లో మొత్తం 120.0 చ॥గ॥ల విస్తీర్ణములో 200.0 చ॥అ॥ల (ఎ.సి.సి.) బిల్టప్ ఏరియా కలిగిన ఇం.నెం. 19-298 యావదాస్తి. సరిహద్దులు: షెడ్యూల్ చేయబడిన ఆస్తులు క్రింద చూపిన విధంగా ఉన్నాయి: ఉత్తరం: ఇం.నెం. 19-295, దక్షిణం: 20' వెడల్పు రోడ్డు, తూర్పు: ఇం.నెం. 19-297, పడమర: ఇం.నెం. 19-299. | **తేది: 21.06.2025** నాటికి దిగువ వివరించిన విధముగా రూ. **4,87,879.89 + వడ్డీ + చెల్లింపు తేదీ వరకు అన్ని ఇతర చార్జీలు అదనము** |
| 11 | **1) శ్రీ భీమయ్య వడ్డే (ప్రాథమిక దరఖాస్తుదారు) తండ్రి వడ్డే సాయన్న,** డి. నెం. 25-36/4/4/0, ఆర్‌సి పురం, మెదక్, తెలంగాణ-502032 ఇంకా ఇక్కడ కూడా **శ్రీ భీమయ్య వడ్డే,** ఎం మోడల్ గ్లోబల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్, కూకట్‌పల్లి, హైదరాబాద్, తెలంగాణ-500084 ఇంకా ఇక్కడ కూడా ఫ్లాట్ నెం. 04, సర్వే నెం. 1076, 1083, 1084 మరియు 1129, శంకర్ గ్రీన్ హోమ్స్, పటాన్‌చెరు మండలం, అమీన్‌పూర్ గ్రామం మరియు జిపి, మెదక్, తెలంగాణ-502319. **2) శ్రీమతి. సుహాసిని వడ్డే (సహ-దరఖాస్తుదారు), భర్త వడ్డే భీమయ్య,** డి. నం. 25-36/4/4/0, ఆర్‌సి పురం, మెదక్, తెలంగాణ-502032 ఇంకా ఇక్కడ కూడా **శ్రీమతి సుహాసిని వడ్డే,** ఫ్లాట్ నెం. 04, సర్వే నెం. 1076, 1083, 1084 మరియు 1129, శంకర్ గ్రీన్ హోమ్స్, పటాన్‌చెరు మం॥, **అమీన్‌పూర్ గ్రామం మరియు జిపి, మెదక్, తెలంగాణ-502319. రుణ ఖాతా నెంలు. 710400013678 డిమాండ్ నోటీసు తేది: 23.06.2025** | **శ్రీ భీమయ్య వడ్డే కి చెందియుండి సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 25183/2016 తేది 22.10.2016న సంగారెడ్డి మరియు రిజిస్ట్రేషన్ జిల్లా సంగారెడ్డి, జి.పి అమీన్‌పూర్ రిజిస్ట్రేషన్ సబ్‌జిల్లా క్రింద, తెలంగాణ రాష్ట్రం, సంగారెడ్డి జిల్లా, అమీన్‌పూర్ గ్రా॥ మరియు మం॥లోని ఫేజ్-2, "శంకర్ గ్రీన్ హోమ్స్" వద్ద సర్వే నెంలు.** 1076, 1083, మరియు 1084 లలో 104 చ॥గ॥లు లేదా 86.95 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. 04 లో 670 చ॥అ॥ల ఫ్లింత్ ఏరియాగల ఆర్‌సిసి రూఫ్‌తో కవర్‌చేయబడి ఇక్కడ జతచేయబడిన ప్రణాళికలో చూపిన విధంగా నిర్మించబడి గృహము యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం. 3, దక్షిణం: ప్లాట్ నెం. 5, తూర్పు: 30' వెడల్పు రోడ్డు, పడమర: పొరుగువారి భూమి. | **తేది: 21.06.2025** నాటికి దిగువ వివరించిన విధముగా రూ. **9,91,971.96 + వడ్డీ + చెల్లింపు తేదీ వరకు అన్ని ఇతర చార్జీలు అదనము** |
| 12 | **1) శ్రీ రాంచందర్ గుగులోత్ (ప్రాథమిక దరఖాస్తుదారు),** ఫ్లాట్ నెం. 56లోని ఇల్లు, టిపిఎస్ కాలనీ, రాంపల్లి, నాగారం, హైదరాబాద్, తెలంగాణ- 500062 ఇంకా ఇక్కడ కూడా **శ్రీ రాంచందర్ గుగులోత్,** వసంత్ చికెన్ సెంటర్, మేడ్చల్-మల్కాజ్‌గిరి, ఫ్లాట్ నెం. 56, టిపిఎస్ కాలనీ, హైదరాబాద్, తెలంగాణ -500062. **2) శ్రీమతి లత గుగులోత్ (సహ దరఖాస్తుదారు),** ఫ్లాట్ నెం. 56లోని ఇల్లు, టిపిఎస్ కాలనీ, రాంపల్లి, నాగారం, హైదరాబాద్, తెలంగాణ-500062. **3) శ్రీ గుగులోత్ రాజేష్ నాయక్ (హామీదారు),** ఫ్లాట్ నెం. 56, టిపిఎస్ కాలనీ, రాంపల్లి, నగరం, హైదరాబాద్, తెలంగాణ- 500062. **రుణ ఖాతా నెంలు. 710600012795 డిమాండ్ నోటీసు తేది: 23.06.2025** | శ్రీ రాంచందర్ గుగులోత్ కి చెందియుండి రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 3862/2006 తేది: 09.03.2006 ప్రకారం రంగారెడ్డి జిల్లా, కీసర మం॥, రాంపల్లి గ్రా॥ మరియు గ్రామ పంచాయతీ, ఫేజ్-1, టిపిఎస్ పుష్ప టౌన్ కాలనీ వద్ద సర్వే నెం. 409 & 412 లలో 200.0 చ॥గ॥లు లేదా 167.2 చ॥మీ॥ల విస్తీర్ణములోని ప్లాట్ నెం. 56 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం. 55, దక్షిణం: 40'-0" వెడల్పు రోడ్డు, తూర్పు: 60'-0" వెడల్పు రోడ్డు, పడమర: ప్లాట్ నెం. 57. | **తేది: 21.06.2025** నాటికి దిగువ వివరించిన విధముగా రూ. **42,67,858.90 + వడ్డీ + చెల్లింపు తేదీ వరకు అన్ని ఇతర చార్జీలు అదనము** |
| 13 | **1) శ్రీమతి ధర్మిరెడ్డి భారతి (ప్రాథమిక దరఖాస్తుదారు) భర్త శ్రీ డి. గిరి,** ఇం.నెం. 6-3-1194/3, శ్యామలాల్ నిలయం, బ్యగుంపేట్, హైదరాబాద్, తెలంగాణ-500015. ఇంకా ఇక్కడ కూడా**శ్రీమతి ధర్మి రెడ్డి భారతి,** ఫ్లాట్ నెం. 180, సర్వే నెం. 151, 152, సాయికృష్ణనగర్ కాలనీ, పీర్జాదిగూడ, మేడిపల్లి మండలం, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, హైదరాబాద్, తెలంగాణ-500015. **2) శ్రీ గిరి ధర్మి రెడ్డి (సహ-దరఖాస్తుదారుడు)** ఇం.నెం. 6-3-1194/3, శ్యామలాల్ నిలయం, బ్యగుంపేట్, హైదరాబాద్, తెలంగాణ-500015 ఇంకా ఇక్కడ కూడా **శ్రీ గిరి ధర్మి రెడ్డి,** రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, పోలీస్ డిపార్ట్‌మెంట్, హైదరాబాద్., తెలంగాణ- 500009 ఇంకా ఇక్కడ కూడా **శ్రీ గిరి ధర్మి రెడ్డి,** ఫ్లాట్ నెం. 180, సర్వే నెం. 151, 152, సాయికృష్ణనగర్‌కాలనీ, పీర్జాదిగూడ, మేడిపల్లి మండలం, మేడ్చల్- మల్కాజిగిరి జిల్లా, హైదరాబాద్, తెలంగాణ- 500015. **రుణ ఖాతా నెంలు. 710500008869 డిమాండ్ నోటీసు తేది: 21.06.2025** | శ్రీమతి ధర్మిరెడ్డి భారతి కి చెందియుండి రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 9262/2017 తేది: 19.07.2017 ప్రకారం మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, మేడిపల్లి మం॥, పీర్జాదిగూడ గ్రా॥ & మున్సిపాలిటీ, సాయి కృష్ణ నగర్ కాలనీ వద్ద సర్వే నెంలు. 151 & 152 లలో 150 చ॥గ॥లు లేదా 125.4 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. 180లో 1237 చ॥అ॥ల ఆర్.సి.సి. ఫ్లింత్ ఏరియా గృహము యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం. 179, దక్షిణం: ప్లాట్ నెం. 181, తూర్పు: ప్లాట్ నెం. 189, పడమర: 25' వెడల్పు రోడ్డు. | **తేది: 21.06.2025** నాటికి దిగువ వివరించిన విధముగా రూ. **25,17,698.17 + వడ్డీ + చెల్లింపు తేదీ వరకు అన్ని ఇతర చార్జీలు అదనము** |
| 14 | **1) శ్రీ కట్టా రాజు (ప్రాథమిక దరఖాస్తుదారు) తండ్రి కట్టా సంగప్ప,** ఇం.నెం. 8-125, ఐడిపిఎల్ కాలనీ, కుత్బుల్లాపూర్, హైదరాబాద్, తెలంగాణ-500037 ఇంకా ఇక్కడ కూడా **శ్రీ కట్టా రాజు,** మైలాన్ లేబొరేటరీస్ లిమిటెడ్, 13,14,99,100 ఐడిఎ, పాశమైలారం, పటాన్‌చెరు, సంగారెడ్డి, తెలంగాణ -502307 ఇంకా ఇక్కడ కూడా **శ్రీ కట్టా రాజు,** ప్లాట్ నెం. 59 మరియు ఇం.నెం. 7-119, రమీయా ఎన్‌క్లేవ్ చిట్కుల్ గ్రా॥, సర్వే నెం. 328/2, 329/45, పటాన్‌చెరు మండలం, సంగారెడ్డి, తెలంగాణ-502307. **రుణ ఖాతా నెంలు. 712700003927 డిమాండ్ నోటీసు తేది: 27.06.2025** | శ్రీ కట్టా రాజు కి చెందియుండి రిజిస్ట్రేషన్ జిల్లా రంగారెడ్డి, రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా సంగారెడ్డి, జెడ్‌పి సంగారెడ్డి, ఎంపి పటాన్‌చెరు, తెలంగాణ రాష్ట్రం, సంగారెడ్డి జిల్లా, జి.పి చిట్కుల్ క్రింద, పటాన్‌చెరు మం॥, చిట్కుల్ గ్రా॥లోని "రామీన్య ఎన్‌క్లేవ్" వద్ద సర్వే నెంలు. 328/2 మరియు 32/45లలో 200 చ॥గ॥ల విస్తీర్ణము కలిగిన ఖాళీ ఫ్లాట్ నెం. 56లో జతచేయబడిన ప్రణాళికలో చూపిన విధంగా ఆర్‌సిసితో కప్పబడిన పైకప్పుతో నిర్మించబడిన నివాస ఇం.నెం. 7-119 (పాతది) మరియు ఇంటి నెం. 7-1457 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ఫ్లాట్ నెం. 58, దక్షిణం: ఫ్లాట్ నెం. 60, తూర్పు: ఫ్లాట్ నెం. 62, పడమర: 25' వెడల్పు రోడ్డు. | **తేది: 30.06.2025** నాటికి దిగువ వివరించిన విధముగా రూ. **34,72,306.86 + వడ్డీ + చెల్లింపు తేదీ వరకు అన్ని ఇతర చార్జీలు అదనము** |
| 15 | **1) శ్రీమతి ఉషా రాణి జవ్వాది (ప్రాథమిక దరఖాస్తుదారు),** ఫ్లాట్ నెం. 45, ఈశ్వర్ విల్లాస్, కూకట్‌పల్లి, నిజాంపేట్ రోడ్, హైదరాబాద్, తెలంగాణ-500072 ఇంకా ఇక్కడ కూడా శ్రీమతి ఉషా రాణి జవ్వాది, విల్లా నెం. 29, వెర్టెక్స్ లేక్ వ్యూ, సర్వే నెం. 89, కూకట్‌పల్లి సర్కిల్, రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్, తెలంగాణ- 500072. **2) శ్రీ వెంకట రాఘవ కుమార్ జవ్వాది, వరాహ వీర (సహ-దరఖాస్తుదారుడు),** ఫ్లాట్ నెం. 45, ఈశ్వర్ విల్లాస్, కూకట్‌పల్లి, నిజాంపేట్ రోడ్, హైదరాబాద్, తెలంగాణ-500072 ఇంకా ఇక్కడ కూడా **శ్రీ వెంకట రాఘవ కుమార్ జవ్వాది, వరాహ వీర (సహ-దరఖాస్తుదారుడు),** ఫ్లాట్ నెం. 45, ఈశ్వర్ విల్లాస్, కూకట్‌పల్లి, నిజాంపేట్ రోడ్డు, హైదరాబాద్, తెలంగాణ-50084 ఇంకా ఇక్కడ కూడా **శ్రీ వెంకట రాఘవ కుమార్ జవ్వాది, వరాహ వీర (సహ-దరఖాస్తుదారు),** విల్లా నెం. 29 వెర్టెక్స్ లేక్ వ్యూ, సర్వే నెం. 89, కూకట్‌పల్లి సర్కిల్, రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్, తెలంగాణ- 500072. **రుణ ఖాతా నెంలు. 710400006608 డిమాండ్ నోటీసు తేది: 27.06.2025** | శ్రీమతి ఉషా రాణి జవ్వాది కి చెందియుండి రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం. 5323/2016, తేది: 15.07.2016 ప్రకారం రంగారెడ్డి జిల్లా, జిహెచ్‌ఎంసి కూకట్‌పల్లి సర్కిల్, బాలానగర్ మం॥, హైదర్‌నగర్ గ్రా॥ వద్ద సర్వే నెం. 89లో మొత్తం భూమి ఎ. 05.39 గుంటల విస్తీర్ణముతో కుదించబడిన 38.00 చ॥గ॥లు లేదా దానికి సమానమైన 198.97 చ॥మీ॥ల విస్తీర్ణములోని నివా విల్లా నెం. 29 యావదాస్తి. పైన పేర్కొన్న షెడ్యూల్ భూమిలో పేర్కొన్న మొత్తం భూమి విస్తీర్ణం యొక్క లేఅవుట్‌లో 2736.80 చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించిన ప్రాంతం. విల్లా కొరకు సరిహద్దులు: ఉత్తరం: విల్లా నెం. 34, దక్షిణం: రోడ్డు, తూర్పు: విల్లా నెం. 28, పడమర: విల్లా నెం. 30. | **తేది: 30.06.2025** నాటికి దిగువ వివరించిన విధముగా రూ. **46,78,109.09 + వడ్డీ + చెల్లింపు తేదీ వరకు అన్ని ఇతర చార్జీలు అదనము** |
| 15 | **1) శ్రీ మోనుబూషన్ గొల్లపల్లి (దరఖాస్తుదారు),** ఫ్లాట్ నెం. 41/పార్ట్ & 42లోని ఇల్లు, సర్వే నెం. 442, 574/పి, 575 & 578, సాయిరాం టౌన్‌షిప్, అమీన్‌పూర్ గ్రా॥ & గ్రామ పంచాయతీ, పటాన్‌చెరు మండలం, మెదక్, తెలంగాణ-502292 ఇంకా ఇక్కడ కూడా **శ్రీ మోనుబూషన్ గొల్లపల్లి,** ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, మెదక్, తెలంగాణ- 502292, **2) శ్రీమతి భోబా రాణి గొల్లపల్లి (సహ-దరఖాస్తుదారు) భర్త శ్రీ జి. నరసింహులు,** ఫ్లాట్ నెం. 41/పార్ట్ & 42లోని ఇల్లు, సర్వే నెం 442, 574/పి, 575 & 578, సాయిరామ్ టౌన్‌షిప్, అమీన్‌పూర్ గ్రా॥ & గ్రామ పంచాయతీ, పటాన్‌చెరు మండల్, మెదక్, తెలంగాణ-502292 ఇంకా ఇక్కడ కూడా **శోభా రాణి గొల్లపల్లి,** క్వార్టర్ నెం. 295/ఎ, టైప్-2, బిహెచ్‌ఇఎల్ టౌన్‌షిప్, రామచంద్రపురం, హైదరాబాద్-500 032. **రుణ ఖాతా నెంలు. 712500000547 డిమాండ్ నోటీసు తేది: 30.06.2025** | శ్రీమతి జి. శోభారాణి కి చెందియుండి రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 1510/2014 తేది: 24.11.2014 ప్రకారం సంగారెడ్డి వద్ద జిల్లా రిజిస్ట్రేషన్ మెదక్ అధికార పరిధి క్రింద మరియు సంగారెడ్డి వద్ద జెడ్‌పిపి మెదక్ క్రింద తెలంగాణ రాష్ట్రం, మెదక్ జిల్లా, పటాన్‌చెరు మం॥, అమీన్‌పూర్ (గ్రా॥ & జి.పి), సాయిరాం టౌన్‌షిప్ వద్ద సర్వే నెంలు. 442, 574/భాగము, 575 & 578 లలోని ఫ్లాట్ నెం. 41/భాగములోని 50 చ॥గ॥ల విస్తీర్ణము మరియు ఫ్లాట్ నెం. 42లో 200 చ॥గ॥ల విస్తీర్ణము మొత్తం 250 చ॥గ॥ల విస్తీర్ణము దానికి సమానమైన 209 చ॥మీ॥ల విస్తీర్ణములోని నివాస గృహము యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ఫ్లాట్ నెం. 41/భాగము, దక్షిణం: ఫ్లాట్ నెం. 43, తూర్పు: 33' వెడల్పు రోడ్డు, పడమర: ఫ్లాట్ నెం. 49 మరియు 50 భాగము. | **తేది: 26.06.2025** నాటికి దిగువ వివరించిన విధముగా రూ. **13,51,894.06 + వడ్డీ + చెల్లింపు తేదీ వరకు అన్ని ఇతర చార్జీలు అదనము** |
| 16 | **1) శ్రీ జోసెఫ్ మారెడ్డి తుమ్మ (దరఖాస్తుదారు), తండ్రి ప్రతాప్ రెడ్డి,** ఇం.నెం. 3-1-57/22/2, అవంతీ నగర్ తోట, మోతీ నగర్, హైదరాబాద్, తెలంగాణ- 500018 ఇంకా ఇక్కడ కూడా **శ్రీ జోసెఫ్ మారెడ్డి తుమ్మ,** యశోద హాస్పిటల్స్, రాజ్ భవన్ రోడ్, సోమాజిగూడ, హైదరాబాద్, తెలంగాణ-500018 ఇంకా ఇక్కడ కూడా **శ్రీ జోసెఫ్ మారెడ్డి తుమ్మ,** ఫ్లాట్ నెం. 501, 5వ అంతస్తు, ఎలిగాన్స్ సాయి హోమ్స్, జొన్నబండ, ఓల్డ్ అల్వాల్, మెదక్ మల్కాజ్‌గిరి జిల్లా, తెలంగాణ-500 001. **రుణ ఖాతా నెంలు. 712500003197 డిమాండ్ నోటీసు తేది: 30.06.2025** | షెడ్యూల్ ఎ: తెలంగాణ రాష్ట్రం, (గతంలో మల్కాజ్‌గిరి మండలం, రంగారెడ్డి జిల్లా), మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, అల్వాల్ మం॥, అల్వాల్ సర్కిల్, జిహెచ్‌ఎంసి క్రింద, ఓల్డ్ అల్వాల్, జొన్నబండ వద్ద సర్వే నెంలు. 24, 24/ఎ, 25, 33 & 34 లలో 711 చ॥గ॥లలో 693.27 చ॥గ॥లు లేదా 579.57 చ॥మీ॥ల విస్తీర్ణము (ప్లాట్ నెం. 77/భాగము) కలిగిన ప్లాట్ నెం. 77/భాగము మరియు ప్లాట్ నెం. 78 లోని 337.77 చ॥గ॥లు మరియు ప్లాట్ నెం. 78లో 355.50 చ॥గ॥ల విస్తీర్ణములోని నివాస ఇం.నెం. 5-431/25/77 & 5-12/78 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ఖాళీ ప్రదేశం మరియు పొరుగువారి ఇల్లు, దక్షిణం: 30' వెడల్పు రోడ్డు, తూర్పు: ప్లాట్ నెం. 77/భాగము & ప్లాట్ నెం. 76, పడమర: ప్లాట్ నెం. 79లోని ఇల్లు. షెడ్యూల్ బి: శ్రీ శ్రీ జోసెఫ్ మారెడ్డి తుమ్మ కి చెందియుండి రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 2292/2021, తేది: 10.03.2021 ప్రకారం తెలంగాణ రాష్ట్రం, (గతంలో మల్కాజ్‌గిరి మండలం, రంగారెడ్డి జిల్లా), మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, అల్వాల్ మం॥, అల్వాల్ సర్కిల్, జిహెచ్‌ఎంసి క్రింద, ఓల్డ్ అల్వాల్, జొన్నబండ వద్ద సర్వే నెంలు. 24, 24/ఎ, 25, 33 & 34 లలో మొత్తం 693.27 చ॥గ॥లలో 24.48 చ॥గ॥ల భూమి అవిభాజ్యవాటా కలిగిన ప్లాట్ నెం. 78లోని ఫ్లింత్ ఏరియా గల 5వ అంతస్తులోని నివాస ఫ్లాట్ నెం. 501లోని ఇంటి నెంలు. 5-431/25/77 & 5-12/78 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ఖాళీ ప్రదేశం, దక్షిణం: లిఫ్ట్ & ఖాళీ ప్రదేశం, తూర్పు: ఖాళీ ప్రదేశం, పడమర: కారిడార్. | **తేది: 25.06.2025** నాటికి దిగువ వివరించిన విధముగా రూ. **23,88,920.53 + వడ్డీ + చెల్లింపు తేదీ వరకు అన్ని ఇతర చార్జీలు అదనము** |

తేది: 21.07.2025,
ప్రదేశం: హైదరాబాద్

సం/-
అధీకృత అధికారి,


# వేసవిలోనూ సాగునీరిచ్చిన ఘనత బిఆర్ఎస్‌ది

మొదటిపేజీ తరువాయి..

గద్దర్ కూడా మెచ్చుకున్నారని పేర్కొన్నారు. కానీ ప్రస్తుత ప్రభుత్వం నీళ్లు ఇవ్వలేని దుస్థితిలో ఉందన్నారు. కాళేశ్వరంలను కావాలనే పండబెట్టారని అన్నారు. సిద్దిపేట జిల్లా ప్రజ్ఞాపూర్‌లో నిర్వహించిన పార్టీ కార్యకర్తల ముఖ్య సమావేశంలో హరీశ్‌రావు మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి మద్దతుదారులను గెలిపించుకోవాలన్నారు. అన్ని మండలాల్లో విజయకేతనం ఎగురవేయాలన్నారు. కాంగ్రెస్ పాలనలో భూముల ధరలు తగ్గిపోయా యని చెప్పారు. ఒకప్పుడు తెలంగాణలో ఎకరా భూమి అమ్మితే ఏపీలో పదేకరాల భూమి వచ్చేదని.. రేవంత్ రెడ్డి సీఎం అయ్యాక సీన్ రివర్స్ హరీష్ రావు ఎద్దేవా చేశారు. ఏపీలో ఎకరా అమ్మితే ఇప్పుడు తెలంగాణలో రెండెకరాల భూమి వస్తుందని.. సీఎం రేవంత్ రెడ్డికి పాలన చేతకాక మన దగ్గర ఇలాంటి పరిస్థితి వచ్చిందని మండిపడ్డారు. తెలంగాణలో మళ్ళీ కేసీఆర్ అధికారంలోకి రావాలని ప్రజలు కోరుకుంటు న్నారన్నారు. సిద్దిపేట జిల్లాపై కాంగ్రెస్ పార్టీ పగపట్టిందని హరీష్ రావు పేరొన్నారు. కాంగ్రెస్ 20 నెలల పాలనలో రాష్ట్రం అధోగతి పాలైంది. కాంగ్రెస్ పాలనలో ప్రజలు స్వీయ అనుభవం చెందారు. రేవంత్ రెడ్డి చేసిన మోసాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి. ఏడాదికి 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని నిరుద్యోగుల ను కాంగ్రెస్ పార్టీ రెచ్చగొట్టింది. కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తగా ఒక్కరికి కూడా పెన్షన్ ఇవ్వలేదు కానీ 2 లక్షల పెన్షన్లు తీసేశారు. కాంగ్రెస్ పాలనలో ఎరువుల కోసం చెప్పులు క్యూలైన్లో పెట్టాల్సిన పరిస్థితి వచ్చింది. కేసీఆర్ హయాంలో నాట్లకు, నాట్లకు రైతు బంధు వచ్చేది. రేవంత్ రెడ్డి హయాంలో ఓట్లకు, ఓట్లకు మధ్య రైతు భరోసా వస్తుంది. కాంగ్రెస్ వచ్చాక బోరు బావుల మోటర్ల మెకానిక్లు మాత్రమే బాగుపడ్డారని ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. గజ్వేల్ లో కాంగ్రెస్ నేతలు వసూళ్లకు పాల్పడుతున్నారు. గజ్వేల్‌లో అన్ని మండలాల్లో గులాబీ జెండా ఎగరాలి. అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ గజ్వేల్. స్థానిక సంస్థల ఎన్నికలను ఆషామాషీగా తీసుకోవద్దు. సిద్దిపేట జిల్లాపై కాంగ్రెస్ పార్టీ పగపట్టింది. నాయకులు ఎవరు గ్రూపుల జోలికి పోవొద్దు. రిజర్వేషన్లు వచ్చినప్పుడు ఎవరు పోటీలో ఉంటారనేది చర్చించి నిర్ణయం తీసుకుందాం అని ఎమ్మెల్యే హరీష్ రావు నేతలకు సూచించారు. యాసంగికి సంబంధించి సన్న వడ్లకు బోనస్ రాలేదని విమర్శించారు. రుణమాఫీ చేసింది 30 పైసలు అయితే, ఎగ్గొట్టింది 70 పైసలు అని ఎద్దేవా చేశారు.

తమ పార్టీ నేతలు, కార్యకర్తలపై అక్రమంగా కేసులు పెడుతున్నారని హరీశ్‌రావు దుయ్యబట్టారు. ప్రభుత్వ వ్యతిరేక చర్యలను నిలదీయాలని సూచించారు. స్థానిక ఎన్నికల్లో గులాబీ జెండా ఎగురవేస్తామని మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు ధీమా వ్యక్తం చేశారు. ఎప్పుడు ఎన్నికలు జరిగినా బిఆర్ఎస్‌దే విజయమని అన్నారు. కాంగ్రెస్ 20 నెలల పాలనపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొందన్నారు. స్థానిక ఎన్నికలపై ఈ మధ్య సర్వే చేయిస్తే.. తెలంగాణలో మొత్తం 31 జిల్లా పరిషత్‌లు ఉంటే.. 16 నుంచి 18 స్థానాలని బీఆర్ఎస్ కైవసం చేసుకోబోతోందని ఆ సర్వేలో తేలిందని తెలిపారు. స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్‌ని ఓడించాలని పిలుపునిచ్చారు. సోమవారం ప్రజ్ఞాపూర్‌లో గజ్వేల్ నియోజకవర్గ బీఆర్ఎస్ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో హరీష్‌రావు పాల్గొని బీఆర్ఎస్ శ్రేణులకి దిశానిర్దేశర చేశారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ యాదవరెడ్డి, మాజీ ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరీష్‌రావు మీడియాతో మాట్లాడారు. అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ గజ్వేల్ అని ఉద్ఘాటించారు.
రేవంత్ ప్రభుత్వం అన్నదాతలని ఇబ్బందులకు గురిచేస్తోందని మాజీమంత్రి హరీష్‌రావు విమర్శించారు. బీఆర్ఎస్ హయాంలో రైతులు ఎరువులకు లైన్‌లో నిలబడ్డ దాఖలాలు లేవని.. రేవంత్ ప్రభుత్వంలో ఇప్పుడు ఎకరానికి ఒకటే బ్యాగ్ అంటున్నారని... మళ్లీ లైన్లలో నిలబడే పరిస్థితి తీసుకువచ్చారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం అందరూ రైతులకు రైతుబంధు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. మల్లన్నసాగర్‌లోకి కాళేశ్వరం నీళు ఎందుకు విడుదల చేయడం లేదని నిలదీశారు. కేసీఆర్ హయాంలో మోటార్లు కాలకపోయేవని.. ఇప్పుడు మోటార్ వెండింగ్ దుకాణాలకు గిరాకీ పెరిగిందని విమర్శించారు. ఆనాడు తెలంగాణలో ఒక ఎకరం అమ్మితే ఆంధ్రాలో పది ఎకరాలు భూమి కొనవచ్చని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారని గుర్తుచేశారు. ఇప్పుడు రేవంత్ పాలనలో తెలంగాణలో రెండు ఎకరాలు అమ్మితే ఆంధ్రాలో ఒక ఎకరం కొనే పరిస్థితి వచ్చిందని మాజీమంత్రి హరీష్‌రావు ఆవేదన వ్యక్తం చేశారు. తమ పాలనకు, కాంగ్రెస్ పాలనకు ప్రజలు బేరీజు వేసుకుంటున్నారని, స్థానిక ఎన్నికల్లో గట్టి బుద్ధి చెప్పబోతున్నారని అన్నారు. ప్రజలు బిఆర్ఎస్ పట్ల పూర్తి విశ్వాసంతో ఉన్నారని అన్నారు.

## జివో 49ని నిలిపివేత

మొదటిపేజీ తరువాయి..

కుమురంభీం కన్జర్వేషన్ కారిడార్ ఏర్పాటు- చేస్తూ గత నెల 30న ప్రభుత్వం జీవో 49 విడుదల చేసింది. ఆసిఫాబాద్, కెరమెరి, రెబ్బెన, తిర్యాణి, కాగజ్‌నగర్, సిర్పూర్, కర్జెల్లి, బెజ్జూర్, పెంచికల్‌పేట్ రేంజ్‌లలో లక్షా 49 వేల హెక్టార్లను టైగర్ రిజర్వులోకి మారుస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. అయితే, జీవో 49ను రద్దు చేయాలని ఆదివాసీ ప్రజలతో పాటు- మంత్రి సీతక్క, ఆదివాసీ ఎమ్మెల్యేలు కోరారు. మంత్రి సీతక్క, ఆదిలాబాద్ జిల్లా ఇంఛార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ వివిధ అంశాలు చర్చించి.. జీవో 49 అమలును నిలిపివేయాలని సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. దీంతో జీవో 49ను నిలిపివేస్తూ ప్రభుత్వం సోమవారం మెమో జారీ చేసింది. మంత్రి సీతక్క, ఆదివాసీ ఎమ్మెల్యేలు, నేతలు సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు.ఇదిలావుంటే జీవోకు నిరసనగా జిల్లా బంద్‌ను కూడా నిర్వహించారు. పెద్ద ఎత్తున నిరసనలు రావడంతో సిఎం కూడా సానుకూలంగా స్పందించారు.

# బెట్టింగ్ యాప్ కేసు దర్యాప్తు ముమ్మరం

మొదటిపేజీ తరువాయి..

ఆగస్ట్6న విజయ్ దేవరకొండ, ఆగస్ట్ 13న మంచు లక్ష్మీప్రసన్న విచారణకి హాజరవ్వాలని నోటీసుల్లో తెలిపారు. నమోదు చేశారు. ఎఫ్ఐఆర్‌ల ఆధారంగా ఈడీ అధికారులు కేసు నమోదు చేశారు. సినీ సెలబ్రిటీలు బెట్టింగ్ యాప్‌లని ప్రమోట్ చేయడంతోనే పలువురు ఆకర్షితులు అయ్యారని ఈడీ



విదేశీ బెట్టింగ్ యాప్‌లను వీరు ప్రమోట్ చేసినట్లు- ఈడీ అధికారులు గుర్తించారు. ఈ క్రమంలో వీరిని మనీ లాండరింగ్ కోణంలో ఈడీ అధికారులు విచారణ చేయనున్నట్లు- తెలుస్తోంది.బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేసినందుకు ఆయా కంపెనీల నుంచి సినీ సెలబ్రిటీలకు నగదు ఎక్కడి నుంచి వచ్చిందనే విషయంపై విచారణ చేయనున్నారు. ఇప్పటికే హైదరాబాద్, సైబరాబాద్ పోలీసులు వీరిపై కేసులు అధికారులు, పోలీసులు చెబుతున్నారు. బెట్టింగ్ యాప్‌లలో పెట్టుబడి పెట్టి అమాయకులను మోసపోయినట్లు అధికారులకు ఫిర్యాదులు అందాయి. ఈ క్రమంలో ఈడీ అధికారులు, పోలీసులు ముమ్మరంగా దర్యాప్తు జరుపుతున్నారు. ఎంతోమంది బెట్టింగ్ యాప్‌ల బారిన పడి ఆత్మహత్యలు చేసుకోవడంతో ఈడీ అధికారులు, పోలీసులు ఈ కేసుని సీరియస్‌గా తీసుకుని విచారణ జరుపుతున్నారు.

## పార్లమెంట్‌లో వ్యూహంపై మోదీ చర్చలు

మొదటిపేజీ తరువాయి..

చౌహాన్‌తోపాటు- పలువురు మంత్రులు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సమావేశంలో సభ అజెండాలు, ప్రతిపక్షాలను ఎదుర్కొనేందుకు అనుసరించాల్సిన వ్యూహాలపైన ఈ సమావేశంలో చర్చించినట్లు తెలుస్తోంది. పలు కీలకమైన బిల్లును ఆమోదింపజేసుకునేందుకు అనుసరించాల్సిన వ్యూహాలపైన చర్చించినట్లు తెలుస్తున్నది. అయితే ఈ సమావేశ అజెండాపై ప్రభుత్వం నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు.

## నిష్పక్షపాతంగా అహ్మదాబాద్ విమాన ప్రమాద దర్యాప్తు

### తుది నివేదికలో పూర్తి వివరాలు వెల్లడవుతాయి
### విదేశీ మీడియా తప్పుడు ప్రచారాలు నమ్మవద్దు
### లోక్‌సభలో మంత్రి రామ్మోహన్ నాయుడు వెల్లడి

న్యూఢిల్లీ,జూలై21(సాక్ష్యం): ఇటీవల జరిగిన ఎయిర్ ఇండియా విమాన ప్రమాదంపై నిష్పక్షపాతంగా దర్యాప్తు సాగుతోందని కేంద్ర పౌర విమానయాన మంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. విదేశీ మీడియా కావాలనే ప్రమాదంపై అనుచిత వార్తలు ప్రచారం చేస్తోందని అన్నారు. లోక్‌సభలో ప్రతిపక్షాలు ప్రశ్నించిన నేపథ్యంలో.. అందుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. అహ్మదాబాద్‌లో జరిగిన ఎయిర్ ఇండియా విమాన ప్రమాదంపై దర్యాప్తు అంతర్జాతీయ ప్రోటోకాల్‌కు అనుగుణంగా జరుగుతోందని ఆయన తెలిపారు. ఈ దర్యాప్తును ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బోర్డ్ నిర్వహిస్తోందన్నారు. ప్రమాదం ఎలా, ఎందుకు జరిగిందనే దానిపై సమగ్ర దర్యాప్తు కొనసాగుతోందని, తుది నివేదికలో పూర్తి వివరాలు వెల్లడవుతాయని మంత్రి అన్నారు. మొదటి దశ దర్యాప్తు ఇప్పటికే పూర్తయింది. ఈ దశలో ప్రాథమిక నివేదికను విడుదల చేసింది. విమానంలోని బ్లాక్ బాక్స్‌కు కొంత నష్టం జరిగినట్లు- తెలిసింది. సాధారణంగా, బ్లాక్ బాక్స్ నష్టం జరిగినప్పుడు దానిని విశ్లేషణ కోసం తయారీదారుకు పంపడం ఆనవాయితీ. అయితే, ఈ సారి భారతదేశంలోనే మొదటిసారిగా బ్లాక్ బాక్స్ డీకోడింగ్ ప్రక్రియ విజయవంతంగా జరిగిందని మంత్రి రామ్ మోహన్ నాయుడు వెల్లడించారు. ఇది భారతదేశ పౌర విమానయాన రంగంలో ఒక ముఖ్యమైన విజయంగా ఆయన అభివర్ణించారు. దర్యాప్తు ప్రక్రియలో నిష్పక్షికతను మంత్రి సమర్థించారు. కొన్ని విదేశీ మీడియా సంస్థలు ఈ ప్రమాదంపై తమ సొంత కథనాలను రూపొందించి తప్పుడు ప్రచారం చేస్తున్నాయన్నారు. అలాంటి కథనాలను తాను గమనించానని, వాటిని నమ్మొద్దన్నారు. ఈ సందర్భంగా, ఎయిర్ ఇండియా లేదా బోయింగ్ వంటి సంస్థలకు మద్దతు ఇవ్వడం కాదని, తమ లక్ష్యం కేవలం సత్యాన్ని వెలికితీసేందుకేనని రామ్మోహన్ నాయుడు స్పష్టం చేశారు. దర్యాప్తు ప్రక్రియను అందరూ గౌరవించాలని, నిజమైన సమాచారం తుది నివేదిక ద్వారా బయటకు వస్తుందని ఆయన వెల్లడించారు. ఇలాంటి విమాన ప్రమాద దర్యాప్తులు అంతర్జాతీయంగా ఒక నిర్దిష్ట ప్రక్రియను అనుసరిస్తాయని మంత్రి వివరించారు. భారతదేశం కూడా ఈ అంతర్జాతీయ ప్రమాణాలకు కట్టుబడి ఉందని, ఈ దర్యాప్తు ఆ దిశగా సాగుతోందని ఆయన పేర్కొన్నారు. ప్రమాద కారణాలను గుర్తించేందుకు సమగ్ర విశ్లేషణ జరుగుతోందని, తుది నివేదికలో అన్ని వివరాలు స్పష్టమవుతాయని ఆయన హామీ ఇచ్చారు. ఈ విషయంపై లోక్‌సభలో జరిగిన చర్చల సందర్భంగా, కార్యకలాపాలు మధ్యాహ్నం 2 గంటల వరకు వాయిదా పడ్డాయి.

## నగరంలో పలుచోట్ల భారీ వర్షం

హైదరాబాద్,జూలై21(సాక్ష్యం): హైదరాబాద్ మహానగరంలోని వివిధ ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. సోమవారం సాయంత్రం భారీ వర్షం కురిసే అవకాశముందని ఇప్పటికే ట్రాఫిక్ పోలీసులు ఎక్స్ ఖాతా వేదికగా వెల్లడించారు. అత్యవసరమైతే



తప్ప.. అనవసరంగా ప్రయాణాలు చేయవద్దని ఈ సందర్భంగా ప్రజలకు సూచించారు. ట్రాఫిక్ పోలీసులు, హైదరాబాద్ నగర పాలక సంస్థ, డీఆర్ఎఫ్ అందించే సమాచారాన్ని తెలుసుకుని.. వారి సూచనలు పాటించాలని విజ్ఞప్తిచేశారు. తెలంగాణలోని వివిధ ప్రాంతాల్లో పలు చోట్ల భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తున్న సంగతి తెలిసిందే. హైదరాబాద్ నగరంలో సైతం ఇటీ-వల పలు రోజులపాటు- వరుసగా వర్షాలు కురిసిన విషయం విదితమే. భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలంటూ ప్రజలకు ప్రభుత్వం ఇప్పటికే సూచించింది. అలాగే ఉన్నతాధికారులకు సైతం ప్రభుత్వం కీలక ఆదేశాలు జారీ చేసింది. మరోవైపు భారీ వర్షాల నేపథ్యంలో.. జీహెచ్ఎంసీ, డీఆర్ఎఫ్ సిబ్బందిని ప్రభుత్వం అప్రమత్తం చేసింది. మరోవైపు జులై 21, 22 తేదీల్లో హైదరాబాద్‌లో భారీ వర్షాలు కురుస్తాయని ఇప్పటికే భారత వాతావరణ విభాగం వెల్లడించిన సంగతి తెలిసిందే. అలాగే తెలంగాణలోని వివిధ జిల్లాల్లో సైతం భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది. ఈ నేపథ్యంలో తెలంగాణలోని వివిధ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ ప్రకటించింది. ఈ వర్షాలు.. సోమ, మంగళవారాలే కాకుండా.. మరో రెండు రోజులు వరకు కురిసే అవకాశముందని భారత వాతావరణ విభాగం తెలిపింది. మరి ముఖ్యంగా తూర్పు, దక్షిణ, మధ్య తెలంగాణలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది. అలాగే ఉదయం, సాయంత్రమే కాకుండా రాత్రి సమయాల్లో సైతం భారీ వర్షం కురుస్తుందని వివరించింది.

# జాగ్రత్తలు తీసుకోండి

మొదటిపేజీ తరువాయి..

ప్రతీ ఎరువుల దుకాణం వద్ద స్టాక్ వివరాలను బోర్డుపై ప్రదర్శించాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. స్టాక్ డిటెయిల్స్ ఆన్‌లైన్‌లో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎరువుల కొరత ఉన్నట్లు– కొందరు కృత్రిమ కొరత సృష్టిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. రాష్ట్రంలో కావాల్సినంత యూరియా స్టాక్ ఉందని ఆయన స్పష్టం చేశారు. ఇతర వ్యాపార అవసరాలకు యూరియా ఉపయోగిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రైతుల కంటే ఏదీ ముఖ్యం కాదని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఎరువులకు సంబంధించి ఫిర్యాదులకు ప్రత్యేక డెస్క్ ఏర్పాటు– చేయాలని ఉన్నతాధికారులను ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు 96 లక్షల 95 వేల 299 రేషన్ కార్డులు ఉన్నాయన్నారు. గతంలో రేషన్ షాపులపై ఆసక్తి ఉండేది కాదని.. సన్న బియ్యంతో రేషన్ కార్డులకు డిమాండ్ పెరిగిందన్నారు. అంతేకాదు రేషన్ కార్డు విలువ, రేషన్ షాపు విలువ పెరిగిందన్నారు. జులై 25 నుంచి ఆగస్టు 10వ తేదీ వరకు అన్ని మండల కేంద్రాల్లో అధికారికంగా రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం జరపాలని అధికారులను ఆయన ఆదేశించారు. ఇన్‌ఛార్జి మంత్రులు రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనాలని సూచించారు. ఈ కార్యక్రమాలను జిల్లా కలెక్టర్లు కో–ఆర్డినేట్ చేసుకోవాలని.. అలాగే ప్రతీ మండలంలో జిల్లా కలెక్టర్లు, అడిషనల్ కలెక్టర్లు పాల్గొనాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. జిల్లాల పరిధిలోని ఐఏఎస్ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలని, రోజూ కలెక్టర్లు ఏ పనిచేశారో తనకు తెలియజేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. వారి కార్యాచరణ రిపోర్టు రోజూ తనకు పంపించాలన్నారు. వర్షాలు, వానాకాలం పంటసాగు, సీజనల్ వ్యాధులు, రేషన్‌కార్డుల పంపిణీ తదితర అంశాలపై చర్చించారు. రాయితీ ఎరువులను ఇతర అవసరాలకు వాడితే కఠిన చర్యలు తీసుకోవాలి. కలెక్టర్లు వాటర్ మేనేజ్‌మెంట్‌పై దృష్టి పెట్టాలి. అత్యవసర పరిస్థితుల్లో కలెక్టర్లు ఖర్చు చేసేందుకు ఒక్కొక్కరికి రూ.కోటి కేటాయించాలి. రేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ.. ఆందోళన అవసరం లేదని సీఎం అన్నారు. ఈ సమీక్షా సమావేశంలో వివిధ శాఖల మంత్రులు, ఉన్నతాధికారులు, కలెక్టర్లు పాల్గొన్నారు.



## రాజకీయ పోరాటాల్లో ఈడీని ఎందుకు లాగుతారు

మొదటిపేజీ తరువాయి..

జారీ చేయడాన్ని క్వాష్ చేస్తూ హైకోర్టు తీసుకొన్న నిర్ణయాన్ని ఈడీ సుప్రీంలో సవాలు చేసింది. దీనిని తాజాగా అత్యున్నత న్యాయస్థానం తిరస్కరించింది. చీఫ్ జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కె.వినోద్ చంద్రన్‌తో కూడిన ధర్మాసనం ఈసందర్భంగా కీలక వ్యాఖ్యలు చేసింది. రాజకీయ యుద్ధాలు కోర్టు బయట చేసుకోవాలని పేర్కొంది. అలాంటి పోరాటాలకు ఈడీని ఎందుకు వాడుకున్నారని ప్రశ్నించింది. దురదృష్టవశాత్తూ నాకు మహారాష్ట్రలో అనుభవం ఉంది. మేము మాట్లాడేటట్లు– ఒత్తిడి చేయొద్దు. ఒకవేళ అలాచేస్తే.. మేము ఈడీ గురించి కఠిన విషయాలు చెప్పాల్సి ఉంటుంది. ఎన్నికల్లో రాజకీయ యుద్ధాలు చేసుకోనివ్వండి. మిమ్మల్ని ఎందుకు వాడుకున్నారని ప్రశ్నించింది. ఈసందర్భంగా అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్వీ రాజు స్పందిస్తూ తాము పిటిషన్‌ను ఉపసంహరించుకొంటామని పేర్కొన్నారు. ఆ తర్వాత కోర్టు పిటిషన్‌ను తిరస్కరించింది. హైకోర్టు సింగిల్‌బెంచ్ జడ్జి తీసుకొన్న నిర్ణయంలో ఎటువంటి లోపం లేదని పేర్కొంది.

## చీదరించుకునేలా రాజకీయ నేతల భాష

మొదటిపేజీ తరువాయి..

పార్టీలకు అతీతంగా నాయకులు మాట్లాడే భాష మార్చుకోవాలని సూచించారు. తద్వారా తమ గౌరవాన్ని నిలుపుకోవాలని చెప్పారు. నల్లగొండలోని తన క్యాంప్ కార్యాలయంలో గుత్తా మీడియాతో మాట్లాడారు. నాయకులు ఇష్టానుసారంగా తమ భాషను మార్చుకోవాలన్నారు. ఇటీవలి కాలంలో రాజకీయ నాయకులు మాట్లాడే భాషపై గుత్తా సుఖేందర్ రెడ్డి అసహనం వ్యక్తం చేశారు. రాజకీయాల్లో భాషా వ్యవహారం పూర్తిగా దిగజారిందని, ప్రతి నాయకుడు ఆత్మపరిశీలన చేసుకోవాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. పార్టీలకు అతీతంగా రాజకీయ నాయకులు మాట్లాడే భాష మార్చుకోవాలని, మాటల ద్వారా గౌరవాన్ని నిలుపు కోవాలని సూచించారు. నాయకులు మాట్లాడే భాష వింటున్న ప్రజలు చీదరించుకుంటున్నారని, అందువల్ల నాయకులు భాష మార్చుకోవాలని గుత్తా సుఖేందర్ రెడ్డి పేర్కొన్నారు.

## లిక్కర్ మాఫియా గుప్పిట్లో ప్రభుత్వం

మొదటిపేజీ తరువాయి..

వృత్తులను ప్రభుత్వం నాశనం చేయాలని చూస్తోందన్నారు. గీత కార్మికులకు ఐదు ఎకరాల పొలం ఇస్తామని చెప్పారు. గీత కార్మికులు చెట్లపై నుంచి పడి చనిపోతే రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇస్తామని ప్రభుత్వం చెప్పింది. లిక్కర్ మాఫియాకు తలొగ్గి కల్లుగీత వృత్తిని బంద్ చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం భావిస్తోంది. కల్లు కంపౌండ్ ద్వారా పది కులాలు బ్రతుకుతున్నాయి. ఉప్పల్‌లో తాటి చెట్లు– కొట్టి గీత కార్మికులకు నష్టం చేశారు. కల్లు కంపౌండ్‌ను నిషేధిస్తామని ప్రభుత్వం లీకులు ఇస్తోంది. లిక్కర్ కంపెనీలు, డిస్టలరీలన్నీ ఒకరిద్దరి చేతుల్లో నడుస్తున్నాయి. లిక్కర్ కంపెనీల కమిషన్లకు కక్కుర్తిపడి, లిక్కర్ మాఫియాకు తలొగ్గి కల్లు కాంపౌండ్ బంద్ చేయాలని చూస్తున్నారని మండిపడ్డరు. కల్లులో మీరే ఏదో కలిపి కుట్ర చేస్తూ ఓఆర్ఆర్ లోపల కల్లుపై నిషేధం విధించాలని చూస్తున్నారు. కుల వృత్తిని అవమానించే విధంగా ప్రభుత్వం వ్యవహరిస్తోంది. రాష్ట్రంలో డ్రగ్స్, గంజాయిని నిషేధించడంలో ప్రభుత్వం ఎందుకు విఫలం అవుతుంది. కల్తీ పాలు అరికట్టడంపై ప్రభుత్వం ఎందుకు దృష్టి పెట్టడం లేదు. రాష్ట్రంలో విచ్చలవిడిగా ఫార్మా కంపెనీలకు పర్మిషన్లు ఇస్తున్నారు. ఇతర రాష్ట్రాల్లో నిషేధించిన బీర్లను తెలంగాణలో అమ్ముతున్నారని అన్నారు. నియోజకవర్గంలో ఒక్కో ఎమ్మెల్యేకు 10 నుంచి 15 లక్షలు ఇస్తున్నారు. దాదాపు 35 మంది ఎమ్మెల్యేలు నెలవారీ డబ్బులు తీసుకుంటు–న్నారు. కల్తీ కల్లును ప్రోత్సహిస్తున్నది ఎవరనేది ప్రభుత్వం తేల్చాలి. గీత సంఘాల నుంచి ఎమ్మెల్యేలు డబ్బులు తీసుకుంటూ కల్తీ కల్లును ప్రోత్సహిస్తున్నారా? బిఆర్ఎస్ హయాంలో జిల్లాకో నీరా కేంద్రం పెట్టాలని భావించాం. హైదరాబాద్ నగర నడిబొడ్డున నీరా కేఫ్ పెట్టి కులవృత్తిని కాపాడాం. కల్లు కంపౌండ్ దమ్ముంటే బంద్ చేసి చూడండి. కల్లు కంపౌండ్ బంద్ చేస్తే ప్రభుత్వాన్ని నడవనీయం. మళ్లీ కేసీఆర్ సీఎం కాగానే కల్లు దుకాణాలను తెరిపిస్తాం. వైన్ షాపులు కల్లుగీత కార్మికుల కుటుంబాలకు ఇస్తాం అని ప్రకటించారు.

నిజామాబాద్ జిల్లాలో గౌడ కులస్తులపై నిషేధం విధించారు. 60 మంది గౌడ కుల స్త్రీలు గుడికి వెళ్తే గుళ్లోకి రావద్దని వెనక్కి పంపారు. లక్షలు, లక్షలు మామూళ్లు తీసుకుని కల్లు దుకాణాలు బంద్ చేస్తామంటే చూస్తూ ఊరుకోం. కల్లు దుకాణాలు బంద్ పెడితే బల్కంపేట ఎల్లమ్మ తల్లి ఆలయం వద్ద మామూళ్లు తీసుకుంటున్న ఎమ్మెల్యేల పేర్లు బయటపెడతాం. హైదరాబాద్ నగర శివారు ప్రాంతంలో గీత చెట్లు– ఉన్నాయి. కల్లు కంపౌండ్ పేదోళ్లకు రిక్రియేషన్ సెంటర్ లాగా ఉంటు–ంది. తాము అధికారంలోకి వచ్చాక లిక్కర్ మాఫియా నుంచి, కల్లు కంపౌండ్ నుంచి డబ్బులు వసూలు చేసిన వారిపై చర్యలు తీసుకుంటామని శ్రీనివాస్ గౌడ్ హెచ్చరించారు. అలాగే తాటి చెట్లు– నరికిన వారిపై కేసులు పెట్టాల్సిందిగా ఆయన డిమాండ్ చేశారు.

కేరళ మాజీ సిఎం విఎస్ అచ్యుతానందన్

## కన్నుమూత

మొదటిపేజీ తరువాయి..

జన్మించిన అచ్యుతానందన్.. లెనిన్, స్టాలిన్, మావోల జీవితాలతో పాటు–.. ప్రపంచ కమ్యూనిస్టు చరిత్రలో అనేక కీలకఘట్టాలను చూసిన అత్యంత అరుదైన నేత. బాల్యంలో పేదరికం కారణంగా ప్రాథమిక స్థాయిలోనే చదువు ఆపేసి... దర్జీ దుకాణంలో, కొబ్బరి పీచు ఫ్యాక్టరీల్లో పనిచేస్తూ.. జీవనం సాగించిన అచ్యుతానందన్ కార్మిక ఉద్యమంలో అడుగుపెట్టారు. 1940లో కమ్యూనిస్టు పార్టీ సభ్యుడయ్యారు. స్వాతంత్ర్యానికి ముందున్న ట్రావెన్‌కోర్ సంస్థానంలో భూస్వాములపై పోరాటంలో భాగంగా జైలుకెళ్లటంతో ఆరంభమైన ఆయన రాజకీయ ప్రస్థానం అంచెలంచెలుగా ప్రజా నేతగా ముఖ్యమంత్రి స్థాయికి చేరింది. 1964లో సీపీఐ జాతీయ కౌన్సిల్‌ను వదిలేసి.. సీపీఎం ఏర్పాటులో కీలకపాత్ర పోషించారు. 1967 నుంచి 2016 దాకా కేరళ అసెంబ్లీకి ఎన్నికైన ఆయన ఒకసారి (2006–2011) ముఖ్యమంత్రిగా, మూడుసార్లు విపక్షనేతగా వ్యవహరించారు. అవినీతికి వ్యతిరేకంగా పోరాటంలో ఎన్నడూ వెనకంజ వేయని అచ్యుతానందన్... రాష్ట్రంలో భూ ఆక్రమణదారులపైనా ముఖ్యమంత్రిగా ఉక్కుపాదం మోపారు. ఈ చర్యలతో అనేకమంది వ్యతిరేకమైనా ఆయన వెరవలేదు.



ప్రజలు.. పార్టీ మధ్య అంతరం వచ్చినప్పుడు మార్క్సిస్టు పార్టీ క్రమశిక్షణనూ పక్కనబెట్టి ప్రజల పక్షాన నిలబడటానికే పెద్దపీట వేశారు. ఈ క్రమంలో అవమానాలు ఎదురైనా తన నిజాయితీబాటను, నిరాడంబరతను ఏనాడూ వీడలేదు. పుట్టింది 1923లో అయినా... ఆధునిక అవసరాలను కూడా అర్థం చేసుకున్న నిత్య అధ్యయనశీలి. పాతతరంలో భూమి కొంతమంది చేతుల్లో కేంద్రీకృతమైనట్లుగా... సాంకేతిక ప్రపంచంలో సాఫ్ట్‌వేర్‌ల రూపంలో కొన్ని కంపెనీల గుత్తాధిపత్యం సాగుతోందని గుర్తించిన ఆయన... అందరికీ అందుబాటులో ఉండే ఓపెన్ సోర్స్ సాఫ్ట్‌వేర్ కోసం ఉద్యమించారు. 2016లో తన 93వ ఏట కూడా కమ్యూనిస్టులకు వీఎస్ విజయవీచిక అయ్యారు.

## సూర్యాపేట బంగారం షాపులో భారీ చోరీ

సూర్యాపేట,జూలై21(సాక్ష్యం): సూర్యాపేటలోని సాయి సంతోషి నగల దుకాణంలో భారీ చోరీ చోటుచేసుకుంది. భారీగా నగలు,నగదు దోచుకున్నారు. 18 కిలోల బంగారం, రూ.22 లక్షల నగదు చోరీ జరిగిందని యజమాని పోలీసులకు ఫిర్యాదు చేశారు. దుకాణం వెనుక నుంచి గ్యాస్ కట్టర్‌తో షట్టర్ తొలగించి దొంగలు లోనికి ప్రవేశించినట్లు– చెప్పారు. ఘటనాస్థలికి చేరుకుని పోలీసులు వివరాలు సేకరిస్తున్నారు. చోరీ జరిగిన దుకాణాన్ని ఎస్పీ నరసింహ పరిశీలించారు. మొత్తం 5 బృందాలను ఏర్పాటు– చేసి దొంగల కోసం గాలిస్తున్నట్లు– తెలిపారు. షాప్ యజమాని కిశోర్ ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేపట్టినట్లు– వెల్లడించారు. చోరీ జరిగిన బంగారం వివరాలు సేకరిస్తున్నట్లు– చెప్పారు. దొంగలు రెక్కీ నిర్వహించి ఈ చోరీకి పాల్పడినట్లు– తెలుస్తోందని ఎస్పీ పేర్కొన్నారు.

## ఉద్దేశ్యపూర్వకంగానే నాపై దాడి

హైదరాబాద్,జూలై21(సాక్ష్యం): ఆదివారం రాత్రి తనపై జరిగిన దాడి యత్నంపై సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేశ్ స్పందించారు. తనపై ఉద్దేశ్యపూర్వకంగానే దాడి ప్రయత్నం జరిగిందని, తనకు కొందరిపై అనుమానం ఉందని తెలిపారు. తన నియోజకవర్గంలో తన పార్టీకి చెందిన ఓ నేత టార్గెట్ చేశారని స్పష్టం చేశారు. సదరు నేత రౌడీయిజం చేస్తాడని, గతంలో అతనిపై హత్య కేసులు ఉన్నాయని పేర్కొన్నారు. తనపై దాడికి ప్రయత్నం చేసిన వారంతా బయట నియోజకవర్గానికి చెందిన వారే అని, అందులో కొందరిని తాను గుర్తు పడుతా అని ఎమ్మెల్యే శ్రీ గణేశ్ చెప్పారు. ఈరోజు ఉదయం సికింద్రాబాద్ ఎమ్మెల్యే ఎన్టీవీతో ప్రత్యేకంగా మాట్లాడారు. తనపైన ఉద్దేశ్యపూర్వకంగానే నిన్న రాత్రి దాడి ప్రయత్నం జరిగింది. నాకు కొందరిపై అనుమానం ఉంది. నా నియోజకవర్గంలో మా పార్టీకి చెందిన ఓ నేత నన్ను టార్గెట్ చేశారు. అతను రౌడీయిజం చేస్తాడు, గతంలో అతనిపై హత్య కేసులు ఉన్నాయి. గత శుక్రవారం నార్త్ జోన్ డీసీపీని కలసి ఫిర్యాదు చేశానని,నా సన్నిహితులను బయభ్రాంతులకు గురి చేస్తున్నారు. నిన్న దాడికి ప్రయత్నం చేసిన వారంతా బయట నియోజకవర్గానికి చెందిన వారేనని గణేశ్ అన్నారు. అందులో నేను కొందరిని గుర్తుపడుతా. మళ్లీ పోలీసులను కలిసి అన్ని వివరాలు రెండు రోజులో చెప్తా. పోలీసులు కేసు పారదర్శకంగా దర్యాప్తు చేయకపోతే నేనే వారి పేర్లు బయటపెడతా' అని ఎమ్మెల్యే శ్రీ గణేశ్ తెలిపారు. మా గన్‌మెన్‌ల గన్స్ లాక్కున్నారా లేదా అని నేను చూడలేదు. నేను పోలీసులకు ఫిర్యాదు చేశాను. సీసీ కెమెరాల ద్వారా కేసు దర్యాప్తు చేస్తున్నారు. తాను రోడ్డుపై కారులో వెళ్తున్నాను. మా కార్ సైరన్ కొట్టిన మాట వాస్తవమే. సైరన్ కొడితే డ్రైవర్ దగ్గరికి రావాలి, డ్రైవర్ పైన అటాక్ జరగాలి. కానీ నన్ను ఎందుకు టార్గెట్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి, మా ప్రభుత్వంపై పూర్తి నమ్మకం ఉంది.

## ఈడీ కేసు కొట్టివేతపై సిద్ధరామయ్య ఆనందం

బెంగళూరు,జూలై21(సాక్ష్యం): ముడా కేసులో సిద్ధరామయ్య భార్యపై ఇడి దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు కోర్టు కొట్టివేసింది. సుప్రీం తీర్పును సోమవారం కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య స్వాగతించారు. ఈ తీర్పు కేంద్ర ప్రభుత్వానికి చెంపదెబ్బగా ఆయన అభివర్ణించారు. ఈ మేరకు ఆయన ఎక్స్‌లో పోస్టు చేశారు. 'మైసూర్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ– (ముడా) స్థల కేటాయింపు విషయంలో నా భార్య పార్వతిని దర్యాప్తు చేయాలన్న



ఇడి విజ్ఞప్తిని తోసిపుచ్చుతూ సుప్రీంకోర్టు ఇచ్చిన చారిత్రాత్మక ఉత్తర్వు కేంద్ర ప్రభుత్వానికి చెంపదెబ్బ. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్ గవాయ్, జస్టిస్ కె. వినోద్‌చంద్ర ఆదేశాలను నేను వినయంగా స్వాగతిస్తున్నాను. నా సుదీర్ఘ రాజకీయ జీవితంలో నేను ఎల్లప్పుడూ రాజ్యాంగానికి, చట్టానికి తలవంచాను. ఈ నమ్మకాన్ని సుప్రీంకోర్టు తీర్పు సమర్థించింది... రక్షించింది' అని సిద్ధరామయ్య ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. బిజెపి ఇడి, సిబిఐ వంటి దర్యాప్తు సంస్థల్ని దుర్వినియోగం చేస్తోంది. ఈ సంస్థల ఆరోపణలు వేధింపుల వల్ల తాను ఎంతో మానసిక క్షభకు గురైనట్లు– సిద్ధరామయ్య అన్నారు. తనను రాజకీయంగా ఎదుర్కోలేక తన భార్యపై తప్పుడు కేసు బనాయించి.. బిజెపి ఇడి, సిబిఐ వంటి సంస్థల ద్వారా వేధింపులు ఎదుర్కొనేలా చేసింది. దీనివల్ల తన కుటుంబం పడిన మానసిక క్షోభ ఎప్పటికీ మరవలేను అని ఆయన అన్నారు.రాజకీయ పోరాటాలు ఓటర్ల మధ్య జరగాలి. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ వంటి రాజ్యాంగ సంస్థలను దుర్వినియోగం చేయడం ద్వారా కాదు. సుప్రీంకోర్టు న్యాయమూర్తి మాటలు రాజ్యాంగాన్ని విశ్వసించే ప్రతి మనస్సాక్షిగల భారతీయుడి అభిప్రాయాన్ని ప్రతిబింబిస్తాయి' అని సిద్ధరామయ్య పోస్టులో పేర్కొన్నారు.

## విఎస్ మృతికి సిపెం పోలిట్ బ్యూరో సంతాపం

న్యూఢిల్లీ,జూలై21(సాక్ష్యం): కమ్యూనిస్ట్ ఉద్యమంలో ప్రముఖ నేత, అనుభవజ్ఞుడు వి.ఎస్.అచ్యుతానందన్ (101) మృతికి పొలిట్‌బ్యూరో తీవ్ర సంతాపం వ్యక్తం చేసింది. ఈ మేరకు సోమవారం సిపిఐ(ఎం) పొలిట్‌బ్యూరో ఒక ప్రకటన విడుదల చేసింది. పార్టీతో ఎనిమిదన్నర దశాబ్దాల అనుబంధం కలిగిన వి.ఎస్.అచ్యుతానందన్.. కేరళలో కమ్యూనిస్ట్ ఉద్యమ స్థిరత్వానికి ఎంతగానో కృషి చేశారు. ప్రజావక్తగా ప్రజలతో నేరుగా సంభాషించే కళలో ప్రావిణ్యం సంపాదించారు. కఠినమైన జీవనశైలి, సామాజిక న్యాయం పట్ల నిబద్ధత కలగిన వ్యక్తిగా గుర్తింపుపొందిన విఎస్... కేరళ రాజకీయాల్లో చెరగని ముద్ర వేశారు. ఆయన మృతి పార్టీకి, కమ్యూనిస్ట్ ఉద్యమానికి తీరని లోటని పొలిట్‌బ్యూరో పేర్కొంది. ఆయనకు నివాళిగా ఎర్రజెండాను అవనతం చేసింది. ఆయన భార్య, కుమారుడు, కుమార్తెలకు సానుభూతి ప్రకటించింది.వి.ఎస్ అని ముద్దుగా పిలుచుకునే అచ్యుతానందన్ కేరళలో వివిధ పోరాటాలకు నేతృత్వం వహించడమే కాకుండా సమర్థవంతంగా నడిపించారు. కార్మికుడిగా ఆస్పిన్వాల్ కంపెనీలో పనిచేసిన సమయంలో కొబ్బరిపీచు కార్మికులను సంఘటిత పరిచారు. ఆ సమయంలోనే మొదటిసారి ట్రేడ్ యూనియన్ ఉద్యమంలోకి అడుగుపెట్టారు. 17 ఏళ్ల వయస్సులో విఎస్ 1940లో కమ్యూనిస్ట్ పార్టీలో చేరారు. కృష్ణ పిళ్ళై ఆయనను కుట్టనాడ్‌లో భూస్వాములతో భయంకరమైన దోపిడీకి గురవుతున్న వ్యవసాయ కార్మికుల మధ్య పని అప్పగించారు. ట్రావెన్ కోర్ దివాన్‌కు వ్యతిరేకగా జరిగిన పున్నప్రవాయిలార్ తిరుగుబాటు– సమయంలో వి.ఎస్. అజ్ఞాతంలోకి వెళ్లారు. అరెస్టు తర్వాత పోలీసులు ఆయనను తీవ్రమైన హింసకు గురిచేశారు. 1956లో ఐక్య కమ్యూనిస్ట్ పార్టీ రాష్ట్ర కమిటీ–కి, 1958లో జాతీయ మండలికి ఎన్నికయ్యారు. భారత కమ్యూనిస్ట్ పార్టీ (మార్క్సిస్ట్)ను స్థాపించిన జాతీయమండలిలో మిగిలి ఉన్న 32 మంది సభ్యుల్లో ఆయన చివరి వ్యక్తి. ఆయన 1980–1991 వరకు సిపిఐ(ఎం) కేరళ రాష్ట్ర కమిటీ– కార్యదర్శిగా పనిచేశారు. 1964లో పార్టీ కేంద్ర కమిటీకి ఎన్నికయ్యారు. 1985లో పొలిట్‌బ్యూరో సభ్యుడయ్యారు. వయస్సు రీత్యా 2022లో ఆయనను కేంద్ర కమిటీ– నుండి రిలీవ్ చేయగా, ఆ తర్వాత ప్రత్యేక ఆహ్వానితునిగా వున్నారు. కేరళ అసెంబ్లీకి ఏడు పర్యాయాలు ఎన్నికయ్యారు. రెండు పర్యాయాలు ప్రతిపక్ష నేతగా పనిచేశారు. 2006 –2011 మధ్య కేరళ ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వహించారు.


**నార్తర్న్ ఏఆర్‌సి క్యాపిటల్ లిమిటెడ్**

NORTHERN ARC

రిజిస్టర్డ్ ఆఫీస్: 10వ అంతస్తు, ఫేజ్-I, IIT-మద్రాస్ రీసెర్చ్ పార్క్, కనగం విలేజ్, తారామణి, చెన్నై - 600113, తమిళనాడు.

**సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (SARFAESI) యాక్ట్, 2002 సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు**

దిగువ పట్టికలోని పేరా నంబర్ 1లో పేర్కొన్న మీరు, రుణగ్రహీతలు, సహ-రుణగ్రహీతలు, హామీదారులు మరియు తనఖాదారులు మీ స్థిరాస్తిని తనఖా పెట్టడం ద్వారా నార్తర్న్ ARC క్యాపిటల్ లిమిటెడ్ నుండి రుణాలు పొందారు. మీరందరూ చేసిన డిఫాల్ట్‌ల ఫలితంగా, మీ రుణ ఖాతాను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మార్గదర్శకాల ప్రకారం నిరర్థక ఆస్తిగా వర్గీకరించారు మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదవబడిన ఆ చట్టంలోని సెక్షన్ 13(2) కింద ఇవ్వబడిన అధికారాలను వినియోగించుకోవడంలో SARFAESI చట్టం ప్రకారం నార్తర్న్ ARC క్యాపిటల్ లిమిటెడ్ సెక్యూర్డ్ క్రెడిటర్‌గా నోటీసులలో పేర్కొన్న మొత్తాన్ని 60 రోజుల్లోపు తిరిగి చెల్లించాలని డిమాండ్ నోటీసు చేయడం జరిగింది. నార్తర్న్ ARC క్యాపిటల్ లిమిటెడ్‌కు మీరు బకాయి ఉన్న మొత్తం మరియు చెల్లించాల్సిన మొత్తాలను ఈ క్రింది పట్టికలో మరింత ప్రత్యేకంగా వివరించబడ్డాయి. దయచేసి గమనించండి, చెల్లింపు తేదీ వరకు చెప్పబడిన మొత్తంపై తదుపరి వడ్డీ మరియు ఛార్జీలు కూడా వర్తిస్తాయి.

**1) దరఖాస్తుదారు / సహ-దరఖాస్తుదారులు / హామీదారులు మరియు తనఖాదారుల పేరు: (ఎ) శ్రీ సర్దార్ తులసి సింగ్ (రుణగ్రహీత) (బి) శ్రీమతి సర్దార్ దేవి (సహ-రుణగ్రహీత) (సి) మెస్సర్స్. శ్రీ సర్దార్ తులసి సింగ్ (బిజినెస్ పేరు) చిరునామా:** అందరి నివాసం ఇంటి నంబర్: 5-97, గండి గూడెం, దయార్ అమీన్‌పూర్, సుల్తాన్‌పూర్, సంగారెడ్డి, తెలంగాణ - 502319.

**2) రుణ వివరాలు (చెల్లింపు / ఎన్‌పిఎ & నోటీసు తేదీ / బకాయి మొత్తం:** (ఎ) లోన్ అకౌంట్ నంబర్ 102005776741 INR 25,62,711/- మొత్తానికి (రూపాయలు ఇరవై ఐదు లక్షల అరవై రెండు వేల ఏడు వందల పదకొండు మాత్రమే) (బి) జూలై 03, 2025న నిరర్థక ఆస్తిగా వర్గీకరించారు, (సి) 16 జులై 2025 నాటి డిమాండ్ నోటీసు ప్రకారం బకాయిలు INR **26,62,007/- (రూపాయలు ఇరవై ఆరు లక్షల అరవై రెండు వేల ఏడు మాత్రమే)** 11 జులై, 2025 నాటికి పైన పేర్కొన్న మొత్తంపై ఒప్పంద రేటు ప్రకారం భవిష్యత్ వడ్డీతో పాటు యాదృచ్ఛిక ఖర్చులు, వ్యయాలు, ఛార్జీలు మొదలైనవి

**3) స్థిరాస్తుల వివరణ:** సబ్-రిజిస్ట్రార్ సంగారెడ్డి రిజిస్ట్రేషన్ కింద, సంగారెడ్డి జిల్లా, అమీన్‌పూర్ మండలం, తెలంగాణ - 502319 వద్ద సుల్తాన్‌పూర్ గ్రామంలో సర్వే నం. 330, 135 చదరపు గజాల విస్తీర్ణంలో ఇంటి నంబర్: 5-97 యొక్క యావత్తు మరియు సరిహద్దు: - **ఉత్తరం:** రోడ్ **దక్షిణం :** చింతా యాదయ్య ఇల్లు **తూర్పు:** రోడ్ పశ్చిమం: రోడ్

ఈ నోటీసు ప్రచురించబడిన తేదీ నుండి 60 రోజులలోపు చెల్లింపు తేదీ వరకు పైన పేర్కొన్న పట్టికలో పేర్కొన్న వివరాల ప్రకారం మొత్తాన్ని కాంట్రాక్టు రేటు మరియు ఇతర ఖర్చులు, ఛార్జీలు మరియు యాదృచ్ఛిక ఖర్చులతో పాటు చెల్లించాలని మిమ్మల్ని ఇందుమూలంగా కోరుతున్నాము. లేని పక్షంలో, దిగువ సంతకందారు పైన పేర్కొన్న తనఖా పెట్టిన ఆస్తిపై నార్తర్న్ ARC క్యాపిటల్ లిమిటెడ్‌కు చెల్లించాల్సిన మొత్తాన్ని వసూలు చేయడానికి SARFAESI చట్టంలోని సెక్షన్ 13(4) మరియు సెక్షన్ 14 కింద తగిన చర్యలను ప్రారంభించవలసి ఉంటుంది. అంతేకాకుండా, చట్టంలోని సెక్షన్ 13(13) ప్రకారం అమ్మకం/లీజు ద్వారా లేదా ఇతరత్రా ఆ సెక్యూర్డ్ ఆస్తిని బదిలీ చేయకుండా మీరు నిషేధించబడ్డారు.

సం/-

**తేదీ** : 22 జులై 2025 **అధీకృత అధికారి**

**ప్రదేశం:** సంగారెడ్డి **నార్తర్న్ ఏఆర్‌సి క్యాపిటల్ లిమిటెడ్**



**కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్**

Can Fin Homes Ltd (Sponsor : CANARA BANK) HOME LOANS + DEPOSITS Translating Dreams into Reality

బ్రాంచి: 3-11-114, ప్లాట్ నెం.2, 1వ అంతస్తు, శ్రీ నిలయం, ఆర్‌టిసి కాలనీ, యల్‌బి నగర్, హైదరాబాద్- 500074. ఫోన్ నెం. 040-49501072//7625079163, Email: lbnagar@canfinhomes.com, CIN No. L85110KA1987PLC008699

**స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు) [రూల్ 8(1)]**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 క్రింద **కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్,** యొక్క అధీకృత అధికారిగా దిగువ సంతకందారుడు సదరు చట్టం & సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 క్రింద సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ సదరు నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోపు నోటీసులో పేర్కొనబడిన బకాయి **రూ.34,55,611/- (అక్షరాల ముప్పై నాలుగు లక్షల యాభై ఐదు వేల ఆరు వందల పదకొండు రూపాయలు మాత్రమే)** మరియు వడ్డీ మరియు ఇతర ఖర్చులతో సహా తిరిగి చెల్లించవలసినదిగా **ఋణగ్రహీత: లేటు శ్రీ అభిలాష్ సొడగం, తండ్రి: శ్రీ దినకర్ సొడగం మరియు శ్రీ అభిషేక్ సొడగం, తండ్రి: శ్రీ దినకర్ సొడగం** గారిని కోరుతూ **ది.05.05.2025** న డిమాండ్ నోటీసు జారీచేశారు.

ఋణగ్రహీత సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఋణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా ప్రకటించునది ఏమనగా సదరు రూల్స్ యొక్క 8వ రూల్‌తో కలిపి చదువుకోవలసిన సదరు యాక్ట్ యొక్క సెక్షన్ 13(4) క్రింద తనకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ దిగువ సంతకందారు**15 జూలై 2024 తేదీన** దిగువ వివరించిన ఆస్తిని స్వాధీనత తీసుకొన్నారు.

ఋణగ్రహీతలు సెక్యూర్డు ఆస్తుల విమోచనం కొరకు గడువు లభ్యతపై సదరు చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8)లోని నిబంధనలు గమనించవలెను. సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా ఋణగ్రహీతకు ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తితో ఎట్టి లావాదేవీలు జరుపరాదు మరియు సదరు ఆస్తికి సంబంధించిన ఎట్టి లావాదేవీలైన **రూ.34,55,611/- (అక్షరాల ముప్పై నాలుగు లక్షల యాభై ఐదు వేల ఆరు వందల పదకొండు రూపాయలు మాత్రమే)** మరియు దానిపై వడ్డీతో సహా **కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్ వారి** ఛార్జీకి లోబడి ఉంటాయి.

**తనఖావుంచిన ఆస్తి యొక్క షెడ్యూలు వివరములు**

మేడ్చల్–మల్కాజ్‌గిరి జిల్లా (పూర్వము రంగారెడ్డి జిల్లా), మల్కాజ్‌గిరి సర్కిల్ మరియు మండలం, గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ క్రింద, సాఫిల్‌గూడ, చంద్రగిరి కాలనీ, సర్వే నెం. 68/1, 70/1 & 71 నందు 205.00 చ॥గ॥ లేదా 168.5 చ॥మీ॥ విస్తీర్ణము గల ప్లాట్ నెం.226 మరియు అందులో 1800 చ॥అ॥ మొత్తం నిర్మాణము ఏరియాలోని (ప్రతీ ఫ్లోర్ 900 చ॥అ॥) గ్రౌండ్ మరియు ఫస్ట్ ఫ్లోర్ రెసిడెన్షియల్ ఇంటి నెం. 1-30-1611/3 (Old H.No.27-167/226) & PTI NO.1170800607) కు సంబంధించిన యావదాస్తి. **ఆస్తికి హద్దులు: ఉత్తరం:** రోడ్డు; **దక్షిణం:** రోడ్డు; **తూర్పు:** పొరుగువారి ఇల్లు; **పడమర:** పొరుగువారి ఇల్లు.

**తేది: 15-07-2025, ప్రదేశం: యల్‌బి నగర్ (హైదరాబాద్) సం/- అధీకృత అధికారి, కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్**



**కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్**

Can Fin Homes Ltd (Sponsor : CANARA BANK) HOME LOANS + DEPOSITS Translating Dreams into Reality

బ్రాంచి: 3-11-114, ప్లాట్ నెం.2, 1వ అంతస్తు, శ్రీ నిలయం, ఆర్‌టిసి కాలనీ, యల్‌బి నగర్, హైదరాబాద్- 500074. ఫోన్ నెం. 040-49501072//7625079163, Email: lbnagar@canfinhomes.com, CIN No. L85110KA1987PLC008699

**స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు) [రూల్ 8(1)]**

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ **కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్** వారి అధీకృత అధికారి అయిన ఈ క్రింద సంతకముదారు జారీ చేసిన డిమాండ్ నోటీసు ప్రకారము దిగువ తెలిపిన రుణగ్రహీత(లు)/సహ–రుణగ్రహీతలు/హామీదారులను నోటీసులో తెలిపిన బకాయి మొత్తం వసూలయ్యే తేది వరకు ఒప్పంద రేట్ల వంతున తదుపరి వడ్డీతో నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరడమైనది. సదరు రుణగ్రహీతలు రుణ బకాయి చెల్లించుటలో విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8తో చదవబడు సెక్షన్ 13(4) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ ఈ క్రింద తెలిపిన ఆస్తిని ఈ క్రింది సంతకముదారు దిగువ తెలిపిన తేదీన స్వాధీనము చేసుకోవడమైనదని రుణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది.

| క్ర. సం. | ఋణగ్రహీతలు / హామీదారుల పేరు | ఆస్తి వివరణ | డిమాండ్ నోటీసు తేది | బకాయిసొమ్ము | స్వాధీనత తేది |
|---|---|---|---|---|---|
| 1 | **శ్రీ పగ్గిల్లు శేఖర్, తండ్రి: పగ్గిల్లు మల్లేష్ మరియు శ్రీమతి పగ్గిల్లు యాదమ్మ, భర్త: పగ్గిల్లు మల్లేష్** | బడాంగ్‌పేట మునిసిపాలిటీ క్రింద, రంగారెడ్డి జిల్లా, బాలాపూర్ రెవెన్యూ మండలం, గుర్రంగూడ H/o నాదెర్గుల్ గ్రామము, సర్వే నెం. 95 పార్ట్ నందు 82 చ॥గ॥ లేదా 68.56 చ॥మీ॥ విస్తీర్ణము గల ప్లాట్ నెం.37 నార్త్ పార్ట్ నందు 600 చ॥అ॥ ప్లింత్ ఏరియాలో నూతనముగా నిర్మించిన సెమీ ఫినిష్డ్ గ్రౌండ్ ఫ్లోర్ ఆర్‌సిసి రూఫ్ ఇంటికి సంబంధించిన యావదాస్తి. **ఆస్తికి హద్దులు: తూర్పు:** ఇప్పటికేవున్న లేఅవుట్; **పడమర:** 25'–0'' వెడల్పుగల రోడ్డు, **ఉత్తరం:** ప్లాట్ నెం.38, **దక్షిణం:** ప్లాట్ నెం.37 దక్షిణం పార్ట్. | **05-05-2025** | **రూ. 25,96,648/- (అక్షరాల ఇరవై ఐదు లక్షల తొంభై ఆరు వేల ఆరు వందల నలభై ఎనిమిది రూపాయలు మాత్రమే)** | **14 జూలై 2025** |
| 2 | **శ్రీమతి పెనుమత్స లక్ష్మి, భర్త: పెనుమత్స వెంకట రామరాజు మరియు శ్రీ పెనుమత్స వెంకటరామరాజు, తండ్రి: శ్రీ కృష్ణంరాజు పెనుమత్స** | మేడ్చల్ ఆర్‌ఓ క్రింద, తెలంగాణ–501102, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, మేడ్చల్ మండలం, అత్వెల్లి గ్రామము, సర్వే నెం. 337, 337/A &337/B నందు 150.0 చ॥గ॥ లేదా 125.4 చ॥మీ॥ విస్తీర్ణముగల ప్లాట్ నెం.105 మరియు అందులో 454.0 చ॥అ॥ ప్లింత్ ఏరియాలోని ఆర్‌సిసి గ్రౌండ్ ఫ్లోర్ ఇంటి నెం.6–105/Aకు సంబంధించిన యావదాస్తి. **ఆస్తికి హద్దులు: తూర్పు:** 20'–0'' వెడల్పుగల రోడ్డు, **పడమర:** ప్లాట్ నెం.110, **ఉత్తరం:** ప్లాట్ నెం.105/1, **దక్షిణం:** ప్లాట్ నెం.104. | **05-05-2025** | **రూ. 36,74,481/- (అక్షరాల ముప్పై ఆరు లక్షల డెబ్బై నాలుగు వేల నాలుగు వందల ఎనభై ఒకటి రూపాయలు మాత్రమే)** | **15 జూలై 2025** |
| 3 | **శ్రీ టంకర ఆకాష్ కుమార్, తండ్రి: టంకర లక్ష్మీనారాయణ మరియు శ్రీమతి టంకర రూప, భర్త: టంకర ఆకాష్ కుమార్** | ఘట్‌కేసర్ యస్‌ఆర్‌ఓ క్రింద, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, ఘట్‌కేసర్ మండలం మరియు మునిసిపాలిటి, కొండాపూర్ గ్రామము, సర్వే నెం.120 మరియు 163 నందు 66.66 చ॥గ॥ విస్తీర్ణముగల ప్లాట్ నెం.1050 నార్త్‌పార్ట్, 50 చ॥గ॥ విస్తీర్ణముగల ప్లాట్ నెం.1051 దక్షిణంపార్ట్ వెరశి మొత్తం విస్తీర్ణము 116.66 చ॥గ॥ లేదా 97.52 చ॥మీ॥కు సంబంధించిన యావదాస్తి. **ఆస్తికి హద్దులు: తూర్పు:** 30'–0'' వెడల్పుగల రోడ్డు, **పడమర:** ప్లాట్ నెం.1078 & 1079, **ఉత్తరం:** ప్లాట్ నెం.1051 నార్త్ పార్ట్, **దక్షిణం:** ప్లాట్ నెం.1050 దక్షిణం పార్ట్. | **05-05-2025** | **రూ. 20,44,395/- (అక్షరాల ఇరవై లక్షల నలభై నాలుగు వేల మూడు వందల తొంభై ఐదు రూపాయలు మాత్రమే)** | **15 జూలై 2025** |

సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు లభించే సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది. సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరుపరాదని మరియు సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలైననూ ఒక్కొక్క ఆస్తికి ఎదురుగా తెలిపిన మొత్తమును మరియు విడిపించుకునే తేదీ వరకు అందుమీద వడ్డీ కొరకు సిఎఫ్‌హెచ్‌ఎల్ వారి ఛార్జ్‌కి లోబడియుండునని ముఖ్యంగా రుణగ్రహీతలను మరియు సాధారణ ప్రజానీకాన్ని ఇందుమూలముగా హెచ్చరించడమైనది.

**తేది: 17-07-2025, ప్రదేశం: యల్‌బి నగర్ (హైదరాబాద్) సం/- అధీకృత అధికారి, కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్**

## జూలై 29న చౌటుప్పల్ లో జరిగే సీపీఎం వర్క్ షాప్ ను జయప్రదం చేయండి

**- సిపిఎం యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్**

చౌటుప్పల్ జూలై 21 (సాక్ష్యం ):



)జులై 29న చౌటుప్పల్ మున్సిపాలిటీ లింగారెడ్డిగూడెంలోని ఎమ్మెస్ ఫంక్షన్ హాల్ లో సిపిఎం యాదాద్రి భువనగిరి జిల్లా విస్తృతస్థాయి సమావేశం నిర్వహించడం జరుగుతుందని, పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సిపిఎం యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ పిలుపునిచ్చారు. సోమవారం పత్రిక ప్రకటన ద్వారా వారు తెలియజేస్తూ..రాబోయే స్థానిక ఎన్నికల్లో అనుసరించే రాజకీయ వైఖరి అలాగే తక్షణ ప్రజాసమస్యలపై జిల్లా వ్యాప్త కార్యాచరణ రూపొందించడం మొదలగు అంశాలపై జిల్లా విస్తృత స్థాయి సమావేశం నిర్వహిస్తున్నామని, ఈ సమావేశానికి జిల్లాలోని అన్ని మండలాల ముఖ్య కార్యకర్తలు హాజరవుతారని సీపీఎం జిల్లా కార్యదర్శి యండి. జహంగీర్ తెలిపారు. ఏడాది పైగా ఎన్నికలు నిర్వహించక గ్రామాల అభివృద్ధి తీవ్రంగా దెబ్బతిన్నది కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తమకేమి పట్టనట్లు వ్యవహరించి గాలి కొదిలేశారని అన్నారు. అధికారం ఉన్నా లేకున్నా ప్రజల్లో ఉంటూ సీపీఎం ఈమధ్య కాలంలో అనేక ఉద్యమాలు చేసి పలు సమస్యలు సాధించింది. నిస్వార్థం గా ప్రజల మధ్య పనిచేసే సీపీఎం ను గెలిపించడం ద్వారానే గ్రామాల అభివృద్ధి సాధ్యం అవుతుందని అన్నారు. అందుకే స్థానిక ఎన్నికల్లో సత్తా చాటేందుకు సీపీఎం శ్రేణులు సన్నద్ధం అవుతున్నారని, అలాగే గ్రామీణ ఉద్యమాలపై ఆగష్టు, సెప్టెంబర్ మసాల్లో కేంద్రీకరించి పని చేసేందుకు ఈనెల 29న జిల్లా విస్తృత సమావేశం కార్యాచరణ రూపొందిస్తామని జహంగీర్ ప్రకటనలో తెలిపారు.

## నేడు జరిగే జిఎంపిఎస్ జిల్లా 3వ మహాసభలను జయప్రదం చేయండి

**- జిల్లా సహాయ కార్యదర్శి కొండే శ్రీశైలం**

చౌటుప్పల్ జులై 21 (సాక్ష్యం)



జూలై 22, 23 రాయగిరి లోని లింగ బసవ గార్డెన్ లో గొర్రెల మేకల పెంపకదారుల సంఘం (జిఎంపిఎస్) యాదాద్రి భువనగిరి జిల్లా 3వ మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కొండే శ్రీశైలం పిలుపునిచ్చారు. గత అసెంబ్లీ ఎన్నికల ముందు గొల్ల కురుమలందరికి అధికారం చేపట్టిన వంద రోజుల్లో రెండు లక్ష రూపాయల నగదు జమచేసి గొర్రెల పంపిణీ పథకం కొనసాగిస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని అన్నారు. అధికారం చేపట్టి 18 నెలలు దాటిన ఇచ్చిన హామీలు అమలుకు నోచుకోలేదని మండిపడ్డారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే గొర్ల కాపరులకు గొర్రెల పంపిణీ పథకం ద్వారా గొర్రెలను పంపిణీ చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ముఖ్యంగా 8 నెలలుగా పశు వైద్యశాలకు మందుల సరఫరా నిలిచిపోవడంతో గొర్రెలకు రోగాలు వస్తే మందులు లేక మరణిస్తున్నాయని అన్నారు.

వెంటనే ప్రభుత్వం పశు వైద్యశాలకు మందులు సరఫరా చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. పశుసంవర్ధక శాఖలో 41 పోస్టులు ఖాళీగా ఉన్నాయని, వెంటనే అట్టి ఖాళీలను ప్రభుత్వం భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. కురుమలు, గొర్ల కాపర్లు తమ హక్కుల సాధన ప్రభుత్వ హామీల అమలుకై ఐక్యంగా పోరాడవలసి ఉందని, ఈ నేపథ్యంలోనే జిఎంపిఎస్ జిల్లా మహాసభలు జరుగుతున్నాయని, ఈ మహాసభలలో గత కార్యక్రమాలను సమీక్షించుకొని, భవిష్యత్తు కర్తవ్యాలను రూపొందించుకోవడం జరుగుతుందని అన్నారు. కావున ఈ మహాసభలకు గొల్ల కురుమ యువతి యువకులు గొల్ల కాపర్లు పెద్దలు ప్రజాప్రతినిధులు మేధావులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు.

## యోగ మెడిటేషన్ ద్వారా ప్రశాంతత ఆరోగ్యం సిద్ధిస్తుంది: శ్రీనివాసరావు గురూజీ

చిట్యాల జులై 21(సాక్ష్యం):

జీవితంలో మొదటి పనిశ్వాస తీసుకోవడం చివరి పరిశ్వాస వదలడం ఈ మధ్యలోనే జీవితం అని గురూజీ శ్రీనివాసరావు అన్నారు. ఆర్ట్ ఆఫ్



లివింగ్ జిల్లా కోఆర్డినేటర్ పల్లపు బుద్ధుడు ఆధ్వర్యంలో చిట్యాల లోని ముప్ప మల్లారెడ్డి ఫంక్షన్ హాల్ లో గుత్తా వెంకటరెడ్డి మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి సహకారంతో శిక్షణ శిబిరం ఏర్పాటు చేయడమైనది మూడు రోజుల శిక్షణ శిబిరంలో భాగంగా చివరి రోజు అయిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన విచ్చేసి మాట్లాడుతూ మెడిటేషన్ షార్ట్ సుదర్శన క్రియ శిక్షణ తరగతులను నిర్వహించి తరగతికి హాజరైన వారికి సుదర్శనకు యొక్క విధానం తెలియజేశారు ముఖ్యంగా ఒక సంతోషకరమైన వ్యక్తి సంతోషమైన సమాజాన్ని నిర్మిస్తారని అన్నారు కల్పన మౌనం నుండి అభివృద్ధి చెందని ప్రతి దినం మనం రెండు నిమిషాలు మౌనం పాటిస్తే అప్పుడు మన జీవితాల్లో నూతన కోణం వెలుగు చూడ్డానికి మనం గమనిస్తామని అన్నారు. యోగ మెడిటేషన్ సుదర్శన క్రియ వల్ల మానసిక ప్రశాంతత పెరిగి ఆరోగ్యం సిద్ధిస్తుందని అన్నారు.

## సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి : కలెక్టర్

నల్లగొండ జులై 22(సాక్ష్యం):

వర్షాల కారణంగా అంటువ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, రైతులు ఇబ్బందులు పడకుండా ఎరువుల సక్రమ సరఫరా,సాగునీటి ప్రాజెక్టులు, చెరువుల ద్వారా సక్రమ నీటి నిర్వహణ, రేషన్ కార్డుల పంపిణీ, తదితర అంశాలపై సంబంధిత శాఖల అధికారులు



కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసుకుని ఎలాంటి ఇబ్బందులు లేకుండా అమలు చేసేలా చూడాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఐఏఎస్ ఆదేశించారు.సోమవారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి హైదరాబాద్ నుండి మంత్రులు, రాష్ట్రస్థాయి ఉన్నతాధికారుల తో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, సంబంధిత శాఖల



అధికారులతో వివిధ అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులకు ఆయా అంశాలపై దిశానిర్దేశం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు సీజనల్ వ్యాధుల నివారణ భారీ వర్షాల వల్ల ప్రజలు ఇబ్బందులు పడకుండా చూడడం, నీటిపారుదల ప్రాజెక్టులు చెరువుల ద్వారా సరైన విధంగా నీటిని వినియోగించుకోవడం, రేషన్ కార్డుల పంపిణీ పై కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకొని దాని ప్రకారం ముందుకు వెళ్లాలని సూచించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, సంబంధిత శాఖల జిల్లా అధికారులు హాజరయ్యారు.

## కొత్త రేషన్ కార్డుల పంపిణీ చేసిన స్థానిక శాసన సభ్యురాలు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

జనగామ జిల్లా బ్యూరో. సాక్ష్యం న్యూస్:

పాలకుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే



క్యాంపు సోమవారం రోజున కార్యాలయంలో కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని, మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన అర్హులైన లబ్దిదారులకు ఆహార భద్రత పథకం కింద కొత్త రేషన్ కార్డులు అందజేశారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ. గతంలో అధికారంలో ఉన్న ప్రభుత్వాలు పేదల పట్ల తీవ్ర అన్యాయం చేశాయి. గత పది సంవత్సరాలపాటు రాష్ట్రంలో ఒక్క కొత్త రేషన్ కార్డు కూడా జారీ చేయలేదు. పేదలు ఎన్నిసార్లు ప్రయత్నించినా, వారి మొరల్ని పెదవిపైకి తీసుకురాలేకపోయారు. కాని ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ పాలనలో, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం పేదల కష్టాలను అర్థం చేసుకుని, వారి సమస్యల పరిష్కారానికి నడుం బిగించింది. ఆహార భద్రతతో పాటు, రేషన్ కార్డు ద్వారా పేదలకు అనేక ప్రయోజనాలు లభిస్తున్నాయని, ఇది న్యాయమైన హక్కుగా పరిగణించాలని అన్నారు. పల్లె ప్రజలకు అండగా నిలిచే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, బ్లాక్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ మండల అధ్యక్షులు కుమార స్వామి మండల కాంగ్రెస్ నాయకులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, లబ్దిదారులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. లబ్దిదారులు తమకు రేషన్ కార్డు అందించిన ఎమ్మెల్యే గారికి కృతజ్ఞతలు తెలిపారు.

## ఎస్ ఆర్ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో ఘనంగా గోరింటాకు ఉత్సవాలు

నర్సంపేట జులై21 ( సాక్ష్యం న్యూస్ ) :



నర్సంపేట పట్టణంలోని ఎస్ ఆర్ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో గోరింటాకు ఉత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థినిలు గోరింటాకు మొక్కకు పూజలు నిర్వహించి గోరింటాకు తో ఉత్సవం ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ కొయ్యేడి సనత్ కుమార్ పాల్గొని కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ గోరింటాకులో అనేక ఆరోగ్య ప్రయోజనాలు దాగి ఉన్నాయని తెలిపారు. గోరింటాకు ఇది చర్మాన్ని చల్లబరుస్తుంది అని శరీరంలో ఉన్న ఇన్ఫెక్షన్లను నివారించడంతోపాటు శరీరంలో ఉన్న వేడిని తగ్గిస్తుంది అని సాంప్రదాయం ప్రకారం ఆషాఢ మాసంలో దీనిని మహిళలు శుభకార్యాలకు గోరింటాకు పెట్టుకోవడం జరుగుతుందని అన్నారు. అనంతరం కళాశాల ప్రిన్సిపల్ కొయ్యేడి శిరీష మాట్లాడుతూ పురాణాల ప్రకారం గౌరీదేవి చిన్నతనంలో తన చెలికత్తెలతో కలిసి వనంలో ఆడుతున్న సమయంలో రజస్వల అయ్యిందని ఈ క్రమంలో ఆ రక్తపు చుక్క నేలపై పడడంతో అక్కడ ఓ మొక్క పడుతుంది ఈ విత్తని చూసిన చెలికత్తెలు ఈ విషయాన్ని పర్వత రాజుకు చెప్పగానే రాజు సతీష్ సమేతంగా ఆ మొక్కను చూడడానికి వనానికి చేరుకుంటాడు అంతలోనే ఆ చెట్టు పెరిగి పెద్దయి రాజుతో ఈ



విధంగా ఉన్నది నేను సాక్షాత్తు పార్వతీదేవి ఆశీస్సులతో పుట్టుకొచ్చానని నా వలన లోకానికి ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని చెప్పడం జరిగింది అని పురాణాలు చెబుతున్నాయని వివరించారు. ప్రతి ఒక్కరు గోరంటకు ఉత్సవాలు జరుపుకోవాలన్నారు. గోరింటాకు విశిష్టత గురించి విద్యార్థులు అందరికీ తెలియజేయాలని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ అజ్మీరా సూరయ్య , కళాశాల డైరెక్టర్ కొయ్యేడి సరళ కళాశాల లెక్చరర్స్ జాటోతు సునీత, షారోన్ , వరంగంటి శ్వేత, పాలడుగుల సంతోష్ , లయన్ ప్రవీణ్ , బానోతు వెంకటేశ్వర్లు , నునావత్ రమేష్ , శాతరాసి కుమార్ , బాదావత్ దేవ్ సింగ్ , వరంగల్ సందీప్ , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## జన్మదినోత్సవం సందర్భంగా సారథి దాస్ పలువురికి నిత్యవసర సరుకుల పంపిణీ

సికింద్రాబాద్, సాక్ష్యం జూలై 21

సికింద్రాబాద్ అడగుట్ట కు చెందిన సారిథి దాస్ సోమవారం నిరు పేదలైన వికలాంగులు, వృద్ధులకి తనవంతు సహాయ సహకారాలు అందించారు. తాను సంపాదించిన కొంత మేరకు నిరుపేద వికలాంగులకు చేయూతనిస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నాడు. ప్రతి నెల పేదలకు నిత్యవసర వస్తువులను అందజేస్తూ సహాయం చేస్తున్నాడు. అందులో భాగంగా సారథి దాస్ తన జన్మదినం సందర్భంగా జిహెచ్ఎంసి కార్మికులకు, వృద్ధులు, వితంతులకు, వికలాంగులకు నిత్యవసర వస్తువుల తో పాటు బ్లాంకెట్స్, చిన్నారులకు స్టేషనరీ బిస్కెట్స్, వెజిటేబుల్స్ పంపిణీ చేశారు.



## ఘనంగా ఎమ్మెల్యే నాయిని జన్మదిన వేడుకలు

ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్ ) :

కాకతీయ యూనివర్సిటీ మొదటి గేట్ వద్ద యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అలువల కార్తీక్ ఆధ్వర్యంలో వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి 58వ జన్మదిన వేడుకలు సోమవారం అట్టహాసంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అలువల కార్తీక్ మాట్లాడుతూ రాజేందర్ అన్న జన్మదిన పురస్కరించుకుని కాకతీయ యూనివర్సిటీ విద్యార్థుల విద్యార్థుల మధ్యలో ఎమ్మెల్యే చిత్రపటాని పెట్టుకుని కేక్ కటింగ్ నిర్వహించడం జరిగింది భద్రకాళి అమ్మవారి ఆశీస్సులతో అష్టైశ్వర్యాలు సుఖసంతోషాలతోటి వర్ధిల్లు వరంగల్ పశ్చిమ నియోజకవర్గాన్ని ఇంకింత అభివృద్ధి పథంలో నడిపించాలని ఆ దేవుని కోరుకుంటూ రాబోయే రోజులలో మరిన్ని ఉన్నతమైన



పదవులు చేపట్టి జిల్లా ప్రజల ఆశీర్వాదం ఉంది ఎల్లకాలం ప్రజా క్షేత్రంలో ఉండాలని ఆ భగవంతున్ని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుంటి స్వప్న గజ్జల మల్లేశం ఓర్సు రాజేందర్ సురాసి క్రిష్ణ సోల్తి కిరణ్ కుమార్ గౌడ్ హనుమకొండ జిల్లా చిరు బ్యారేస్తుల చైర్మన్ మమ్మద్ కుర్షిత్ పాషా కేయూ జేఏసీ నాయకులు మంద వీరస్వామి కాకతీయ యూనివర్సిటీ పరిశోధక విద్యార్థులు మట్టెల కుమారస్వామి,మమ్మద్ పాషా యువజన కాంగ్రెస్ జిల్లా నాయకులు భీమ వినయ్ కుమార్ సౌరం రాహుల్ వర్ధన్,ఆజాద్ జూని,మహమ్మద్ ఫయాజ్ కరణ్, జూని,అల్వాల రుత్విక్, అల్వల ఋగ్వేద్ కాకతీయ యూనివర్సిటీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## తారా కళాశాలలో అతిథి అధ్యాపక పోస్టుల నియమాకానికి దరఖాస్తుల ఆహ్వానం

సాక్ష్యం న్యూస్ సదాశివపేట

సంగారెడ్డి జిల్లాతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ కళాశాల విద్య ఆదేశాలకు అనుగుణంగా 2025 బి26 సంవత్సరానికి గాను తారా ప్రభుత్వ కళాశాలలో అతిథి అధ్యాపకులుగా పనిచేయుటకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి. రమేష్ తెలిపినారు.తారా ప్రభుత్వ కళాశాలలో అతిథి




అత్యాపకులుగా పనిచేయుటకు బి. బి. ఏ. లో 3, బి .బి. ఏ. రిటైలింగ్ లో 1, బి. సి. ఏ. లో 2, కెమిస్ట్రీ లో 1 ,కామర్స్ లో 1, కంప్యూటర్ సైన్స్ మరియు అప్లికేషన్స్ లో 6, డేటా సైన్స్ లో 1, ఇంగ్లీష్ లో 4, హిస్టరీ లో 1, పొలిటికల్ సైన్స్ లో 1మరియు తెలుగు లో 2 విభాగాలలో ఖాళీలు ఉన్నాయని, వాటికి అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని తెలిపినారు. ఈ పోస్టులకు పీ.జీ. తో పాటు నెట్ /సెట్/ పీహెచ్డీ వంటి ఉన్నత విద్యార్హతలు కలిగిన వారికి ప్రాధాన్యత ఉంటుందని తెలిపినారు. అభ్యర్థులు దరఖాస్తు ఫారాలను సంబంధిత విద్యార్హతలు, బోధన అనుభవము ధృవపత్రాలతో తారా కళాశాలలో 22-7-2025 సాయంత్రము 5 గంటలలోపు సమర్పించాలని దరఖాస్తులు సమర్పించిన అభ్యర్థులకు 23 -7 -2025 తేదీన తారా ప్రభుత్వ కళాశాలలో ఉదయం 10 గంటలనుండి ఇంటర్వ్యూ మరియు డెమో కు హాజరుకావాలని తెలిపినారు. అభ్యర్థులు అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లతో పాటు ఒక జిరాక్స్ సెట్ ను తీసుకొని కళాశాలలో 22-7-2025 సాయంత్రం ఐదు గంటలలో లోపు సమర్పించాలని తెలిపినారు.

## సీమకు జగన్ చేసిందేమీ లేదు: మంత్రి డోలా

నంద్యాల,జూలై21(సాక్ష్యం): రాయలసీమకు మాజీ సీఎం జగన్ చేసిందేమీ లేదని మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి విమర్శించారు. బనకచర్ల ప్రాజెక్టుతో ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేస్తామని చెప్పారు. నంద్యాల జిల్లా కొత్తపల్లె మండలం దుద్యాలలో 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమాన్ని ఆయన వివరించారు. అన్ని ప్రాంతాల అభివృద్ధి, అన్ని వర్గాల సంక్షేమమే తమ ప్రభుత్వ ధ్యేయమన్నారు.

## డా, బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

జనగామ జిల్లా బ్యూరో. సాక్ష్యం న్యూస్: పాలకుర్తి మండలం గూడూరు గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డా. బీఆర్ అంబేద్కర్ గారి విగ్రహాన్ని స్థానిక శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి సోమవారం రోజున ఆవిష్కరించారు.





గ్రామ ప్రజలు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఈ విగ్రహా ఆవిష్కరణ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, యువత, పెద్ద సంఖ్యలో గ్రామస్థులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ. "డా. బీఆర్ అంబేద్కర్ గారు సమాజానికి దారి చూపిన మహానాయకులు. ఆయన కలలు కన్న సమాజం%-%సమానత్వంతో, న్యాయంతో కూడిన సమాజాన్ని ఏర్పాటు చేయడమే మన లక్ష్యం. విద్య, స్వీయాభివృద్ధి, సమాన హక్కుల కోసం ఆయన సాగించిన పోరాటం ప్రతి ఒక్కరికీ ప్రేరణగా నిలవాలి, అని పేర్కొన్నారు. అంతేకాదు, పేదలు, బలహీన వర్గాల అభ్యున్నతికి అంబేద్కర్ చూపిన దిశలోనే తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అడుగులు వేస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో ప్రతి వర్గానికీ సామాజిక న్యాయం లభించేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. అంబేద్కర్ గారి విగ్రహం గ్రామ యువతకు మార్గదర్శకంగా నిలవాలని, సమాజ సేవకు చైతన్యం కలిగించాల్సిన అవసరం ఉందని వారు పిలుపునిచ్చారు.

## ఆపరేషన్ సిందూర్‌పై చర్చించాలి

**మొదటిపేజీ తరువాయి..**

వారి గురించి సమాచారం కూడా లేదన్నారు. మా పార్టీ మాత్రమే కాదు, అన్ని పార్టీలు దేశాన్ని బలోపేతం చేయడానికి, సైన్యానికి ధైర్యం నింపడానికి మద్దతు ఇస్తున్నట్లు- తెలిపారు. కానీ, ఇప్పుడు అసలు పెహల్గామ్ దాడి జరిగిన దాని గురించి స్పష్టమైన సమాచారం కావాలని ఖర్గే డిమాండ్ చేశారు. ఇం-టె-లిజెన్స్ విషయంలో లోపం జరిగిందని లెఫ్టినెంట్ గవర్నర్ చెప్పారు. ఆ క్రమంలో ఆపరేషన్ సిందూర్ గురించి ప్రభుత్వం ప్రపంచానికి, భారత ప్రజలకు చెప్పింది. కానీ, ఆ తర్వాత ఏమైంది, ఏం జరిగిందో సమాచారం ఇవ్వాలని ఖర్గే కోరారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్, భారత్-పాకిస్తాన్ మధ్య శాంతి ఒప్పందం కుదిరిందని 24 సార్లు పేర్కొన్నారని ఖర్గే గుర్తు చేశారు. ట్రంప్ ఈ విషయాన్ని ఎందుకు చెబుతున్నారు? శాంతి ఒప్పందం జరిగిందా? ఒకవేళ జరిగితే, దాని వివరాలు ఏంటి? ప్రభుత్వం ఈ విషయంలో స్పష్టత ఇవ్వాలన్నారు. దేశ ప్రజలకు, పార్లమెంటుకు సమాచారం అందించడం ప్రభుత్వం బాధ్యత అని ఈ సందర్భంగా ఖర్గే గుర్తు చేశారు. ఈ దాడి వెనుక ఉన్న ఉగ్రవాదులను పట్టుకోవడంలో జాప్యం జరగడం, ఇం-టె-లిజెన్స్ వైఫల్యం గురించి ఖర్గే ఆందోళన వ్యక్తం చేశారు. మన సైన్యం ధైర్యంగా పోరాడుతోంది. కానీ, ఇటు-వంటి సంఘటనలు మన భద్రతా వ్యవస్థలోని లోపాలను బయటపెడుతున్నాయి. ప్రభుత్వం ఈ విషయంలో చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.విపక్ష నేత మల్లికార్జున్ ఖర్గే చేసిన వ్యాఖ్యలకు ప్రతిస్పందనగా ప్రభుత్వం మాట్లాడేందుకు సిద్ధంగా ఉందని, అన్ని వివరాలనూ దేశ ప్రజలకు తెలియజేస్తామని బీజేపీ నేత, రాజ్యసభలో లీడర్ ఆఫ్ ది హౌస్ జేపీ నడ్డా స్పష్టం చేశారు. అయితే ప్రభుత్వం ఈ ప్రశ్నలకు ఎలా సమాధానం ఇస్తుంది, ఏంటనేది ప్రస్తుతం రాజకీయ వర్గాల్లో ఆసక్తికరంగా మారింది. లోక్‌సభలో ప్రతిపక్ష నేతగా ఉన్న తనకు లోక్‌సభ సమావేశాల్లో మాట్లాడే అవకాశం ఇవ్వడం లేదని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. పార్లమెంట్ సమావేశాల్లో అధికార పక్షం సభ్యులు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. కేంద్ర రక్షణ మంత్రి, ప్రభుత్వం లోని ఇతర మంత్రులకు మాట్లాడడానికి అవకాశం ఇచ్చి.. తనకు మాత్రం అభిప్రాయాలను తెలియజేసే అవకాశం ఇవ్వడం లేదని మండిపడ్డారు. ప్రతిపక్ష నేతగా లోక్‌సభలో మాట్లాడే హక్కు తనకు ఉన్నప్పటికీ.. వారు ఈ విధంగా చేయడం ప్రతిపక్షాల హక్కులను కాలరాయడమే అవుతుందని ఆగ్రహం వ్యక్తంచేశారు. లోక్‌సభలో చర్చలు మొదలవగానే ప్రధాని మోదీ అక్కడినుంచి వెళ్లిపోయారన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం అన్ని విషయాల్లో తమకు అనుకూలంగా ఉండే కొత్త విధానాలను సృష్టించుకుంటోందని దుయ్యబట్టారు. పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు సోమవారం ప్రారంభమయ్యాయి. లోక్‌సభ, రాజ్యసభ సమావేశమయిన అనంతరం ఆపరేషన్ సిందూర్'తో పాటు- పలు అంశాలపై చర్చకు పట్టుబడుతూ లోక్‌సభ లో విపక్షాలు ఆందోళన చేపట్టాయి. ప్రతిపక్ష ఎంపీలు నిరసనను విరమించాలని సభాపతి పలుమార్లు విజ్ఞప్తి చేశారు. అయినప్పటికీ వారు వినిపించుకోకపోవడంతో సభను కొంతసేపు వాయిదా వేశారు. రాజ్యసభలో చర్చలు కొనసాగాయి. ఈ సందర్భంగా లోక్ సభలో తీవ్ర గందరగోళం కొనసాగింది. పహల్గాం దాడి, ఆపరేషన్ సిందూర్‌పై చర్చకు కాంగ్రెస్ పార్టీ ఎంపీలు డిమాండ్ చేశారు. అలాగే, వాయిదా తీర్మానాలపై చర్చించాలని కోరారు. దానికి స్పీకర్ ఒప్పుకోకపోవడంతో కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా విపక్షాలు లోక్ సభలో నిరసన వ్యక్తం చేశాయి. దీంతో రెండుసార్లు లోక్ సభ వాయిదా పడింది. ఈ సందర్భంగా లోక్ సభలో ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ మీడియాతో మాట్లాడుతూ.. లోక్ సభలో విపక్షాలకు కూడా మాట్లాడ టానికి అవకాశం ఉండాలి అని డిమాండ్ చేశారు. సభలో నేను రెండు విషయాలు చెప్పాలనుకున్నాను.. రక్షణ మంత్రి, ఇతరులు మాట్లాడతారు.. కానీ, విపక్ష నేతగా నాకు అవకాశం ఇవ్వలేదని మండిపడ్డారు. మరోవైపు, వయనాడ్ కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ మాట్లాడుతూ.. ఆపరేషన్ సిందూర్‌పై చర్చకు సిద్ధమా అని సవాల్ చేసారు. కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ సిందూర్ పై చర్చకు సిద్ధంగా ఉంటే, సభలో మాట్లాడటానికి మాకెందుకు అవకాశం ఇవ్వలేదు అని ప్రశ్నించింది. విపక్ష నేతగా రాహుల్‌కు అవకాశం ఇచ్చి ఉండాల్సింది అని పేర్కొన్నారు. చర్చ జరపడానికి సిద్ధంగా ఉంటే విపక్షాల గొంతు ఎందుకు నొక్కుతున్నారని ప్రియాంక గాంధీ అడిగారు.

# రేషన్ కార్డులు నిరుపేద కుటుంబాలకు సంజీవని లాంటిది

## రేషన్ కార్డుల పంపిణీలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్ ) : రేషన్ కార్డులు నిరుపేద కుటుంబాలకు సంజీవని లాంటిదని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలో నూతనంగా 2469 మంది లబ్ధిదారులకు ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మంజూరు చేసిన కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో నగర మేయర్ గుండు సుధారాణి తో కలిసి ముఖ్య అతిథులుగా పాల్గొని ఎమ్మెల్యే నాయిని లబ్ధిదారులకు రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టే ప్రతి పథకం అట్టడుగు వర్గాలకు అందేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. గతంలో ప్రవేశ పెట్టిన పథకాలు ఆరోగ్య శ్రీ,104,108,రేషన్ కార్డుల పంపిణీ,ఇందిరమ్మ ఇళ్లు వంటివి పేదలకు బాసటగా నిలిచాయని నేడు 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, ఉచిత బస్సు ప్రయాణం, కొత్త రేషన్ కార్డుల మంజూరు,రుణమాఫీ వంటి పథకాలు ప్రజలకు అందుబాటులో ఉన్నాయని అన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో రాని ఆలోచన విధానం ఈ రోజు సన్నబియ్యం పథకం ద్వారా ప్రతి ఇంటికి సన్నబియ్యం సరఫరా అవుతుందని చెప్పారు. ప్రభుత్వంపై ఉన్న భారాన్ని తగ్గించేందుకు ప్రత్యామ్నాయం చేస్తూనే అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళు_న్నదని అన్నారు. ఆరు గ్యారెంటీలను దశల వారీగా అమలు చేస్తున్న కూడా ప్రతిపక్ష పార్టీ నేతలు అభివృద్ధి జరగటం లేదనడం సిగ్గుచేటు అని మండిపడ్డారు. పేదేళ్లలో ఒక్కరికి రేషన్ కార్డు ఇవ్వని అసమర్థులు నేడు ప్రజా ప్రభుత్వంలో కొత్త రేషన్ కార్డులను అర్హులకు అందజేస్తుంటే జీర్ణించుకోలేక విమర్శిస్తున్నారని అన్నారు. శవాల మీద పేలాలు పెట్టి రాజకీయం చేస్తున్న పార్టీలకు మా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చెంపపెట్టులా ఉంటాయని దుయ్యబట్టారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో కోచ్ ఫ్యాక్టరీని ఏర్పాటు సంపాదించిన భూమిని కేటాయించినట్లు గుర్తు చేశారు. మీ హయాంలో పథకం



అమలు జరగాలంటే కార్యకర్తలు, ఎమ్మెల్యే బంధువులకు తప్ప మరొకరికి ఇచ్చిన దాఖలాలు లేవని అన్నారు. ప్రజలు నమ్మకంతో మాకిచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సమిష్టి కృషితో జిల్లాను అన్ని రంగాల్లో అగ్రగామిగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. రానున్న రోజుల్లో అంతర్జాతీయ ప్రమాణాలతో క్రికెట్ స్టేడియం, క్రీడా పాఠశాల ఏర్పాటుకు ముఖ్యమంత్రి గారు ఆమోదం తెలిపారని అన్నారు. చిత్తశుద్ధితో పని చేయాలని నిత్యం ప్రజల తరఫున పోరాటం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజల సహాయ సహకారాలు ఉంటే మరింత అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే నాయిని తెలిపారు. పుట్టిన రోజు అయినప్పటికీ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం రద్దు చేయడం సభబు కాదని కార్యక్రమాన్ని సాగించామని తెలిపారు. ఈ కార్యక్రమాంలో స్థానిక ప్రజా ప్రతినిధులు పార్టీ నాయకులు అధికారులు పాల్గొన్నారు.

## పేదలకు పెంచాల్సిన భూములను కార్పొరేట్ సంస్థలకు అప్పగించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రలు చేస్తోంది

సాక్ష్యం న్యూస్, సదాశివపేట: సంగారెడ్డి జిల్లా సదాశివపేట పేదలు సాగు చేసుకుంటున్న భూములను కార్పొరేట్ శక్తులకు అప్పగించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం భూములను సేకరించడం సమంజసం కాదని కొండాపూర్ మండలంలోని తోగార్పల్లి మహ్మదాపూర్ మునిదేవుని పల్లి గ్రామాలలోని సర్వే నెంబర్418 44 ఎకరాలు ,సర్వే నెంబర్ 22, 311 ఎకరాలు, సర్వే నెంబర్ 92 293ఎకరాలు సదాశివపేట మండలంలోని ఆరూర్ లో అసైన్డ్ భూములను గత 50 సంవత్సరాలుగా ఆ గ్రామంలోని ఎస్సీ ఎస్టీ పేద ప్రజలు సాగు చేసుకుంటున్నారని సిపిఐ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు సి. హె చ్. దశరథ్ అన్నారు . సోమవారం సదాశివపేటలో నీ సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశం లో సిపిఐ జిల్లా కార్యదర్శి




విష్ణువర్ధన్ రెడ్డి తో కలిసి రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు సి. హెచ్ దశరథ్ మాట్లాడుతూ రైతులకు ఆ భూములపై యాజమాన్య హక్కులు కూడా ఉన్నాయి స్వయానా ప్రభుత్వాలే పాస్ బుక్కు లను కూడా ఇష్యూ చేశాయి. కానీ ఇప్పుడు ప్రజా పాలనా గొప్పలు చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం కన్ను పడింది. పేద ప్రజల సంక్షేమాన్ని ఓర్చుకోలేక తొగర్పల్లి , మందాపూర్, మునిదేవుని పల్లి గ్రామాల్లోని సుమారు 200 మంది రైతుల నుంచి 648 ఎకరాల భూమిని ప్రభుత్వం పెట్టుబడిదారులకు చౌకగా అప్పనంగా అమ్మి కట్ట బెడుతోంది. తొగర్ పల్లిలో అయితే గత 15 సంవత్సరాల క్రితమే ఈ భూమిని ఇళ్ల స్థలాల పేర తీసుకొని ఇప్పటివరకు ఒక్కరికి కూడా ఇంటి జాగా ఇవ్వలేదు ఇల్లు నిర్మించి కూడా ఇవ్వలేదు ఇది కూడా గతంలోని కాంగ్రెస్ ప్రభుత్వమే చేసింది.దీని ద్వారా స్థానికఎస్సీ బీసీ పేద రైతాంగం నష్టపోతుంది అంతేకాకుండా దేశంలో రెండు శాతం భూమి కలిగిన దళితుల జీవనాధారమైన అసైన్డ్ భూములను లాక్కోవడమే ప్రజా పాలన అని అనాలా లేదంటే పెట్టుబడిదారులకు వత్తాసు పలికే పెట్టుబడి దారుల కాంగ్రెస్ పాలన అనాలా అన్నట్టుగా కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వం తీరు ఉందని వెంటనే సిఎం స్పందించి భూములను రైతులకే ఇవ్వాలి లేకుంటే పెద్ద ఎత్తున ఎస్సీ బీసీ పేద రైతులను సమీకరించి పోరాటాలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బికే బికేఎంయు జిల్లా కార్యదర్శి ఇన్సాఫ్ జిల్లా కార్యదర్శి బికేఎంయు జిల్లా కార్యదర్శి జిల్లా కార్యదర్శి షఫీ , లింగం తదితరులు పాల్గొన్నారు.

# విజయోత్సవ వేళ పార్లమెంట్ సమావేశాలు



**మొదటిపేజీ తరువాయి..**

ఆయన అన్నారు. బాంబులు, తుపాకుల ముందు భారత రాజ్యాంగం విజయం సాధిస్తోందని ఆయన ఉద్ఘాటించారు. దేశ భద్రత, సైనిక శక్తి, ఆర్థిక వ్యవస్థ, సైన్స్ అండ్ టెక్నాలజీ, వ్యవసాయ రంగంలో జరుగుతున్న అభివృద్ధిని గురించి ఆయన మాట్లాడారు. పార్లమెట్ సమావేశాలను పురస్కరించుకుని ఆయన పార్లమెంట్ ముందు మీడియాతో మాట్లాడారు. వర్షాకాలం సమావేశాలకు మీ అందరికీ స్వాగతం అని ప్రధాన మంత్రి మోదీ అన్నారు. ఈ సమావేశం దేశానికి గర్వకారణమైన విజయోత్సవంగా ఆయన అభివర్ణించారు. మోదీ తన ప్రసంగంలో దేశం ఎదుర్కొంటున్న హింసాత్మక ఘటనల గురించి మాట్లాడారు. ప్రధాని మోదీ భారత సైనిక శక్తి గురించి మాట్లాడుతూ, దేశం సైనిక రంగంలో గొప్ప పురోగతి




సాధిస్తోందని తెలిపారు. సైనిక రంగంలో పరిశోధన, తయారీ, మేక్ ఇన్ ఇండియా ఆయుధాల ఉత్పత్తి బలపడుతోందన్నారు. ఇది యువతకు కొత్త ఉపాధి అవకాశాలను సృష్టిస్తోందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ఆపరేషన్ సిందూర్‌లో భారత సైన్యం 100 శాతం లక్ష్యాలను సాధించిందని, కేవలం 22 నిమిషాల్లోనే శత్రువుల ఇళ్లలోకి వెళ్లి వారి స్థావరాలను నాశనం చేసిందని పేర్కొన్నారు. ఈ విజయం దేశానికి గర్వకారణమని మోదీ అన్నారు. సైన్స్, టెక్నాలజీ రంగంలో భారతదేశం సాధిస్తున్న విజయాల గురించి మోదీ మాట్లాడారు. ఈ రంగంలో దేశం కొత్త ఉత్సాహంతో ముందుకు సాగుతోందని, అంతరిక్ష రంగంలో భారత్ కొత్త శిఖరాలను అధిరోహిస్తోందని ఆయన తెలిపారు. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో భారత త్రివర్ణ పతాకం ఎగిరిన సందర్భాన్ని ఆయన ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఈ క్షణం దేశ ప్రజలందరికీ గర్వకారణమని, పార్లమెంట్ లోక్‌సభ, రాజ్యసభ రెండూ ఒకే సమయంలో ఈ విజయాన్ని కొనియాడాయని మోదీ అన్నారు. ఈ విజయాలు భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలకు ప్రేరణగా నిలుస్తాయని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. దేశంలో వాతావరణం చాలా బాగా అభివృద్ధి చెందుతోందన్నారు. వ్యవసాయ రంగంలో అభివృద్ధిని కూడా ప్రస్తావించారు. ఈ ఏడాది వర్షాకాలం వ్యవసాయానికి అనుకూలంగా ఉందని, నీటి నిల్వలు గత దశాబ్దంతో పోలిస్తే దాదాపు మూడు రెట్లు-పెరిగాయని తెలిపారు. ఇది రైతుల ఆర్థిక వ్యవస్థ, గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటు-ందని ఆయన చెప్పారు. ఈ అభివృద్ధి దేశ ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతం చేస్తుందని మోదీ విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ వర్షాకాల సమావేశాన్ని ప్రధాని మోదీ జాతీయ గర్వంతో నిండిన విజయోత్సవ సమావేశంగా అభివర్ణించారు. ఈ వర్షాకాల సమావేశాలు ఫలప్రదం కావాలని ఆకాక్షించారు. ఈ సందర్భంగా భారత వ్యోమగామి శుభాంశు శుక్లా రోదసి యాత్ర, 'ఆపరేషన్ సిందూర్ ' గురించి ప్రధాని ప్రస్తావించారు. ఆపరేషన్ సిందూర్‌లో మన దేశ సైనికుల సత్తా చూశాం. అందులో వందశాతం లక్ష్యాలను సాధించాం. కచ్చితమైన లక్ష్యంతో కేవలం 22 నిమిషాల్లోనే ఉగ్రవాద శిబిరాలను ధ్వంసం చేశాం. ఈ ఆపరేషన్‌తో మేడిన్ ఇండియా సైనిక సామర్థ్యం, గొప్పతనం ఏంటో ప్రపంచం చూసింది. ఈ మధ్య కాలంలో నేను ఎవరిని కలిసినా మేడిన్ ఇండియా ఆయుధాల గురించే మాట్లాడు తున్నారు. మన ఆయుధాలపై ప్రపంచవ్యాప్తంగా ఆసక్తి పెరుగుతోంది దేశ ప్రగతి కోసం అందరూ కలిసి నడవాల్సిన సమయమిది. ఉగ్రవాదం, నక్సలిజాన్ని తుదముట్టించేందుకు చర్యలు తీసుకుంటున్నాం. మావోయిస్టు ప్రభావిత జిల్లాల్లో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని మోదీ వెల్లడించారు. ఆపరేషన్ సిందూర్‌పై మన ఎంపీలు ప్రపంచవ్యాప్తంగా పలు దేశాల్లో పర్యటించి వివరించారని ప్రధాని గుర్తు చేశారు. పాక్ దుష్ట చర్యలను అంతర్జాతీయ సమాజం ముందు ఎండగట్టారని అన్నారు. తుపాకులు, బాంబుల ముందు మన రాజ్యాంగం బలంగా నిలబడిందని తెలిపారు. ఈ పార్లమెంట్ సమావేశాల్లో ఆపరేషన్ సిందూర్ విజయాన్ని వేడుక చేసుకోవాలన్నారు. దేశ ప్రయోజనాలకు సంబంధించిన విషయాల్లో ఐక్యత చాలా అవసరమని.. ఎంపీలు, రాజకీయ పార్టీలకు పిలుపునిచ్చారు. ఈ పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు దేశానికి చాలా గర్వకారణంగా నిలవబోతున్నాయి. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో మన మువ్వన్నెల జెండా ఎగరడం దేశ ప్రజలందరికీ గర్వకారణం. అంతరిక్ష యాత్రలో ఇదో ప్రేరణ. ఎంతోమందికి స్ఫూర్తిగా నిలుస్తుందని మోదీ ప్రశంసించారు. దేశవ్యాప్తంగా వర్షాలు బాగా కురుస్తున్నాయని, ఇది రైతులకు లాభదాయకమని ప్రధాని ఆనందం వ్యక్తం చేశారు. రైతుల జీవితాలు, ఆర్థిక వ్యవస్థ వర్షాలపై ఆధార పడ్డాయని తెలిపారు. ఈసారి పడిన వర్షాలు వ్యవసాయానికి ఊతమిస్తాయి. రైతుల జీవితాలు, ఆర్థిక వ్యవస్థ వర్షాలపై ఆధారపడి ఉన్నాయి. ఈ వర్షాకాల సమావేశాలు ఫలప్రదం కావాలని కోరుకుంటున్నానని అన్నారు. అంతరిక్షంలో కొత్త చరిత్ర సృష్టించామని.. ఐఎస్ఎస్ లో మువ్వన్నెల జెండా ఎగరడం దేశ ప్రజలకు గర్వకారణం అని అన్నారు. భారత సైనిక పాటవాలను ప్రపంచ దేశాలు ప్రత్యక్షంగా చూసాయి. పహల్గాం ఊచకోతను చూసి ప్రపంచ దేశాలు నివ్వెరపోయాయని, పాక్ నిజస్వరూపాన్ని ఎంపీల బృందం ప్రపంచ దేశాలకు వివరించిందన్నారు. పార్టీలకు అతీతంగా పలు పార్టీలు, పలు రాష్ట్రాల ప్రతినిధులు దేశహితం కోసం పని చేశారు.. వివిధ దేశాల్లో పర్యటించి పాక్ ఉగ్రవాదంపై ఎంపీలు ప్రచారం చేసారని, ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో భారత్ ది మూడో స్థానమని అన్నారు. 25 కోట్ల మందిని దారిద్య రేఖ నుంచి బయటకు తీసుకొచ్చామని మోడీ వ్యాఖ్యానించారు. పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు సోమవారం ప్రారంభమయ్యాయి. ఉదయం 11 గంటలకు లోక్‌సభ, రాజ్యసభ సమావేశమయ్యాయి. తొలుత పహల్గాం ఉగ్రదాడి, ఎయిరిండియా విమాన ప్రమాద మృతులకు ఉభయ సభలు నివాళు లర్పించాయి. రాజ్యసభలో కొత్తగా ఎంపికైన నలుగురు ఎంపీలు ప్రమాణస్వీకారం చేశారు. అటు-లోక్‌సభలో విపక్షాలు నిరసనకు దిగాయి. ఆపరేషన్ సిందూర్'తో పాటు పలు అంశాలపై చర్చకు పట్టుబడుతూ లోక్‌సభలో విపక్షాలు ఆందోళన చేపట్టాయి. తామిచ్చిన వాయిదా తీర్మానాలపై చర్చించాలని పట్టుబట్టాయి. అయితే ప్రశ్నోత్తరాలు కొనసాగుతున్నాయి, మీరు చర్చక్రమంలో వస్తే సమాధానం ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పీకర్ ప్రకటించారు. పోడియంలోకి రావడం, నిలబడి నినాదాలు చేయడం తగదని అన్నారు. వారి నినాదాల నడుమ స్పీకర్ ఓం బిర్లా ప్రశ్నోత్తరాలను చేపట్టారు. ప్రతిపక్ష ఎంపీలు నిరసన విరమించాలని సభాపతి పలుమార్లు విజ్ఞప్తి చేశారు. అయినప్పటికీ వారు వినిపించుకోకపోవడంతో సభను మధ్యాహ్నం 12 గంటల వరకు వాయిదా వేశారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత పార్లమెంటు సమావేశాలు జరగడం ఇదే తొలిసారి. ఆగస్టు 21 వరకు 21 రోజుల పాటు జరగనున్నాయి. ఈ సమావేశాల్లో ఆపరేషన్ సిందూర్ సహా అనేక అంశాలపై ప్రశ్నల్ని సంధించడానికి విపక్షాలు మూకుమ్మడిగా సిద్ధమయ్యాయి. తాము లేవనెత్తే అంశాలపై ప్రధాని స్పందించాల్సిందేనని డిమాండ్ చేస్తున్నాయి. అయితే, పార్లమెంటు- నియమాలు, సంప్రదాయాలకు అనుగుణంగా 'ఆపరేషన్ సిందూర్' సహా అన్ని అంశాలు చర్చించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు ఇప్పటికే స్పష్టం చేశారు. పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు తొలిరోజే వాడీవేడిగా జరిగాయి. పెహల్గామ్ దాడి, ఆపరేషన్ సిందూర్, ఎయిర్ ఇండియా ప్రమాదాలపై ప్రధాని మోడీ స్పందించాలని ప్రతిపక్ష సభ్యులు నినాదాలతో హోరెత్తించారు. సభ మొదలైన కాసేపటికే ఆపరేషన్ సింధూర్‌పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ జోక్యంపై నరేంద్ర మోడీ సమాధానం చెప్పాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేశాయి. అయితే ఈ విషయంపై తర్వాత చర్చల్లో అనుమతిస్తానంటూ స్పీకర్ ఓం బిర్లా చెప్పినా.. ప్రతిక్ష ఎంపీలు ప్రధాని మోడీ వివరణ ఇవ్వాల్సిందేనని పట్టుబట్టారు. దాంతో ప్రతిపక్ష సభ్యుల నిరసనల మధ్యే.. సభ ప్రారంభమైన 20 నిమిషాలకే మధ్యాహ్నం వాయిదాపడింది. తిరిగి ప్రారంభమైన మళ్లీ 2 గంటలకు.. ఆ తర్వాత 4 గంటలకు వాయిదాపడింది. ఈ అంశాలపై ప్రతిపక్షాలు పట్టువీడకపోవడంతో స్పీకర్ ఓంబిర్లా సభను నేటికి వాయిదా వేశారు.

# రాష్ట్రంలో గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తికి అనుకూల పరిస్థితులు

**దేశంలోనే అతిపెద్ద ఎకో సిస్టంను నెలకొల్పడమే ఉద్దేశ్యం**

**ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక వ్యాఖ్యలు**

**గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీ- అమరావతి డిక్లరేషన్**

**కార్యాచరణ ప్రకటిస్తూ డిక్లరేషన్ రూపకల్పన**

**క్యాంపు కార్యాలయంలో సిఎం చంద్రబాబు విడుదల**

అమరావతి,జూలై21(సాక్ష్యం): గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీ- అమరావతి డిక్లరేషన్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు విడుదల చేశారు. ఉండవల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో చీఫ్ సెక్రటరీ విజయానంద్, నెడ్ క్యాప్ ఎండీ కమలాకర్ బాబు సమక్షంలో ఈ కార్యక్రమం జరిగింది. 2030 నాటికి ఏపీని గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీగా మార్చేందుకు అవసరమైన కార్యాచరణ ప్రకటిస్తూ డిక్లరేషన్‌ను రూపొందించారు. ఇటీవల అమరావతిలో గ్రీన్ హైడ్రోజన్‌పై రెండు రోజుల పాటు- జరిగిన సమ్మిట్‌లో గ్రీన్ హైడ్రోజన్ కంపెనీల సీఈఓలు, సీఓఓలు, ఎండీలు, ఇండస్ట్రీ రంగ నిపుణులు పాల్గొన్నారు. రెండు రోజుల పాటు- జరిగిన సమ్మిట్‌లో చర్చించిన అంశాల ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం డిక్లరేషన్ ప్రకటించింది. రాష్ట్రంలో గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తికి అనుకూల పరిస్థితులు కల్పించాలన్నది ప్రభుత్వ లక్ష్యమని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తికి దేశంలోనే అతిపెద్ద ఎకో సిస్టంను రాష్ట్రంలో నెలకొల్పటమే ఈ డిక్లరేషన్ ఉద్దేశమన్నారు. ఇటీవల అమరావతిలో జరిగిన రెండు రోజుల గ్రీన్ హైడ్రోజన్ సమ్మిట్‌లో చర్చించిన అంశాల ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ డిక్లరేషన్ ప్రకటించింది. అమరావతిలో జరిగిన సమ్మిట్‌లో 600 మంది ప్రతినిధులు, ఇండస్ట్రీ రంగ నిపుణులు పాల్గొన్నారు. 7 సెషన్స్‌గా జరిగిన ఈ సమ్మిట్‌లో గ్రీన్ హైడ్రోజన్ కంపెనీల సీఈఓలు, సీఓఓలు, ఎండిలు పాల్గొన్నారు. గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తికి సంబంధించి ప్రయోగాలు, సాంకేతికత, పెట్టు-బడులపై చర్చలు సాగాయి. భారత్‌లో స్వచ్ఛమైన ఇంధనాల ఉత్పత్తి, గ్రీన్ హైడ్రోజన్ మాన్యుఫ్యాక్చరింగ్‌కు విధివిధానాలు రూపొందించేలా ఈ డిక్లరేషన్ ప్రకటించారు. రాష్ట్రంలో గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తికి అనుకూల పరిస్థితులు కల్పించాలని కూటమి ప్రభుత్వం లక్ష్యం చేసుకుంది.



గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తికి దేశంలోనే అతిపెద్ద ఎకో సిస్టంను రాష్ట్రంలో నెలకొల్పటమే డిక్లరేషన్ ముఖ్య ఉద్దేశ్యం. 2027 నాటికి 2 గిగావాట్లు-, 2029కి 5 గిగావాట్ల ఎలక్ట్రోలైజర్ల తయారీ లక్ష్యంగా చేసుకున్నారు. 2029 నాటికి ఏడాదికి 1.5 మిలియన్ మెట్రిక్ టన్నుల గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి చేయాలని, కిలో హైడ్రోజన్ గ్యాస్ రూ. 460 నుంచి రూ.160కి తగ్గించేలా కార్యాచరణ రూపొందించారు.

2029 నాటికి 25 గిగావాట్ల రెన్యువబుల్ ఎనర్జీ పంపిణీకి ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఏర్పాటు- చేయాలని ప్రణాళిక చేశారు. గ్రీన్ హైడ్రోజన్ రంగంలో పరిశోధనల కోసం ప్రభుత్వం రూ. 500 కోట్ల నిధులు వెచ్చించనున్నట్లు- సీఎం చంద్రబాబు ప్రకటించారు. అలాగే ఈ రంగంలో ముందడుగు వేసే 50 స్టార్టప్‌లకు ప్రోత్సాహం కల్పించనున్నట్లు- డిక్లరేషన్‌లో పేర్కొన్నారు. ఈ డిక్లరేషన్ ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గ్లోబల్ గ్రీన్ ఎనర్జీ మ్యాప్‌పై ప్రత్యేక గుర్తింపు పొందే అవకాశముందని పరిశ్రమ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. ఇది దేశవ్యాప్తంగా గ్రీన్ హైడ్రోజన్ మాన్యుఫ్యాక్చరింగ్‌కు దారితీసే మోడల్ స్టేట్‌గా ఏపీని నిలిపేందుకు బలమైన అడుగు అని విశ్లేషకులు భావిస్తున్నారు.

# ల్యాండ్ పూలింగ్‌పై వచ్చే కేబినెట్‌లో చర్చిస్తాం

## శరవేగంగా అమరావతి టవర్ల నిర్మాణం

## అమరావతి ప్రాంతంలో పర్యటించిన మంత్రి నారాయణ

అమరావతి,జూలై21(సాక్ష్యం): రెండో విడత ల్యాండ్ పూలింగ్‌పై ఎవరూ అభ్యంతరం చెప్పలేదని.. ల్యాండ్ పూలింగ్‌పై వచ్చే కేబినెట్‌లో చర్చిస్తామని ఆంధ్రప్రదేశ్ పురపాలకశాఖ మంత్రి నారాయణ వ్యాఖ్యానించారు. సబ్ కమిటీలో మాట్లాడిన తర్వాత ల్యాండ్ పూలింగ్‌పై ముందుకెళ్తామని చెప్పుకొచ్చారు. అమరావతి క్యాపిటల్ సిటీలో లీగల్, టెక్నికల్ సమస్యలు అన్ని పరిష్కరించామని తెలిపారు. సోమవారం, అమరావతిలో మంత్రి నారాయణ పర్యటించారు. రాజధానిలో జరుగుతున్న పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. అనంతరం మీడియాతో మంత్రి నారాయణ మాట్లాడారు. 360 కిలోమీటర్ల ట్రంక్ రోడ్లకు టెండర్లు పిలిచామని పేర్కొన్నారు. ఎమ్మెల్యే, మంత్రుల బంగ్లాలు పరిశీలించామని మంత్రి నారాయణ చెప్పారు. ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు 12 టవర్లు కేటాయించామని, మొత్తం 288 అపార్టుమెంట్లు అమరావతిలో ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. ఆలిండియా సర్వీస్ అధికారులకు ఆరు టవర్ల నిర్మాణం జరుగుతోందని తెలిపారు. గ్రౌండ్ ఫ్లోర్ దాదాపు పూర్తయిందని, నాన్ గెజిటెడ్ అధికారుల టవర్ల నిర్మాణం కూడా దాదాపు పూర్తయిందని వెల్లడించారు. హ్యాపీనెస్ట్‌లో ఆరు టవర్లు ఏర్పాటు- అవుతున్నాయని వివరించారు. వచ్చే మార్చ్ 31వ తేదీ లోపు ఆయా నిర్మాణాలు పూర్తి కావాలని అధికారులని ఆదేశించారు మంత్రి నారాయణ. ఆలిండియా సర్వీసు అధికారుల టవర్లు ఈ ఏడాది డిసెంబర్‌లోగా పూర్తి అవుతాయని, ఐకానిక్ టవర్ డిజైన్‌లు కూడా దాదాపు పూర్తి అయ్యాయని చెప్పుకొచ్చారు. నార్మన్ ఫోస్టర్ బృందం అమరావతికి వస్తారని.. వారితో ఐకానిక్ టవర్ డిజైన్లపై చర్చిస్తామని తెలిపారు. 75 కంపెనీలకు భూ కేటాయింపు జరిగిందని, డిసెంబర్ చివరిలోగా అన్ని పనులని పూర్తి చేసి ప్రారంభిస్తామని చెప్పారు. గత జగన్ ప్రభుత్వం రైతులు, కాంట్రాక్టర్లను ఇబ్బంది పెట్టిందని మంత్రి నారాయణ విమర్శించారు. అమరావతి రాజధాని అభివృద్ధి పనులపై మంత్రి నారాయణ తాజా సమీక్ష నిర్వహించి కీలక ప్రకటనలు చేశారు. నగర నిర్మాణంలో భాగంగా ఇప్పటికే అనేక నిర్మాణ పనులు వేగంగా సాగుతున్నట్లు- తెలిపారు. ముఖ్యంగా ఎమ్మెల్యేలు, మంత్రుల నివాసాలతో పాటు- అధికారుల నివాసాల నిర్మాణంపై స్పష్టత ఇచ్చారు. ఇందులో భాగంగా.. రాజధాని ప్రాజెక్టులో కీలకమైన ట్రంక్ రోడ్ల అభివృద్ధికి ప్రభుత్వం ముందడుగు వేసింది. మొత్తం 360 కిలోమీటర్ల రహదారులకు టెండర్లు పిలవడం జరిగిందని మంత్రి వెల్లడించారు.

అలాగే ఎమ్మెల్యేలు, మంత్రుల బంగళాలను పరిశీలించినట్లు- నారాయణ తెలిపారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు 12 టవర్లు, మొత్తం 288 అపార్టుమెంట్లు- నిర్మిస్తున్నామని వెల్లడించారు. ఆలిండియా సర్వీసు అధికారుల కోసం నిర్మిస్తున్న టవర్లను ఈ ఏడాది డిసెంబర్ నెలాఖరులోగా పూర్తిచేసేలా ప్రణాళిక రూపొందించామని మంత్రి వెల్లడించారు. అలాగే ఐకానిక్ టవర్ డిజైన్‌లు పూర్తయ్యాయి. గత ప్రభుత్వ హయాంలో రైతులు, కాంట్రాక్టర్లు ఇబ్బందులు పడ్డారని మంత్రి విమర్శించారు. రెండో విడత ల్యాండ్ పూలింగ్‌పై ఎలాంటి అభ్యంతరాలు రావడం లేదని పేర్కొన్నారు. ఇక సబ్‌కమిటీ చర్చల అనంతరం క్యాబినెట్‌లో ల్యాండ్ పూలింగ్ అంశాన్ని తీసుకువస్తామని తెలిపారు.



# ఎపిలో నాలుగు రోజులపాటు భారీ వర్షాలు

## హెచ్చరించిన వాతావరణ శాఖ

## వర్షాలతో రైతుల్లో చిగురించిన ఆశలు

విశాఖపట్నం,జూలై21(సాక్ష్యం): ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా రాబోయే నాలుగు రోజులపాటు- పలు జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనంతోపాటు ద్రోణి ప్రభావం కొనసాగుతోందని, దీని వల్ల భారీ వానలు పడే అవకాశం ఉందని విశాఖ వాతావరణ కేంద్రం అధికారులు వెల్లడించారు. ఆదివారం వరకూ ఉన్న ఉపరితల ఆవర్తనం దక్షిణ ఒడిశా పరిసర ప్రాంతాల్లో సముద్ర మట్టానికి 5.8 కిలోమీటర్ల ఎత్తులో విస్తరించి నైరుతి దిశగా ప్రయాణిస్తోందని వెల్లడించారు. కర్ణాటక నుంచి దక్షిణ ఆంధ్రప్రదేశ్ వరకూ ద్రోణి ప్రభావం కొనసాగుతోందని చెప్పుకొచ్చారు. ఏపీలోని కొన్ని జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలు పడే అవకాశం ఉందని పేర్కొన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అలాగే జులై 24వ తేదీన ఉత్తర బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని తెలిపారు. గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు, జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావణ శాఖ అధికారులు వెల్లడించారు. అలాగే కాకినాడ, ఈస్ట్ గోదావరి, కోనసీమ, వెస్ట్ గోదావరి, ఏలూరు, కృష్ణా, అల్లూరి, ఎన్టీఆర్, కృష్ణా జిల్లాల్లోనూ వానలు పడతాయని చెప్పారు. దక్షిణ కోస్తా తీరం వెంబడి బలమైన గాలులు ఉంటాయని.. మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరించారు. ఇదిలావుంటే రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు కురుస్తుండటంతో ఖరీఫ్ పంటలు ఊపిరి పోసుకుంటున్నాయి. నైరుతి రుతుపవనాలు వచ్చాక.. జూన్‌లో తొలకరి వర్షాలకు చాలా మంది రైతులు విత్తనాలు నాటారు. ఇప్పటి వరకు 10లక్షల హెక్టార్లలో వివిధ పంటలు సాగులోకి వచ్చాయి. కానీ మొన్నటి దాకా రుతుపవనాలు మందగించడంతో మెట్ట పంటలకు నీటి తడులు అందక పైర్లు ఎండుముఖం పట్టి రైతులు సతమతమవుతున్నారు. ఈ తరుణంలో ఉపరితల ద్రోణి, ఆవర్తనాల ప్రభావంతో రుతుపవనాల్లో కదలిక వచ్చి.. గత నాలుగైదు రోజులుగా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు, అక్కడక్కడ భారీవర్షాలు పడుతున్నాయి. దీంతో పైర్లన్నీ జీవం పోసుకునేందుకు అవకాశం ఏర్పడింది. ముఖ్యంగా పత్తి, వేరుశనగ, కంది, మినుము, పెసర, చిరుధాన్యాల పంటలకు ఈ వర్షాలు మేలు చేస్తాయని రైతులు చెప్తున్నారు. చాలా రోజుల తర్వాత వర్షాలు పడటంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ సీజన్‌లో సాగు చేయాల్సిన మిగిలిన విస్తీర్ణంలో పంటలు వేసేందుకు రైతులు సిద్ధమవుతున్నారు. ఎగువ రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురిసి, రాష్ట్రంలోని జలాశయాలకు నీరు చేరడంతో కృష్ణా, గోదావరి డెల్టాలోని ఆయకట్టుకు ఇరిగేషన్‌శాఖ కాలువల ద్వారా నీరు విడుదల చేసింది. దీంతో వరి సాగు ముమ్మరంగా జరుగుతోంది.



## స్మార్ట్ మీటర్ల బిగింపు దుష్ప్రచారం: గొట్టిపాటి

ఒంగోలు,జూలై21(సాక్ష్యం): వైకాపా హయాంలో నాసిరకం మద్యం తయారు చేసి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడిన అందరికీ శిక్ష పడుతుందని మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. మద్యం కుంభకోణం కేసులో చట్టం తన పని తాను చేస్తోందని చెప్పారు. వ్యవసాయ మోటార్లకు స్మార్ట్ మీటర్లు బిగించడం లేదని మంత్రి స్పష్టం చేశారు. రైతుల వ్యవసాయ మోటార్లకు స్మార్ట్ మీటర్లు బిగించబోమని గతంలో చెప్పాం. వ్యవసాయ మోటార్లకు స్మార్ట్ మీటర్లు బిగించడం లేదు. ఎక్కువ విద్యుత్ బిల్లులు వస్తున్నాయని వైకాపా నేతలు దుష్ప్రచారం చేస్తున్నారు. వైకాపా హయాంలో 9 సార్లు విద్యుత్ బిల్లులు పెంచారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా 'తల్లికి వందనం' ద్వారా రూ.10వేల కోట్లు- అందజేశాం.



# స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా పోరాటం

**ఆగస్ట్ 5న రాష్ట్ర వ్యాప్త నిరసనలు**

**సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాబురావు**

గుంటూరు,జూలై21(సాక్ష్యం): స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా ఆగస్ట్ 5న రాష్ట్ర వ్యాప్త నిరసనలు చేపడు తున్నామని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్.బాబురావు ప్రకటించారు. సోమవారం గుంటూరు సిపిఎం జిల్లా కార్యాలయంలో జరిగిన పత్రికా విలేకరుల సమావేశంలో బాబూరావు మాట్లాడుతూ స్మార్ట్ మీటర్ల వల్ల విద్యుత్ వినియోగదారులు లబో దిబో అంటుంటే, వీటివల్ల పారదర్శకత ఏర్పడుతుందని ప్రభుత్వం అధికారులతో అసత్య ప్రకటనలు చేయిస్తుందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్ బాబురావు మండిపడ్డారు. ధైర్యం ఉంటే ముఖ్యమంత్రి మంత్రులు అవి కరెక్టే అని చెప్పాలని డిమాండ్ చేశారు. స్మార్ట్ మీటర్లు ఏర్పాటు- వల్ల రాష్ట్రంలో అనేక ప్రాంతాల్లో చిరు వ్యాపారులకు రెండు మూడు రెట్లు- విద్యుత్ బిల్లులు పెరిగాయని, వినియోగదారులు విద్యుత్ శాఖ అధికారులను అడుగుతుంటే మాకు సంబంధం లేదని... అవి ఆదా నీ స్మార్ట్ మీటర్లని చెబుతున్నారని తెలిపారు. ప్రతిపక్షంలో ఉండగా స్మార్ట్ మీటర్లను పగలగొట్టాలని నారా లోకేష్ పిలుపునివ్వటం, టిడిపి మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి హైకోర్టులో పిల్ వేయడం వాస్తవాలు కావా? అని ప్రశ్నించారు. నాడు తప్పు అయ్యింది అధికారంలోకి రాగానే ఒప్పు ఎలా అయిందని ప్రశ్నించారు. ఈ ప్రశ్నలకు ప్రభుత్వం సమాధానం చెప్పాలన్నారు. పాత మీటర్లకు...స్మార్ట్ మీటర్లకు బిల్లులో వ్యత్యాసం రాదని చెబుతున్న ప్రభుత్వం రు.25వేల కోట్లు- వెచ్చించి స్మార్ట్ మీటర్లు ఎందుకు బిగించాలని ప్రశ్నించారు. స్మార్ట్ మీటర్లు ప్రజల పాలిట ఉరితాళ్ళని అన్నారు. వీటికి అయ్యే ఖర్చును కూడా వినియోగదారుల నుంచి 93 నెలల వాయిదాలలో భవిష్యత్తులో వసూలు చేస్తారని చెప్పారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే గత ప్రభుత్వం చేసుకున్న విద్యుత్ ఒప్పందాలను బహిర్గతం చేయాలని, ఇప్పటికిప్పుడే విద్యుత్ భారాలను ఉపసంహరించుకోవాలని, అఖిలపక్షం సమావేశం నిర్వహించాలని డిమాండ్ చేశారు. విద్యుత్ ఛార్జీలు పెంచమని అధికారంలోకి వచ్చిన టిడిపి కూటమి ఇప్పటికే రు.15485 కోట్లు- భారం మోపారు అన్నారు. అదనపు చార్జీలకు గత ప్రభుత్వాలదే బాధ్యతని వైసిపి, టిడిపి ఒకరినొకరు విమర్శించుకుంటూ ప్రజలపై వేల కోట్ల భారాలు వేస్తున్నారన్నారు. ట్రూ అప్, సర్దుబాటు- చార్జీల విధానానికి స్వస్తి పలకాలన్నారు. ముందు కార్యాలయాలకె స్మార్ట్ మీటర్లు బిగిస్తామన్నారని తర్వాత చిరు వ్యాపారులకు బిగించారని ఇప్పుడు నివాస గఅహాలకు బిగిస్తున్నారని తెలిపారు. స్మార్ట్ మీటర్లు, అదనపు చార్జీలకు వ్యతిరేకంగా ఆగస్టు 5న రాష్ట్రవ్యాప్తంగా అన్ని విద్యుత్ కార్యాలయాల వద్ద ప్రజా వేదిక ఆధ్వర్యంలో నిరసనలు చేపడుతున్నట్లు- తెలిపారు. సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వై.నేతాజీ, నగర కార్యదర్శి కే నళినీకాంత్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాశం రామారావు, ఎన్.భావనారాయణ, ఈమని అప్పారావు, ఎం. రవి, బి. వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# పీఎమ్ఎస్‌హెచ్‌ఆర్‌ఐ పథకం 953 పాఠశాలల ఎంపిక

**జాబితాలో ఎన్టీఆర్ జిల్లాలో 29 పాఠశాలలు**

**విజయవాడ ఎంపి కేశినేని చిన్ని ప్రశ్నకు మంత్రి జయంత్ సమాధానం**

న్యూఢిల్లీ,జూలై21(సాక్ష్యం): ప్రధాన మంత్రి స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా పీఎమ్ఎస్‌హెచ్‌ఆర్‌ఐ పథకం కింద ఆంధ్రప్రదేశ్‌లో మరిన్ని పాఠశాలలు చేర్చే అవకాశముందని కేంద్ర విద్యా శాఖ సహాయ మంత్రి జయంత్ చౌదరి వెల్లడించారు. ఈ పథకం కింద రాష్ట్రవ్యాప్తంగా 953 పాఠశాలలను ఎంపిక చేసినట్లు- వివరించారు. ఆ జాబితాలో ఎన్టీఆర్ జిల్లాలో 29 పాఠశాలలు ఉన్నాయని తెలిపారు. అందుకోసం రూ. 1620.6 లక్షలు వినియోగిస్తామన్నారు. ఛాలెంజింగ్ మెథడ్‌లో భాగంగా ఏడు దశల్లో 935 పాఠశాలలు ఎంపిక చేసినట్లు- కేంద్ర మంత్రి జయంత్ చౌదరి చెప్పారు. రాష్ట్రంలో పీఎమ్ఎస్ఆర్‌ఐ పథకం కింద జిల్లాల వారీగా అభివృద్ధి కోసం ఎంపిక చేసిన పాఠశాలల సంఖ్య, నిర్మించాల్సిన సదుపాయాలు, నిధుల కేటాయింపుతోపాటు- ఈ పథకంలో మరిన్ని పాఠశాలలు చేర్చే అవకాశం ఉందా? అనే అంశాలు తెలియజేయాలంటూ విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ లోక్‌సభలో అడిగిన ప్రశ్నలకు కేంద్ర విద్యాశాఖ సహాయ మంత్రి జయంత్ చౌదరి రాత పూర్వకంగా సమాధానమిచ్చారు. ఈ పాఠశాలలు.. విద్యార్థులకు కేవలం పాఠాలు బోధించడం మాత్రమే కాకుండా సమగ్ర వ్యక్తిత్వ అభివృద్ధితో పాటు- నైపుణ్యాలను పెంపొందించేందుకు కృషి చేస్తాయని స్పష్టం చేశారు. ఈ పాఠశాలల్లో స్మార్ట్ క్లాస్ రూములు, సైన్స్ ల్యాబ్స్, డిజిటల్ లైబ్రరీలు, ఎల్.ఈ.డి లైటింగ్, ఔషధ తోటలు, గ్రీన్ కంపోస్టింగ్ యూనిట్లు- ఏర్పాటు- చేయడం ద్వారా విద్యార్థులకు ఆధునిక విద్యను అందించేందుకు చర్యలు చేపట్టినట్లు- వివరించారు. పారదర్శక పోటీ- పద్ధతిలో ఈ పాఠశాలల ఎంపిక జరిగినట్లు- తెలిపారు. ఈ పాఠశాలలకు అవసరమైన సదుపాయాలను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనలు సమర్పిస్తుందని.. ఆ ప్రతిపాదనలను ప్రాజెక్ట్ అప్రూవల్ బోర్డు ఆమోదిస్తుందన్నారు. రాష్ట్రంలో ప్రధాన్ మంత్రి స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా పథకం కింద అత్యధికంగా కర్నూలు జిల్లాలో 54 పాఠశాలలు, విశాఖపట్నంలో కేవలం 6 పాఠశాలలు మాత్రమే ఎంపి-కై-నట్లు- ఆయన గణాంకాలతో సహా సోదాహరణగా వివరించారు. ఇక ఎన్టీఆర్ జిల్లాలో ఈ పథకం కింద 29 పాఠశాలలు ఎంపిక కాగా.. ఈ పాఠశాలల కోసం రూ.3,404.1 లక్షలు నిధుల కేటాయించామని చెప్పారు. అందులోభాగంగా రూ.1628.2 లక్షలు నిధులు విడుదల చేసి.. రూ.1620.6 లక్షలు వినియోగించినట్లు తెలిపారు. ఈ పాఠశాలల అభివృద్ధిలో ప్రధానంగా సైన్స్ ల్యాబ్స్, స్మార్ట్ తరగతులు, డిజిటల్ బోర్డులు, రఊఉ లైటింగ్, గ్రంధాలయాలు, ఆటల మైదానాలతోపాటు- 'గ్రీన్ స్కూల్స్' లక్ష్యంగా ఉన్నాయని విద్యా శాఖ సహాయ మంత్రి తెలిపారు. అలాగే జాతీయ విద్యా విధానం - 2020లో పేర్కొన్న అన్ని అంశాలను ఆచరణలో పెట్టే విధంగా ఈ పాఠశాలలు తీర్చిదిద్దబడుతున్నాయని పేర్కొంది. పారదర్శక పోటీ- పద్ధతిలో ఎంపిక చేసిన ఈ పాఠశాలల్లో విద్యార్థులకు సమాన అవకాశాలు, ఆధునిక సదుపాయాలు కల్పించే దిశగా చర్యలు కొనసాగుతున్నాయని స్పష్టం చేశారు.

## సిట్ విచారణకు మాజీమంత్రి నారాయణస్వామి గైర్హాజరు

**అనారోగ్యంతో రాలేక పోతున్నట్లు సమాచారం**

విజయవాడ,జూలై21(సాక్ష్యం): లిక్కర్ కేసులో సిట్ విచారణకు రాలేనని అధికారులకు మాజీ మంత్రి నారాయణస్వామి సమాచారమిచ్చారు. అనారోగ్యం, వ్యక్తిగత కారణాలతో రాలేకపోతున్నట్లు- ఆయన తెలిపారు. మూడు రోజుల క్రితమే ఆయనకు మద్యం కేసులో విచారణకు రావాలని సిట్ అధికారులు నోటీసులు ఇచ్చారు. ఈక్రమంలో సోమవారం ఉదయం 10 గంటలకు నారాయణస్వామి విజయవాడలోని కార్యాలయానికి రావాల్సి ఉంది. మద్యం కుంభకోణం కేసులో మాజీ ఎక్సైజ్ మంత్రి కె. నారాయణ స్వామికి మూడు రోజుల క్రితం స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్ నోటీసులు జారీ చేసింది. సోమవారంఉదయం 10 గంటలకు సిట్ కార్యాలయంలో విచారణకు హాజరు కావాల్సిందిగా నోటీసుల్లో పేర్కొంది. అయితే, అనారోగ్యం, వ్యక్తిగత కారణాల వల్ల విచారణకు రాలేకపోతున్నానని మాజీ మంత్రి నారాయణ స్వామి సిట్ అధికారులకు సమాచారం అందజేశారు. వాస్తవానికి సోమవారం మాజీ మంత్రి నారాయణస్వామి సిట్ కార్యాలయానికి హాజరు కావాల్సి ఉంది. కానీ, అనూహ్యంగా ఆయన విచారణకు రానని సిట్ అధికారులకు సమాచారమిచ్చారు. మంత్రిగా తన ప్రమేయం లేకుండానే నూతన మద్యం పాలసీని రూపొందించినట్లు- సిట్ అధికారులు భావిస్తున్నారు. ప్రత్యక్షంగా, పరోక్షంగా ఆయన పాత్ర ఏమీ లేదని దర్యాప్తులో తేలడమే కారణం. అందుకే మద్యం కుంభకోణం కేసులో సాక్షిగా స్టేట్ మెంట్ ఇవ్వాలని మాజీ మంత్రి కె.నారాయణ స్వామికి సిట్ నోటీ-సులు జారీ చేసింది. లిక్కర్ స్కాం కేసు దర్యాప్తు ముమ్మరంగా కొనసాగుతున్న సంగతి తెలిసిందే. ఈ భారీ కుంభకోణంలో 49 మందిని నిందితులుగా చేర్చారు. ఈ కేసులో రాజ్ కసిరెడ్డి(ఎ1) ప్రధాన నిందితుడిగా ఉన్నాడు. తాజాగా వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి (ఎ4)ని అరెస్టు చేసిన విషయం విదితమే. ఈ కేసులో పలువురు కీలక నిందితులపై విచారణ కొనసాగుతోంది. నూతన మద్యం పాలసీ పేరుతో గత జగన్ ప్రభుత్వం సుమారు రూ.3500 కోట్ల వరకూ కొల్లగొట్టినట్లు సిట్ అంచనా వేస్తోంది. ప్రతి నెలా రాజ్ కసిరెడ్డి రూ.50-60 కోట్ల వరకూ వసూలు ఎంపీ మిథున్ రెడ్డి, నాటి వైకాపా నేత విజయసాయిరెడ్డి (ఆ5), జగన్ సతీమణి, భారతి సిమెంట్స్ డైరెక్టర్ ఆర్థిక వ్యవహారాలు చూసే గోవిందప్ప బాలాజీకి (ఆ33) అందజేసేవాడని వెల్లడించింది. మొత్తంగా ఈ కేసులో జగన్ మోహన్‌రెడ్డి అంతిమ లబ్దిదారుగా ఉన్నాడని సిట్ ఆదివారం విడుదల చేసిన 305 పేజీల ప్రాథమిక అభియోగపత్రంలో పేర్కొంది. త్వరలోనే సిట్ ఈ కేసుకు సంబంధించిన బ్యాంకు లావాదేవీలు, స్టేట్‌మెంట్లు-, ఫోరెన్సిక్ రిపోర్టులు కోర్టుకు సమర్పించేందుకు సన్నాహాలు చేస్తోంది.



## పల్నాడు జిల్లాలో ఘోరరోడ్డు ప్రమాదం

**లారీ, ఆటో ఢీకొని నలుగురు దుర్మరణం**

పల్నాడు,జూలై21(సాక్ష్యం): జిల్లాలో ఘోర రోడ్డుప్రమాదం చోటు- చేసుకుంది. శావల్యపురం మండలం కనుమర్లపూడి వద్ద లారీ, ఆటో ఢీకొని నలుగురు మృతిచెందారు. మరో నలుగురికి తీవ్రగాయాలు అయ్యాయి. స్థానికుల సమాచారం మేరకు సిబ్బందితో సహా హుటాహుటిన అక్కడికి చేరుకున్న సీఐ ప్రభాకర్ సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం వినుకొండ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కాగా, మృతులంతా కారుమంచి వాసులుగా గుర్తించారు పోలీసులు. ఈ ప్రమాదంలో బత్తుల బ్రహ్మయ్య, నాగమూర్తమ్మ, రమణ, ముత్యాలమ్మ మృతిచెందినట్లు- పోలీసులు తెలిపారు. అనంతరం బాధిత కుటు-ంబసభ్యులు, బంధువులకు సమాచారం అందించారు. ప్రమాదం గురించిన తెలుసుకున్న ఎమ్మెల్యే జి.వి.ఆంజనేయులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని ఆదేశాలు జారీ చేశారు. బాధితులను కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.

## కరెన్సీ నోట్లతో అమ్మవారికి అలంకరణ

అమలాపురం,జూలై21(సాక్ష్యం): ఆషాఢ మాసం ముగింపు సందర్భంగా కోనసీమ జిల్లా ముమ్మిడివరం మండలం పరిధిలోని చెయ్యేరు గున్నేపల్లిలో కొలువైన గ్రామ దేవత సత్తమ్మ తల్లిని రూ.27 లక్షల విలువైన కరెన్సీ నోట్లతో అలంకరించారు. రూ.500, రూ.200, రూ.50, రూ.20, రూ.10ల నోట్లను దండలుగా గుచ్చి అంతరాలయం లోపల, అమ్మవారు, పోతురాజు విగ్రహాలను ముస్తాబుచేశారు. భక్తులు అమ్మవారిని దర్శించుకునేందుకు పెద్ద ఎత్తున తరలివచ్చారు.

## మిర్యాలగూడ సరస్వతి శిశుమందిర్‌లో ఘనంగా బోనాల వేడుకలు





**మిర్యాలగూడ డివిజన్ జూలై 21 (సాక్ష్యం న్యూస్)** తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక పర్వదినమైన ఆషాడ మాస బోనాల వేడుకలను నల్గొండ జిల్లామిర్యాలగూడలోని శ్రీ సరస్వతి శిశు మందిరిలో విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. అమ్మవారి వేషధారణతో పాటు పోతురాజుల వేసేదారణలో చిన్నారులు అలరించారు. పాఠశాల ఆవరణలో ఉన్న వేప చెట్టుకు సహజ సిద్ధమైన అమ్మవారి ఆకృతిని ఏర్పాటు చేసి ఘనంగా బోనాలను అమ్మవారికి అర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానాచార్యులు చెన్నూరు రవికుమార్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజలు అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకునే బోనాలు వేడుకలను పాఠశాలలో నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. నైతిక విలువలతో కూడిన విద్యను అందించడంతోపాటు మన సంస్కృతి సాంప్రదాయాలను చిన్నతనం నుండే చిన్నారులకు తెలియజేసేందుకు అన్ని రకాల పర్వదినాలను తమ పాఠశాలలో జరుపుకుంటామన్నారు. కార్యక్రమంలో రాములు, నాగమణి, స్వాతి, మానస, భవాని, రేణుక, నాగలక్ష్మి, లావణ్య తో పాటు పలువురు పాల్గొన్నారు.

## మిర్యాలగూడ విద్యుత్ వినియోగదారుల గ్రీవేన్స్ డే




**మిర్యాలగూడ డివిజన్ జూలై 21 (సాక్ష్యం న్యూస్)** విద్యుత్ వినియోగదారుల సమస్యలపై మిర్యాలగూడ, సాగర్ నియోజకవర్గం విద్యుత్ సమస్యల విషయంలో మిర్యాలగూడ డివిజన్ ఆవరణలో ఈనెల 25వ తారీకు శుక్రవారం రోజున ఉదయం 10 గంటల నుండి రెండు గంటల వరకు సి జి ఆర్ ఎఫ్ (కన్స్యూమర్ గ్రీవెన్స్ రెడ్రా సెల్ ఫోరం) రామాంజ నాయక్ సిజిఎం మరియు మెంబర్ ఫైనాన్స్ గారు వెంకట్ ఎన్ కే కే ఇండిపెండెంట్ నెంబర్ కన్స్యూమర్ గ్రీవెన్స్ రేడ్రా సెల్ ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించు మిర్యాలగూడ డివిజనల్ ఇంజనీర్ ఎం శ్రీనివాసాచారి ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు సమస్యల పరిష్కారానికి రైతులు, వాణిజ్య, గృహ మరియు ఇతర విద్యుత్తు వినియోగదారులు హాజరయ్యేవారు ఆధార్ కార్డ్ కరెంటు బిల్లుల రసీదులు తీసుకొని రావాలని పేర్కొన్నారు.

## రైల్వే ట్రాక్ వద్ద ఫ్లైఓవర్ నిర్మించాలి

– బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణా రాష్ట్ర కన్వీనర్ దశరథ్ నాయక్



**మిర్యాలగూడ డివిజన్ జూలై 21 (సాక్ష్యం న్యూస్)** నల్గొండ జిల్లా మిర్యాలగూడ మండలం వెంకటాద్రిపాలెం గ్రామ సమీపంలోని ఎఫ్సిఐ రైల్వే ట్రాక్ వద్ద కోదాడ టు జడ్చర్ల జాతీయ రహదారిపై ఫ్లైఓవర్ నిర్మించి రాకపోకల అంతరాయాన్ని నివారించాలని బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణా రాష్ట్ర కన్వీనర్ మాలోత్ దశరథ్ నాయక్ కోరారు. సోమవారం ఆయన రైల్వే ట్రాక్ వద్ద జరిగిన అంతరాయం విషయమై మాట్లాడుతూ ఉదయం 10-30గంటలకు మరియు 12 గంటల సమయంలో రెండు సార్లు ట్రాక్ మీదుగా గూడ్స్ వ్యాగన్ వెళ్ళగా ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారని తెలిపారు.రెండు సందర్భాల్లోనూ మూడు అత్యవసర అంబులెన్సులు ట్రాక్ ట్రాఫిక్ లో చిక్కుకొని రోగులు ఇబ్బందులకు గురి అయ్యారని చెప్పారు.నిత్యం రద్దీగా వుండే 167 జాతీయ రహదారిపై తక్షణం ఫ్లైఓవర్ నిర్మించాల్సిన అవసరం ఉందని చెప్పారు.ట్రాక్ పై రైలు రోడ్డు దాటి సందర్భంలో అర గంట వరకు అంతరాయం ఏర్పడుతుందని చెప్పారు.ఇప్పటికైనా రైల్వే అధికారులు,జాతీయ రహదారి నిర్వహణ అధికారులు సమన్వయం చేసుకొని ఎఫ్సిఐ నుండి శ్రీనివాస్ నగర్ వరకు భారీ ఫ్లైఓవర్ నిర్మించి ట్రాఫిక్ అంతరాయం, అంబులెన్స్ లో వచ్చే రోగులకు ఇబ్బందులు లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

## నియోజకవర్గం ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ అధ్యక్షులుగా నియమితులైన పిడమర్తి గాంధీకి సన్మానం



**కోదాడ జూలై 21 (సాక్ష్యం )** కోదాడ పట్టణంలో మన 22వ వార్డు సాయినగర్ కాలనీ వాస్తవ్యులు అయిన పెద్దలు పిడమర్తి గాంధీ ఏబీఎన్ సీనియర్ రిపోర్టర్ కోదాడ నియోజకవర్గం ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ అధ్యక్షులుగా నియమితులైన సందర్భంగా వారిని 22వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డు పెద్దలు %=%.సత్యనారాయణ రెడ్డి, బోధ సత్యనారాయణ రెడ్డి, చల్లా వినాయకరావు, చందా వెంకటయ్య, కకోలా శ్రీనివాస్, కీత రామకృష్ణగార్లు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, పత్తిపాక జనార్ధన్ వర్మ, ఎస్ కే రహీం, పోలగాని సైదులు, వై రాఘవయ్య ఎల్ఐసి వీరారెడ్డి, శ్రీనివాసరెడ్డి, ఆర్టీఏ ఉపేందర్, ఉప్పు నవీన్ కుమార్ సాపాటి గోపిరెడ్డి గార్లు సన్మానించడం జరిగింది...

## అచ్యుతానందన్‌కు నివాళులు అర్పించిన సిపిఎం నాయకులు

**చిట్యాల జూలై 21(సాక్ష్యం)** కేరళ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి ,సిపిఎం సీనియర్ నాయకులు కామ్రేడ్ అచ్యుతానందన్( 102)అనారోగ్య కారణాల చేత మరణించడం పట్ల తీవ్ర దిగ్భ్రాంతి ,సంతాపం వ్యక్తం చేస్తున్నట్లు ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్యలు తెలిపారు .కామ్రేడ్ అచ్యుతానందన్ కేరళ ముఖ్యమంత్రి గానే కాకుండా, సిపిఎం వ్యవస్థాపక నాయకుల్లో ఒకరిగా దేశంలో జరిగే అనేక ప్రజా ఆందోళన,పోరాట కార్యక్రమాల్లో నాయకత్వం వహించి, సమస్యల పరిష్కారం కోసం కృషి చేశారని అన్నారు. వారి మరణం సిపిఎం పార్టీకే కాకుండా వామపక్ష ఉద్యమానికి తీరని లోటు అని అన్నారు.దేశం ఒక గొప్ప రాజకీయ నాయకున్ని కోల్పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.




### క్రిస్టియన్ నాయకులు ఏజె సామ్యూల్‌ను పరామర్శించిన డాక్టర్ యేసయ్య



**కోదాడ జులై 21( సాక్షం)** కోదాడ నియోజకవర్గంలో క్రిస్టియన్ సీనియర్ నాయకులు ఇంటర్నేషనల్ స్పీకర్ రెవరెండ్ సామ్యూల్ కంటి ఆసుపత్రిలో మేజర్ కంటి ఆపరేషన్ చేసుకొని క్షేమంగా తిరిగి వచ్చిన సందర్భంగా యునైటెడ్ క్రిస్టియన్ అసోసియేషన్ కోదాడ నియోజకవర్గ నాయకులు డాక్టర్ వి యేసయ్య సోమవారం పరామర్శించారు. త్వరగా కోలుకొని ప్రభు సేవలో పాల్గొనాలని వారి కొరకు ప్రత్యేకమైన ప్రార్ధనలు చేశారు. యునైటెడ్ క్రిస్టియన్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ డేవిడ్ రాజారావు,వైస్ చైర్మన్ డాక్టర్ జి ఆర్ అబ్రహం, కోఆర్డినేటర్ ఎం సుందర్రావు టౌన్ ప్రెసిడెంట్ పాస్టర్ ప్రభుదాస్ నియోజకవర్గ సెక్రెటరీ రాజేష్ పాల్గొన్నారు.

### నూతన ఎస్సైని మర్యాదపూర్వకంగా కలిసిన నాయకులు



**కోదాడ జులై 21 (సాక్ష్యం)** కోదాడ రూరల్ పోలీస్ స్టేషన్లో నూతనంగా ఎస్సైగా భాధ్యతలు చేపట్టిన వేణుగోపాల్ రెడ్డిని దొరకుంట కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటాచారి, పాలకి సురేష్ మాజీ సర్పంచ్ గజ్జల వెంకటేశ్వర్లు, నర్సింహా, నాయకులు పాల్గొన్నారు.

### ఓయూ పీహెచ్డీ ప్రవేశాల్లో బీసీ రిజర్వేషన్ అమలు చేయాలి

కొమ్మనబోయిన సైదులు యాదవ్

**సికింద్రాబాద్, సాక్ష్యం జూలై 21** ....ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సామాజిక న్యాయ స్ఫూర్తికి అనుగుణంగా ఓయూ పీహెచ్డీ ప్రవేశాలలో బీసీ రిజర్వేషన్ చట్టం అమలు చేయాలని బీసీ స్టూడెంట్స్ ఫెడరేషన్ , రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు కొమ్మనబోయిన సైదులు యాదవ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఓయూ లో మాట్లాడుతూ డా. బి ఆర్ అంబేద్కర్ ఆశయాల సాధనే ధ్యేయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం , సామాజిక న్యాయానికి కట్టుబడి బీసీ కులాల లోని అందరికీ తమ జనాభా దామాషా ప్రకారం విద్య, ఉద్యోగ రంగాల్లో ఎవరి వాటా వారికి దక్కడం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీ రిజర్వేషన్ చేయడం జరిగిందని, సీఎం ఆలోచనల మేరకు ఓయూ పీహెచ్డీ ప్రవేశాల్లో బీసీ రిజర్వేషన్ అమలు చేసి బీసీ కులాలలోని విద్యార్థులు అందరికీ న్యాయం చేయాలని ఉస్మానియా యూనివర్సిటీ యంత్రాంగంనీ కోరుతున్నట్టు పేర్కొన్నారు.



### ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు

– కాంగ్రెస్ పార్టీ మైనార్టీ అధ్యక్షుడు తాహిర్ అలీ



**కల్హేర్. జూలై 21 (సాక్ష్యం న్యూస్)** సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖే నియోజకవర్గంలోని మున్సిపాలిటీ పరిధిలో లో వోల్టేజ్ సమస్యలను పరిష్కరించేందుకు ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ప్రత్యేక చొరవతో 160 కెవి ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేసినట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తాహేర్ అలీ అన్నారు. సోమవారం మైనార్టీ స్మశాన వాటిక వద్ద 160 కెవి ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తాహేర్ అలీ మాట్లాడుతూ.. పట్టణంలోని నెహ్రూ నగర్, శాస్త్రి నగర్, బాపన్ గల్లి కాలనీల్లో నివసించే ప్రజలు, వ్యాపారులు గత కొంతకాలంగా లో వోల్టేజ్ సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ఈ విషయాన్ని స్థానిక ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించిన డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి విద్యుత్ శాఖ అధికారులతో చర్చించి ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయించారని తెలిపారు. ఈ చర్యతో ఎన్నో కాలనీల్లో తక్కువ వోల్టేజ్ సమస్యకు పరిష్కారం లభించినట్టు చెప్పారు. వెంటనే స్పందించి ప్రజల బాధలు తీర్చిన ఎమ్మెల్యేకు ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు పండరిరెడ్డి, రామకృష్ణ, యునూస్, గౌస్ చిష్టి, మజీద్, ముఖిద్, శంకర్ ముదిరాజ్, శివ రెడ్డి, మోహన్ రెడ్డి, శేఖర్ లైన్ మెన్ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 31 వరకు ఓపెన్ టెన్త్ ఓపెన్ ఇంటర్ ప్రవేశాల దరఖాస్తులకు ఆహ్వానం

**చిట్యాల జులై 21(సాక్ష్యం)** ఓపెన్ టెన్త్ ఓపెన్ ఇంటర్ ప్రవేశ దరఖాస్తులకు ఈనెల 31 వరకు అడ్మిషన్లు పొందవలసిందిగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చిన్నకాపర్తి ప్రధానోపాధ్యాయులు కోర్స్ కోఆర్డినేటర్ పి సైదానాయక్ అన్నారు. సోమవారం నాడు పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వివిధ కారణాలతో మధ్యలో చదువులు ఆపేసిన వారు 2025-26 విద్యా సంవత్సరంలో చిన్నకాపర్తి నందు ఓపెన్ స్కూల్ సెంటర్లో ఈనెల 31లోగా చేరాలని తెలిపారు ఓపెన్ టెన్త్ అడ్మిషన్ పొందుటకు ఈ నెల 31 ఆగస్టు నాటికి 14 సం నిండి ఉండాలని, ఓపెన్ ఇంటర్ అడ్మిషన్ పొందుటకు ఈనెల 31 వరకు 15 సం నిండి ఉండాలని తెలియజేశారు ఓపెన్ టెన్త్ లో చేరుటకు చదివిన తరగతి రికార్డు సీటు లేదా టి సి ఆధార్ కార్డు కుల ధ్రువీకరణ పత్రము ఒక ఫోటో ఇవ్వాలని అలాగే ఓపెన్ ఇంటర్లో చేరుటకు పదవ తరగతి పాస్ మెమో పదవ తరగతి టిసి ఆధార్ కార్డు కుల ధ్రువీకరణ పత్రము ఒక ఫోటో ఇవ్వాల్సి ఉంటుందని తెలిపారు ఒరిజినల్ సర్టిఫికెట్ తో పాటు రెండు సెట్ల జిరాక్స్ కాపీలు ఇవ్వాల్సిందిగా కోరినారు ఒకే సంవత్సరంలో ఇంటర్ కోర్స్ పూర్తి చేసేటటువంటి అవకాశం ఉందని చేశారు వివరాల కొరకు 9441331489, 9441291637 ఫోన్ నెంబర్లకు సంప్రదించవలసిందిగా కోరారు.

## ప్రారంభోత్సవనికికు రావడం కాదు ఎన్ని నిధులు తెస్తున్నారో తెలియాలి

– మాజీ ఎమ్మెల్యే మహారెడ్డీ భూపాల్ రెడ్డి



**నారాయణఖేడ్ జూలై 21(సాక్ష్యం న్యూస్)** మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రేపు నియోజకవర్గంలోని సిర్గాపూర్ మండల కేంద్రంలో గత ప్రభుత్వంలో మంజూరు చేయించి నిర్మించిన ప్రభుత్వ ఆసుపత్రి ప్రారంభోత్సవానికి మంత్రి దామోదర రాజనర్సింహ వస్తున్నారని రావడమే కాదు నియోజకవర్గానికి ఆ మండల కేంద్రానికి ఎన్ని నిధులు తెస్తున్నారు సమాధానం చెప్పాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మహిపాల్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ మాధవరావు పటేల్,మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విజయ్ బుజ్జి, మండల పార్టీ అధ్యక్షులు విఠల్ రావు పటేల్, పట్టణ పార్టీ అధ్యక్షులు నగేష్ సెట్,కురుమ సంఘం తాలూకా అధ్యక్షులు ప్రభాకర్ కురుమ, ఉపాధ్యక్షులు మల్గొండ, మాజీ ఎంపీటీసీ ముజామిల్, మాజీ సర్పంచ్ విజయ్,నాయకులు యాదవరావు పాటిల్, లక్ష్మణ్ నాయక్,సంతోష్ కురుమ,చింటూ నరేష్, ప్రశాంత్ సాగర్, నర్సాగౌడ్, రమేష్, విఠల్,రాములు తదితరులు ఉన్నారు.

## భద్రకాళి అమ్మవారిని, రుద్రేశ్వర స్వామి వారిని దర్శించుకున్న ఎమ్మెల్యే నాయిని కుటుంబ సభ్యులు



**వరంగల్, జూలై 21( సాక్ష్యం న్యూస్ ) :** వికారినామ సంవత్సర శ్రావణ మాసం పుర్ణిమా సందర్భాన్ని, తన జన్మదినాన్ని పురస్కరించుకొని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి - కుటుంబ సమేతంగా హనుమకొండలోని శ్రీ భద్రకాళి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారి అర్చకబృందం వేద మంత్రోచ్చారణలతో ఎమ్మెల్యే కి ఆశీర్వచనాలు అందించారు. అనంతరం వరంగల్ చారిత్రక స్థలమైన వేయి స్థంభాల దేవాలయంలో శ్రీ రుద్రేశ్వర స్వామివారిని కూడా దర్శించుకుని ప్రత్యేక అభిషేక పూజలు చేశారు. ఈ పూజా కార్యక్రమాల్లో ఎమ్మెల్యే తో వారి సతీమణి నాయిని నీలిమ రెడ్డి, కుమార్తె మరియు అల్లుడు డాక్టర్ శ్రీ గోదా విష్ణు రెడ్డి కుటుంబ సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు, అధికారులు, పలువురు పార్టీ నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

## వర్షం కోసం గ్రామస్తుల భక్తిశ్రద్ధతో జలాభిషేకం



**నారాయణఖేడ్ జూలై 21( సాక్ష్యం న్యూస్ )** నారాయణాఖేడ్ మండలంలోని చప్టా కే గ్రామంలో ప్రత్యేక పూజా కార్యక్రమం గత పది రోజులుగా వర్షాలు కురవక పంటలు ఎండిపోతున్న నేపథ్యంలో, చప్టా కే గ్రామస్తులు దైవ అనుగ్రహం కోసం భక్తిశ్రద్ధలతో హనుమాన్ మందిరంలో ప్రత్యేక జలదిగ్బంధ పూజ నిర్వహించారు. ఇంటింటి నుంచి తీసుకువచ్చిన 500 బిందెల నీటితో ఆంజనేయ స్వామికి జలాభిషేకం నిర్వహించారు. అంతకు ముందు మహాలింగేశ్వరుడి నుంచి శివాజీ మహారాజు, బొమగొందేశ్వరుడు, మహాత్మా బాసవేశ్వరుడు, భూలక్ష్మి అమ్మవారు, పోచమ్మ తల్లి, దుర్గమ్మ తల్లి గార్లకు కూడా నీటి బిందెలతో అభిషేకాలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొని గ్రామానికి వర్షాలు కురవాలని ప్రార్థించారు.

## తెలంగాణలో సామజిక న్యాయం భీమ్ ఆర్మీతోనే సాధ్యం

– బిఏఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు తీగల శివకుమార్



**సికింద్రాబాద్, సాక్ష్యం జూలై 21....** ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజీ ప్రాంగణంలో భీమ్ ఆర్మీ స్టూడెంట్స్ ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో భీమ్ ఆర్మీ 10 వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా విచ్చేసిన బి ఏ ఎస్ ఎఫ్ అధ్యక్షులు తీగల శివ కుమార్ విచ్చేసి భీమ్ ఆర్మీ జెండా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా బి ఏ ఎస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు తీగల శివకుమార్ మాట్లాడుతూ సామజిక , ఆర్థిక, రాజకీయ అసమానతలను నిర్మూలించి సామాజిక తెలంగాణ నీ సాధించటమే భీమ్ ఆర్మీ లక్ష్యం అనీ, అందులో భాగంగా తెలంగాణ లో రానున్న స్థానిక ఎన్నికలలో ఆజాద్ సమాజ్ పార్టీ పోటీ లో ఉంటుంది అనీ అన్నారు.కార్యక్రమం లో జహంగీర్ స్టేట్ మైనారిటీ జనరల్ సెక్రటరీ, షేక్ అమిర్ ఘోష్ మొహాద్ మొయిన్ ,అయేషా సుల్తానా, ఫరిన్ బేగం,శోభన్ బాబు, గడ్డం ప్రవీణ్,అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# సకాలంలో వర్షాలు కురవాలని కొనసాగుతున్న అఖండ జ్యోతి సప్తహాభజన



హైదరాబాద్ జూలై 21 (సాక్ష్యం) జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో అఖండ జ్యోతిసప్త భజన కార్యక్రమం మూడో రోజు సోమవారం కొనసాగుతున్నది.వర్షాలు సకాలంలో కురిసి పాడిపంటలు బాగా పండాలని ప్రతి సంవత్సరం ఆషాడంలో చివరన ప్రారంభమై శ్రావణమాసంలో ఈ సప్తహ భజన కార్యక్రమం జరుగుతుంది.శ్రీ గిరీశాచల యోగీశ్వర భజన కళాకారుల సమితి అధ్యక్షుడు ప్రసాద్ చారి,ప్రముఖ హార్మోనిస్టు పచ్చర్ల రాఘవేంద్ర చారి ఆధ్వర్యంలో జరుగుతున్నాయి. సంకాపురం తిమ్మప్ప,పర్దేపురం సోమన్న,వెంకటేశ్వర్లు,యు గోపాల్, వడ్డేపల్లి రాజు,ఓంకార్, రామాంజనేయులు,మల్దకల్ భజన మండలి,భక్తాదులు,భక్తి పాటలతో భజన జరుగుతుంది.ఈ కార్యక్రమంలో ఆలయ వంశీయులు పట్వారి ప్రహ్లాద రావు,ఈవో సత్య చంద్రారెడ్డి,అరవింద రావు, చంద్రశేఖర రావు,అర్చకులు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.సప్తహ భజన భక్తాదులకు అరిగిద్ద గ్రామానికి చెందిన విద్యుత్ కాంట్రాక్టర్ రాముడు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు.

# దేవాలయంలో భక్తులకు అన్నదానం



హైదరాబాద్ జూలై 21 (సాక్ష్యం) మండల కేంద్రంలో స్థానిక ఈశ్వర వీరప్పయ్య స్వామి దేవాలయంలో సోమవారము భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామానికి చెందిన ఎం నాగేంద్ర ప్రసాద్ విజయలక్ష్మి దంపతులు భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ప్రతి వారము ఆలయ ప్రాంగణంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం ఆనవాయితి గా వస్తున్నది అని అర్చకులు నాగరాజు తెలిపారు. అన్నదాన కార్యక్రమాన్ని భక్తులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ పాలక మండలి సభ్యులు నందు ఆలయ సిబ్బంది వారు తదితరులు పాల్గొన్నారు.

## బోనాల పండుగను సామరస్యంగా జరుపుకోండి: ఎస్సై నాగన్న



హైదరాబాద్ జూలై 21 (సాక్ష్యం) మండల కేంద్రంలో మంగళవారం జరిగే బోనాల పండుగను ప్రజలు నాయకులు సామరస్యంగా జరుపుకోవాలని స్థానిక ఎస్సై నాగన్న కోరారు. సోమవారము బోనాల పండుగపై నాయకులతోను ప్రజలతోను ఎస్సై పోలీస్ స్టేషన్లో సమావేశాన్ని నిర్వహించారు. బోనాల పండుగను అందరు కూడా భక్తితో జరుపుకోవాలని ఆయన కోరారు. పండుగను అందరూ కలిసి సామరస్యంగా జరుపుకోవాలని నీవు ముందు నేను ముందు అనకుండా కలిసికట్టుగా పండుగను జరుపుకోవాలని ఆయన వారికి విజ్ఞప్తి చేశారు. శాంతి భద్రతలకు ఎటువంటి విఘాతం కలిగించకుండా పోలీసులకు పూర్తిగా సహకరించాలని ఎస్సై కోరారు. ఈ సమావేశంలో బుచ్చన్న చెన్నప్ప కురుమన్న కురువ శీను రాంపండు శ్రీనివాసులు రఘువర్మ నరేష్ కె.వి రాజు ఆంజనేయులు కొండ శ్రీనివాస్ రెడ్డి గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో కార్యకర్తలు సమన్వయంతో పని చేయండి



హైదరాబాద్ జూలై 21 (సాక్ష్యం) త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల కోసం గ్రామాల్లో పార్టీ కార్యకర్తలు కలిసికట్టుగా ఉండి సమన్వయంతోపని చేయాలని మండల కాంగ్రెస్ నాయకులు కోరారు. సోమవారము మండల పరిధిలోని కోయిల్ సాగర్, అడవి అజిలాపూర్, రెండు గ్రామాలలో దేవరకద్ర మండల సమన్వయ కమిటీ సభ్యులు పర్యటించి దేవరకద్ర కు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత జరిగిన అభివృద్ధిని వివరించి తదనాంతరం కోయిల్ సాగర్ మరియు అడవి అజిలాపూర్ గ్రామాలకు సంబంధించిన సమస్యలు తెలుసుకొని శాసనసభ్యులు జి మధుసూధన్ రెడ్డి, దృష్టికి తీసువెళ్తాము అని నాయకులు తెలిపారు. త్వరలో జరిగే స్థానిక సంస్థ ఎన్నికలో అందరూ కలిసి కట్టుగా సమన్వయంతో పనిచెసి కాంగ్రెస్ పార్టీ సర్పంచ్, ఎంపిటిసి లను గెలిపించలని నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో దేవరకద్ర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భూనేటి అంజల్ రెడ్డి మరియు దేవరకద్ర మండల సమన్వయ కమిటీ సభ్యులు కొండ గోవర్ధన్ రెడ్డి, హన్మంత్ రెడ్డి, గోపాల్, గోవర్ధన్ యాదవ్,కోన రాజశేఖర్, రామాంజనేయులు, మాచేందర్ రెడ్డి, విజయ్ రావు, వెంకటేష్, మాధవు లు, నాగిరెడ్డి, చందు, రాజు గౌడ్, చినయ్య, రంగయ్య గౌడ్, శ్రీకాంత్ రెడ్డి,జైపాల్ రెడ్డి, ఎండీ జాఫర్, వెంకటేష్ గౌడ్, చంద్రమౌళి, పూర్ణిత,,రెండు గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కార్యాలయాల శంకుస్థాపనకై మంత్రి ఎమ్మెల్యే రాక





హైదరాబాద్ జూలై 21 (సాక్ష్యం) నియోజకవర్గ పరిధిలో కౌకుంట్ల మండల కేంద్రంలో ప్రభుత్వ కార్యాలయల శంకుస్థాపన కోసమై బుధవారం రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి మరియు దేవరకద్ర నియోజకవర్గ శాసనసభ్యులు జి. మధుసూదన రెడ్డి కౌకుంట్ల మండలానికి వస్తున్నట్లు కాంగ్రెస్ నాయకులు తెలిపారు. అందుకోసమై మండల కేంద్రంలో పిసిసి ఆర్గనైజింగ్ సెక్రటరీ అరవింద్ కుమార్ రెడ్డి కౌకుంట్ల మండల పార్టీ అధ్యక్షులు మాదిరెడ్డి రాఘవేంద్ర రెడ్డి ,జిల్లా ప్రధాన కార్యదర్శి కిషన్ రావు స్థలాన్ని పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఓబీసీ అధ్యక్షులు ఆంజనేయులు కొండన్న తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే జన్మదిన వేడుకలు



హైదరాబాద్ జూలై 21 (సాక్ష్యం) మఖ్తల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఏ రవికుమార్ ఆధ్వర్యంలో అఖిలభారత జాతీయ కాంగ్రెస్ అధ్యక్షుడు,రాజ్యసభలో ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు మఖ్తల్ నియోజకవర్గానికి అతి దగ్గరలో, కూతవేటు దూరంలో ఉన్న కర్ణాటకలోని యాదగిరి జిల్లా గుర్మిట్కల్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి వరుసగా తొమ్మిది సార్లు ఎమ్మెల్యేగా మల్లికార్జున్ ఖర్గే విజయం సాధించారని, మరోసారి చిత్తాపూర్ అసెంబ్లీ నుంచి ఎమ్మెల్యేగా గెలిచారని, రెండు పర్యాయాలు గుల్బర్గా నియోజకవర్గం నుంచి లోక్ సభ సభ్యుడిగా, ప్రస్తుతం రాజ్యసభ సభ్యుడిగా కొనసాగుతున్నారని కాంగ్రెస్ నేతలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర పాడి పశుసంవర్ధక శాఖ, డెయిరీ, క్రీడలు, యువజన సర్వీసులు మరియు మత్స్యశాఖ మంత్రి వాకిటి శ్రీహరికి మల్లికార్జున ఖర్గే గాడ్ ఫాదర్ లాంటివారని, రాజకీయంగా వాకిటి శ్రీహరి ఎదుగుదలకు మల్లికార్జున ఖర్గే గారు పూర్తి స్థాయిలో అండదండలు అందించారని కొనియాడారు. ఈ సందర్భంగా మల్లికార్జున ఖర్గే రాబోవు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజప్ప గౌడ కృష్ణ మండల అధ్యక్షుడు కట్ట సురేష్ కుమార్ గుప్తా మక్తల్ మాజీ ఉపసర్పంచ్, బి.గణేష్ కుమార్,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, ఏ.రవికుమార్, గొల్లపల్లి నారాయణ,కోళ్ల వెంకటేష్, గాయత్రి,అనిల్,సాయి ఫైనాన్స్ శీను,బోయ వెంకటేష్, కె.నాగేందర్, వాకిటి శ్యాము,ఫయాజ్,ఓబులేష్, జి.రవికుమార్, కల్లూరి గోవర్ధన్, పంచలింగాల నాగేష్, గొల్లపల్లి సూర్య కుమార్, ఉప్పర్ పల్లి ఆంజనేయులు, దండు రాము, కావలి రాజేందర్, వెంకట్ రాములు, పీర్ పాషా, మహమ్మద్ అఫ్రోజ్, బ్యాగరి సురేష్, వెంకటేష్, సురేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్‌లో బీసీ రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టాలి

**– 1992లో అప్పటి ప్రధాని వీపీ సింగ్ పార్లమెంట్లో తీర్మానం చేసిన సిఫారసులను కేంద్రం ప్రవేశపెట్టాలి**

**– బీసీ జనాభా లెక్కలు తెల్చాలి మణి కుమార్**



హైదరాబాద్ జూలై 21 (సాక్ష్యం) పార్లమెంట్ లో బీసీ రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టాలి బీసీల యొక్క జనాభా ఎంత ఉందో స్పష్టంగా తెలపాలి. అలంపూర్ ఎర్రవల్లి మండలకేంద్రంలో సోమవారం బీఎస్పీ ముఖ్య నాయకుల సమావేశంలో బీఎస్పీ గద్వాల జిల్లా ఉపాధ్యక్షుడు మణికుమార్ మాట్లాడుతూ,ఈ నెల నుండి వచ్చే నెల 21వ తేదీ వరకు జరిగే వర్షాకాల పార్లమెంట్ సమావేశాల్లో బీసిలు చట్ట సభల్లోకి వెళ్లే విధంగా బీసీ రిజర్వేషన్ బిల్లు పెట్టి ప్రధాని మోడీ బీసీల పక్షపాతి అని నిరూపించుకోవాలని అన్నారు.1992లో అప్పటి ప్రధాని వీపీ సింగ్ పార్లమెంట్ లో తీర్మానం చేసిన మండల కమిషన్ సిఫారసులను కేంద్ర ప్రభుత్వం అమలు చేయాలి.బీసీ ప్రధానిని కాబట్టే నాపై ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్నాయని ప్రతీ సారి చెప్పే దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఇప్పటివరకు బీసీ రిజర్వేషన్ బిల్లును పార్లమెంట్ లో ప్రస్తావన తీసుకురావడం లేదని బీజేపీ అధికారంలోకి వచ్చి మూడు పర్యాయలు అయినప్పటికీ చట్ట సభల్లో బీసీ రిజర్వేషన్ ల గురించి మాట్లాడక పోవడం బిసిలను విస్మరించినట్లేనని బిసిలను కేవలం ఓటు బ్యాంక్ గానే కేంద్ర ప్రభుత్వం చూస్తుందని అదేవిధంగా బీసీల జనగణన పై చర్చ చేపట్టాలని నేటి వరకు బీసీల లెక్కలు తెల్చకపోవడం సమాజంకు సిగ్గు చెటని కేంద్ర ప్రభుత్వం చట్ట సభల్లో రిజర్వేషన్ లను తీసుకోచ్చి బీసీ సామాజిక వర్గంకు న్యాయం చేయాలని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ధర్మవరం రాముడు,శాంతి రాజు,సీనియర్ నాయకులు బీమన్న తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మకూరు మార్కెటింగ్ వైస్ చైర్మన్‌గా డి కృష్ణారెడ్డి ఎంపిక

**– హర్షం వ్యక్తం చేసిన మండల కాంగ్రెస్ నాయకులు**





హైదరాబాద్ జూలై 21 (సాక్ష్యం) నారాయణపేట జిల్లా నర్వ మండల కేంద్రానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు, దంతరపల్లి కృష్ణారెడ్డి నీ, డైరెక్టర్లుగా నెట్టెంపాడు, నాగిరెడ్డిపల్లె నరేష్ లను వనపర్తి జిల్లా ఆత్మకూరు మార్కెటింగ్ వైస్ చైర్మన్గా ఎంపిక పూర్తిగా ఖరారు కావడం జరిగిందని తెలంగాణ రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి కృష్ణారెడ్డిని హైదరాబాదులోనే మినిస్టర్ క్వాటర్స్ లో శాలువాతో సన్మానించి అభినందించడం జరిగింది, దీంతో నర్వ మండలం కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లోని కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు, ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెన్నయ్య సాగర్ మాట్లాడుతూ మండలంలోని సీనియర్ మోస్ట్ కృష్ణారెడ్డి, రాజకీయ జీవితం ప్రారంభం నుండి ఇప్పటి వరకు కాంగ్రెస్ కాండవ తప్ప మరి ఏ పార్టీ జెండాలను తాకింది లేదు, అలాంటి కాంగ్రెస్ ఉన్నత నాయకుడు, 1995లో వార్డు మెంబర్గా గెలిచిన ఆయన, 2005లో అప్పటి కాంగ్రెస్ ఎమ్మెల్యే స్వర్ణ సుధాకర్ రెడ్డి, హయాంలో సింగల్ విండో డైరెక్టర్ గా గెలిచారు, ప్రస్తుతం మంత్రి వాకిట శ్రీహరి శ్రీహరి ఆయాము లో అదృష్టవసత్తు ఆయనకు ఆత్మకూరు మార్కెటింగ్ వైస్ చైర్మన్ గా పదవి దక్కడం మాకు అంత ఆనందకరమని తెలిపారు, హర్షం వ్యక్తపరిచిన వారిలో జగన్మోహన్ రెడ్డి, జగదభి రామ్ రెడ్డి, శ్రీనివాస రెడ్డి, వివేకవర్ధన్ రెడ్డి, శరణప్ప, మాదిరెడ్డి రవీందర్ రెడ్డి, జి కృష్ణయ్య, మండల కాంగ్రెస్ శివ నాయకుడు అశోక్ గౌడ్, సంజీవరెడ్డి, ఎస్టిడి రవి, నర్వ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్దల అంజిరెడ్డి, గడ్డం నరసింహ, గోల్కొండ వెంకటేష్, జబ్బర్, సుధాకర్ రెడ్డి, రెడ్డి, నెట్టెంపాడు ఎంకటే, సుదర్శన్ గౌడ్, కార్యకర్తలు, హర్షం వ్యక్తం చేస్తూ కృష్ణారెడ్డికి అభినందనలు తెలిపారు.

# ఘనంగా లయన్స్ క్లబ్ 23వ నూతన కమిటీ ప్రమాణ స్వీకార వేడుకలు

**– మఖ్తల్ లయన్స్ క్లబ్ అధ్యక్షుడుగా సత్యాంజనేయులు**





హైదరాబాద్ జూలై 21 (సాక్ష్యం) లయన్స్ క్లబ్ మఖ్తల్ బీమా నూతన అధ్యక్షుడిగా సత్యాంజనేయులు ప్రమాణ స్వీకారం చేశారు. మఖ్తల్ పట్టణంలోని పట్టం రవి కన్వెన్షన్ హాల్లో 2025-26 సంవత్సరానికి గానూ జరిగిన 23వ లయన్స్ క్లబ్ మఖ్తల్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవ వేడుకల్లో భాగంగా అధ్యక్షుడిగా సత్యాంజనేయులు, సెక్రటరీగా అంజన్ ప్రసాద్, కోశాధికారిగా ఆడం సత్యనారాయణ ప్రమాణం చేశారు. కార్యక్రమానికి ఇన్స్టాలేషన్ ఆఫీసర్గా హరినారాయణ బట్టడ్, క్లబ్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ నటరాజ్, క్యాలెండర్ ఈవెంట్స్ చైర్మన్ నాగరాజ్, జోన్ చైర్మన్ సూగురు జైపాల్ రెడ్డి, ప్రోగ్రాం చైర్మన్ గవినోళ్ల గోపాల్ రెడ్డి, కోచర్ పర్సన్ కాకులారం అశోక్ ,డిస్టిక్ కోనేటర్ ఆత్మారావు ఎట్ కె, పాస్ట్ జడ్జీలు కొండయ్య, ఆశి రెడ్డి, డాక్టర్ శ్రీరామ్, కదుమూరు శ్రీనివాస్, ఎ.రవి కుమార్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. తొలుత మెల్విన్ జోన్స్ చిత్రపటానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. చిన్నారులు చేసిన భరతనాట్య నృత్యప్రదర్శన అందర్నీ ఆకట్టుకుంది.గతేడాది లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమాల గురించి పాస్ట్ ప్రెసిడెంట్ డివి చారి వివరించారు. అనంతరం నూతన కమిటీచే ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా స్థానిక వైద్యులకు డాక్టర్స్ డే సందర్భంగా శాలువా కప్పి జ్ఞాపికలు అందజేశారు. ఇక వర్షాల కారణంగా మట్టిళ్లలో ఇబ్బందులు పడుతున్న నిరుపేదలకు వర్షాలకు తడవకుండా పాలిథిన్ కవర్లను పంపిణీ చేశారు. అంతకుముందు ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు సుమారు 600 నోటుబుక్కులను పంపిణీ చేశారు. నూతన లయన్స్ క్లబ్ సభ్యులుగా వాకిటి రమేష్, డాక్టర్ మణికంఠ గౌడ్, డాక్టర్ రాజేష్ గౌడ్ ప్రమాణం చేశారు. నూతన కమిటీతోపాటు జాయింట్ సెక్రటరీగా మామిళ్ళ పృథ్వీరాజ్, ఫస్ట్ వైస్ ప్రెసిడెంట్ గా టి.నాగరాజు, సెకండ్ వైస్ ప్రెసిడెంట్ గా కావలి తాయప్ప, థర్డ్ వైస్ ప్రెసిడెంట్ గా జయశ్రీ టీచర్, మెంబర్ షిప్ కమిటీ చైర్ పర్సన్ గా కోళ్ల వెంకటేష్, మెంబర్ షిప్ కమిటీ ఉమెన్ చైర్ పర్సన్ గా అరుణ టీచర్, క్లబ్ మార్కెటింగ్ చైర్ పర్సన్ గా రవికుమార్ గౌడ్, అడ్మినిస్ట్రేటర్ గా వీరేశం, కోఆర్డినేటర్ గా గవినోళ్ల జయపాల్ రెడ్డి, సర్వీస్ చైర్పర్సన్ గా వాదిరాజ్, సేఫ్టీ ఆఫీసర్ గా పాపిరెడ్డి, ప్రోగ్రాం కోఆర్డినేటర్ గా కట్ట వెంకటేష్, వీఆర్వో గా చంద్రశేఖర్, టెయిల్ ట్విస్టర్ గా అరవింద్, లయన్ టేమర్ గా సాయి జ్యోతి వెంకటయ్య ప్రమాణం చేశారు. ఈ సందర్భంగా లయన్స్ పెద్దలు మాట్లాడుతూ... మెల్విన్ జోన్స్ సారథ్యంలో లయన్స్ క్లబ్ ఏర్పాటై ప్రస్తుతం 200 పైగా దేశాలకు విస్తరించి, లక్షలాదిమంది సభ్యులు ఉన్న అతిపెద్ద సేవా సంస్థ లయన్స్ క్లబ్ అని కొనియాడారు. మానవసేవయే మాధవసేవ అని, సేవ చేయడంలో ఉన్న గొప్పదనం అనుభవిస్తే గాని తెలియదని అన్నారు. ప్రతి ఒక్కరూ తమకు సాధ్యమైనంత వరకు ఇతరులకు సేవ చేస్తూ ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ఇతర లయన్స్ క్లబ్ సీనియర్ సభ్యులు ఫాస్ట్ ప్రెసిడెంట్, వై.వీరేశం,కర్ని స్వామి, బి. అంబాదాస్ రావు ,రాజశేఖర్ రెడ్డి అంజి రెడ్డి, శరణప్ప, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# బాలుడి ప్రాణాలు తీసిన.. ఇసుక.. గుంత

**– దుందుభి నదిలో ఈతకు వెళ్లి బాలుడి మృతి – మిడ్జిల్ మండలంలో ఘటన**

హైదరాబాద్ జూలై 21 (సాక్ష్యం) ఇందిరమ్మ ఇండ్ల కొరకు దుందుభి నదిలో తీసిన ఇసుక గుంత ఓ బాలుడి ప్రాణాలను మింగేసిన నియోజకవర్గంలోని ఘటన సోమవారం మిడ్జిల్ మండలం లో వల్లభురావు పల్లి గ్రామంలో చోటుచేసుకుంది. సోమవారం రాష్ట్ర వ్యాప్తంగా బోనాల పండుగ సందర్భంగా పాఠశాలకు సెలవు ఉండడంతో గ్రామానికి చెందిన జక్క సాయి 10 తన అన్నతో పాటు మరో ఇద్దరు స్నేహితులతో కలిసి దుందుభివాగులో గుంతలో ఉన్న నీటిలో సరదాగా ఈత కొట్టడానికి వెళ్లారు. ఈ క్రమంలోనే సాయి ఆ నీటిలోకి దూకి బయటికి రాలేదు ఇది గమనించిన సాయి అన్నతో పాటు స్నేహితులు ఆందోళనతో వాగు పరివాహక ప్రాంతంలో ఉన్న రైతులకు సమాచారం ఇవ్వగా రైతులు వచ్చి గుంతలోల నుండి బాలుని వెతికి బయటకి తీశారు అప్పటికే సాయి మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న మృతుడి తల్లిదండ్రులు జక్కా రఘు యాదమ్మ వాగులోని ఘటన స్థలానికి చేరుకొని అచేతనంగా పడి ఉన్న తమ కుమారుడిని చూసి బోరున విలపించారు ఘటనతో గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి.





## రిషబ్ పంత్ అంటే ఇంగ్లండ్ జట్టుకు కూడా భయం

ఇండియా, ఇంగ్లండ్ జట్ల మధ్య సిరీస్‌లో నాలుగో మ్యాచ్ జులై 23 నుంచి మాంచెస్టర్‌లో జరగనుంది. ఈ మ్యాచ్‌లో టీమిండియా ప్లేయింగ్ ఎలెవన్ ఎలా ఉంటుందనేది పెద్ద ప్రశ్నగా మారింది. గత మ్యాచ్‌లో వికెట్ కీపర్, బ్యాటర్ రిషబ్ పంత్ వేలికి గాయం కావడంతో అతను వికెట్ కీపింగ్ చేయలేకపోయాడు. ఇప్పుడు మాంచెస్టర్‌లో రిషబ్ పంత్ ఆటపై ఎటువంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. ఈ సిరీస్‌లో ఇప్పటివరకు టీమిండియా కెప్టెన్ శుభ్‌మన్ గిల్, రవీంద్ర జడేజా, జస్‌ప్రీత్ బుమ్రా ప్రదర్శన చాలా అద్భుతంగా ఉంది. అయితే టీమిండియా మాజీ క్రికెటర్ సంజయ్ మంజ్రేకర్ మాట్లాడుతూ.. ఇంగ్లండ్ జట్టు ఈ ముగ్గురితో కాదు.. మరో భారత ఆటగాడికి భయపడుతుందని అన్నారు. స్టార్ స్పోర్ట్స్‌తో సంజయ్ మంజ్రేకర్ మాట్లాడుతూ.. "పరిస్థితి ఎలా ఉన్నా రిషబ్ పంత్ తన శైలితో ఆడతాడు. అతనికి ఆ స్వేచ్ఛ ఇవ్వాలి. ఐదో స్థానంలో రిషబ్ పంత్ ప్రస్తుతం అతిపెద్ద ఆటగాడు. ప్రస్తుతం రిషబ్ పంత్ ఇంగ్లండ్ జట్టుకు కూడా భయం కలిగించే ఆటగాడు. మరోవైపు బ్యాటర్లు మంచి ప్రదర్శన చేయాలి. యశస్వి జైస్వాల్ తన ఫామ్‌ను సద్వినియోగం చేసుకోవాలి. గత మ్యాచ్‌లో ఎలా ఔటయ్యాడో ఆలోచించాలి?" అని సంజయ్ మంజ్రేకర్ అన్నారు.కెప్టెన్ శుభ్‌మన్ గిల్ గురించి సంజయ్ మంజ్రేకర్ మాట్లాడుతూ.. "శుభ్‌మన్ గిల్ పాత్ర కూడా చాలా ముఖ్యమైనది. లార్డ్స్‌లో గిల్ విఫలమైనప్పటికీ టీమిండియా బ్యాటింగ్ బాగానే ఉంది. టీమిండియా బ్యాటింగ్ పూర్తిగా శుభ్‌మన్ గిల్‌పై ఆధారపడకపోవడం మంచి విషయం." అని ఆయన అన్నారు.ఈ టెస్ట్ సిరీస్‌లో రిషబ్ పంత్ మంచి ఫామ్‌లో కనిపిస్తున్నాడు. ఇప్పటివరకు 6 ఇన్నింగ్స్‌లలో రిషబ్ పంత్ బ్యాట్ నుంచి 425 పరుగులు వచ్చాయి. లార్డ్స్ టెస్ట్ మొదటి ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్ చేస్తూ రిషబ్ పంత్ 74 పరుగులు చేశాడు. అయితే రెండో ఇన్నింగ్స్‌లో రిషబ్ పంత్ త్వరగా ఔటయ్యాడు. మొదటి ఇన్నింగ్స్‌లో వికెట్ కీపింగ్ చేస్తున్నప్పుడు రిషబ్ పంత్ వేలికి గాయం అయింది. రెండో ఇన్నింగ్స్‌లో రిషబ్ పంత్ వికెట్ కీలకమని ఇంగ్లండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ కూడా పేర్కొన్నాడు. రిషబ్ పంత్‌కు మ్యాచ్ గమనాన్ని ఎప్పుడైనా మార్చగల సామర్థ్యం ఉంది. మొదటి టెస్ట్ మ్యాచ్‌లో రిషబ్ పంత్ బ్యాట్ నుంచి అద్భుతమైన సెంచరీ వచ్చింది. ఈ కీలక మ్యాచ్‌కు ముందు రిషబ్ పంత్ పూర్తిగా ఫిట్‌గా ఉండాలని టీమిండియా, అభిమానులు కోరుకుంటున్నారు. ఈ కీలక మ్యాచ్‌లో రిషబ్ పంత్ ఆడటం చాలా అవసరం, ఎందుకంటే నాలుగో టెస్ట్ మ్యాచ్‌ను గెలిచి టీమిండియా సిరీస్‌ను 2-2తో సమం చేయాలని చూస్తోంది.

## టీమిండియాకి మరో ఫ్రంట్ లైన్ బౌలర్ అవసరం

### భారత వెటరన్ క్రికెటర్ రహానే వ్యాఖ్య

ఇంగ్లాండ్ తో జరుగుతున్న టెస్టు సిరీస్ లో భారత్ ప్రస్తుతం వెనుకంజలో ఉన్న సంగతి తెలిసిందే. ఐదు మ్యాచ్ ల ఈ సిరీస్ లో ఇంగ్లాండ్ 2-1తో ఆధిక్యంలో ఉంది. అయితే ఈనెల 23 నుంచి మాంచెస్టర్ లో జరిగే నాలుగో టెస్టులో విజయం సాధించాలంటే టీమిండియాలో కచ్చితంగా ఒక బిగ్ మార్పు జరగాల్సిందేనని వెటరన్ భారత క్రికెటర్ అజింక్య రహానే వ్యాఖ్యానించాడు. ముఖ్యంగా బౌలింగ్ విభాగాన్ని బలోపేతం చేయాలని పేర్కొన్నాడు. మూడో టెస్టులో ఎనిమిదో నెంబర్ వరకు బ్యాటింగ్ చేయగల ఆటగాళ్లను పెట్టుకుని 193 పరుగుల టార్గెట్ ను ఛేదించలేక టీమిండియా చతికిలపడింది. ముఖ్యంగా ముగ్గురు ఆల్ రౌండర్లతో ఆడటంతో అటు బ్యాటింగ్, ఇటు బౌలింగ్ లోనూ అంతగా సత్తా చాట లేక పోయింది. అందుచేత బౌలింగ్ విభాగాన్ని పటిష్టం చేసినట్లయితే బాగుంటుందని పేర్కొన్నాడు. భారత ప్లేయింగ్ లెవన్ లో కీలక మార్పు చేయాలని రహానే సూచించాడు. ముఖ్యంగా ఫ్రంట్ లైన్ బౌలర్ ను మరొకరిని ఆడించాలని పేర్కొన్నాడు. బ్యాటింగ్ లో విఫలమవుతున్న నితీశ్ రెడ్డి స్థానంలో ఏస్ స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ ను ఆడించాలని సూచించాడు.

ఇంగ్లాండ్ లో 20 వికెట్లను త్వరగా తీయగలిగితేనే విజయం సాధించే అవకాశముందని, మూడో టెస్టులో కేవలం ముగ్గురు మాత్రమే ఫ్రంట్లైన్ బౌలర్లు జస్‌ప్రీత్ బుమ్రా, ఆకాశ్ దీప్ సింగ్, మహ్మద్ సిరాజ్ లతో మాత్రమే ఆడింది. నితీశ్ తోపాటు రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్ లను ఆడించింది. అయితే వీరు ముగ్గురు బ్యాటింగ్ ఆల్ రౌండర్లే కావడం విశేషం.భారత హెడ్ కోచ్ గౌతం గంభీర్ కు ఆల్ రౌండర్లపై మక్కువ ఎక్కువ. అందుకే జట్టులో ముగ్గురు ఆల్ రౌండర్లు ఉన్నారని తెలుస్తోంది.



అయితే ఈ ముగ్గురిలో నితీశ్ బౌలింగ్ లో ఫర్వాలేదనిపిస్తుండగా, బ్యాటింగ్ లో తేలిపోయాడు. అటు జడేజా బ్యాటింగ్ లో ఆకట్టుకుంటున్నప్పటికీ, బౌలింగ్ లో అంతగా రాణించడం లేదు. ఇక సుందర్.. మాత్రం రెండు విభాగాల్లో ఉనికి చాటుకున్నాడు. దీంతో నాలుగో టెస్టులో టీమిండియా కూర్పుపై సందిగ్ధత ఏర్పడింది.
ఈ క్రమంలో పలువురు మాజీలు పలు రకాలుగా సలహాలు ఇస్తున్నారు. ఇక రెండో టెస్టులో ఓడిన ఇంగ్లాండ్ అద్భుతంగా పుంజుకుని, విజయం సాధించిందని రహానే ప్రశంసించాడు. ముఖ్యంగా జట్టు కెప్టెన్ బెన్ స్టోక్స్ వంద శాతం ఎఫర్ట్లు అన్ని విభాగాల్లో, మ్యాచ్ అంతటా కొనసాగించాడని పేర్కొన్నాడు. ముఖ్యంగా రిషభ్ పంత్ రనౌట్ విషయం ఈ విషయాన్ని నిరూపిస్తుందని పేర్కొన్నాడు. ఇక నాలుగో టెస్టులో గెలిచి, సిరీస్ నెగ్గాలని ఇంగ్లాండ్ సమరోత్సాహంతో ఉంది. మరోవైపు ఈ మ్యాచ్ లో ఇరుజట్లు తప్పనిసరిగా పలు మార్పులతో బరిలోకి దిగే అవకాశం ఉంది. స్పిన్నర్ షోయబ్ బషీర్ గాయపడటంతో అతని స్థానంలో మరో ఆటగాడిని ఇంగ్లాండ్ ఆడించబోతోంది. ఇక భారత్ కూడా మరో ఎగ్రస్టాబౌలర్ తో ఆడే అవకాశముంది. అలాగే వరుసగా విఫలం అవుతున్న కరుణ్ నాయర్ పై కూడా వేటు పడవచ్చు.



# మరో ఆసక్తికర పోరుకు టీమిండియా సిద్ధం

## మాంచెస్టర్ వేదికగా నేటినుండి నాలుగో టెస్ట్
## ఇంగ్లండ్‌తో అమీతుమీ తేల్చుకోనున్న భారత్

ఇంగ్లండ్‌తో ఐదు టెస్ట్‌ల అండర్సన్-టెండూల్కర్ ట్రోఫీలో 1-2తో వెనుకంజలో నిలిచిన టీమిండియా.. మరో ఆసక్తికర పోరుకు సిద్ధమైంది. బుధవారం నుంచి మాంచెస్టర్ వేదికగా జరిగే నాలుగో టెస్ట్‌లో ఆతిథ్య ఇంగ్లండ్‌తో అమీతుమీ తేల్చుకోనుంది. 11 ఏళ్ల తర్వాత మాంచెస్టర్ వేదికగా టీమిండియా టెస్ట్ మ్యాచ్ ఆడుతుంది. ఈ సిరీస్ ఆశలు సజీవంగా ఉండాలంటే ఈ మ్యాచ్‌లో టీమిండియా విజయం సాధించడం కీలకం. ఓడినా.. డ్రా అయినా సిరీస్ గెలిచే అవకాశాలను టీమిండియా కోల్పోతుంది. ఇంగ్లండ్ గడ్డపై టెస్ట్ సిరీస్ విజయం కోసం టీమిండియా గత 18 ఏళ్లుగా నిరీక్షిస్తోంది.
2007లో చివరిసారిగా భారత్.. ఇంగ్లండ్ గడ్డపై టెస్ట్ సిరీస్ గెలిచింది. అయితే మాంచెస్టర్‌లోని ఓల్డ్ ట్రాఫోర్డ్ మైదానంలో భారత్‌కు మెరుగైన రికార్డ్స్ లేవు. ఈ మైదానంలో భారత్ ఇప్పటి వరకు ఒక్క మ్యాచ్ కూడా గెలవలేదు. మొత్తం 9 మ్యాచ్‌లు ఆడిన భారత్ ఐదు మ్యాచ్‌లు డ్రా చేసుకొని నాలుగింటిలో ఓడింది. ఈ మ్యాచ్‌లో టీమిండియా విజయం సాధిస్తే 89 ఏళ్ల నిరీక్షణకు తెరపడనుంది. 1936లో మహరాజ కెప్టెన్సీలో భారత్ మాంచెస్టర్‌లో టీమిండియా తొలి మ్యాచ్ ఆడింది. అప్పటి నుంచి ఇప్పటి వరకు ఒక్కటి గెలవలేదు. నాలుగో టెస్ట్‌లోనూ టీమిండియా ఓటమిపాలైతే.. ఒకే వేదికగా 10 ప్లస్ మ్యాచ్‌లు ఆడి ఒక విజయం సాధించిన జట్టుగా అప్రతిష్టను మూటగట్టుకుంటుంది. ప్రస్తుతం భారత్ మాంచెస్టర్‌తో పాటు బార్బోడస్ వేదికగా తొమ్మిదేసి మ్యాచ్‌లు ఆడి ఒక్క విజయం సాధించలేదు.
మరే జట్టు కూడా ఇలాంటి ఫీట్ నమోదు చేయలేదు. ఈ జాబితాలో ప్రస్తుతం ఆస్ట్రేలియా, బంగ్లాదేశ్, శ్రీలంక భారత్‌తో సమంగా ఉన్నాయి. ఆస్ట్రేలియా.. కరాచీ వేదికగా 9 మ్యాచ్‌లు ఆడి ఐదింటిలో ఓడి 4 డ్రా చేసుకుంది. బంగ్లాదేశ్ ఢాకా వేదికగా 9 మ్యాచ్‌లు ఆడి ఏడింటిలో ఓడి 2 డ్రా చేసుకుంది. బార్బోడస్‌లో భారత్ 9 మ్యాచ్‌లు ఆడి ఏడింటిలో ఓడి 2 డ్రా చేసుకుంది.
మాంచెస్టర్‌లో భారత్ 9 మ్యాచ్‌లు ఆడి నాలుగింటిలో ఓడటంతో పాటు ఐదింటిలో ఓటమి తప్పించుకుంది. శ్రీలంక లండన్ వేదికగా 9 మ్యాచ్‌లు ఆడి మూడింటిలో ఓడి 6 డ్రా చేసుకుంది.

## బీసీసీఐ ప్రెసిడెంట్ రేసులో ఆ ఇద్దరు?

బీసీసీఐ అధ్యక్షుడు రోజర్ బిన్నీకి జులై 19తో 70ఏళ్లు నిండాయి. దీంతో బోర్డు రాజ్యాంగం ప్రకారం గరిష్ఠ వయోపరిమితి దాటడంతో బిన్నీ తన పదవికి అనర్హుడవుతారు. ఈ నేపథ్యంలో సెప్టెంబర్ లో జరిగే వార్షిక సర్వసభ్య సాధారణ సమావేశం..వరకు బిన్నీ కొనసాగుతాడా లేదా ఉపాధ్యాక్షుడు రాజీవ్ శుక్లాకు తాత్కాలికంగా బాధ్యతలు అప్పగించి ఆయన తప్పుకుంటాడా అనే విషయంపై ఇప్పుడు ఉత్కంఠ నెలకొంది.



అంతేకాదు జాతీయ క్రీడా బిల్లు ముసాయిదా రూపంలో మరో ట్విస్ట్ బిన్నీకి అనుకూలంగా మారే ఛాన్స్ కనిపిస్తోంది. సోమవారం నుంచి జరిగే పార్లమెంట్ సమావేశాల్లో నూతన క్రీడా బిల్లును ప్రవేశపెడతారు. ఈ డ్రాఫ్ట్ ప్రకారం పాలకుల వయోపరిమితిని 70 నుంచి 75ఏళ్లకు పెంచాలని ప్రతిపాదించారు. ఒకవేళ ఈ బిల్లు ఆమోదం పొందినట్లయితే..జాతీయ క్రీడా సమాఖ్యలకు అన్నింటికీ ఈ నిబంధన వర్తిస్తుంది.బీసీసీఐ కూడా ఎన్ఎస్ఎఫ్ కావడంతో చట్టం ప్రకారం నడుచుకోవాల్సిందే. అంతర్జాతీయ క్రికెట్ మండలి నిబంధనల్లో కూడా ఎక్కడా వయోపరిమితులను విధించలేదు. ఇలా చూస్తే బోర్డు అధ్యక్షుడిగా బిన్నీ మరో 5ఏళ్లు కొనసాగే అవకాశం ఉంటుంది. ఇదే విషయంపై బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా, న్యాయనిపుణులతో బిన్నీ ఈపాటికే చర్చించినట్లు తెలుస్తోంది. మరోవైపు బోర్డులో చక్రం తిప్పగల పెద్దలు కూడా మరో 3ఏళ్లు బిన్నీనే కొనసాగించాలని భావిస్తున్నారట. కొందరు మాత్రం కొత్త బిల్లు వచ్చేంత వరకు శుక్లాకు తాత్కాలిక బాధ్యతలు అప్పగించాలనుకుంటున్నారట.

## టీమిండియాకు గాయాల బెడద

ఇంగ్లాండ్ పర్యటనలో టీమిండియా ప్లేయర్లు గాయాల బెడద వెంటాడుతోంది. ఇప్పటికే టెస్ట్ సిరీస్‌లో 2-1 తేడాతో



వెనుకబడిన భారత్‌కు స్టార్ ప్లేయర్ల గాయాలపాలు కావడం మరింత ఆందోళనకు గురిచేస్తోంది. టెస్ట్‌ల్లో అరంగేట్రం కోసం చూస్తున్న అర్ష్‌దీప్ సింగ్ ప్రాక్టీస్ సెషన్‌లో బౌలింగ్ చేస్తుండగా.. చేతికి గాయమైనట్లు తెలుస్తోంది. స్టార్ ఆల్‌రౌండర్ నితీశ్ కుమార్ రెడ్డి కూడా గాయపడినట్లు సమాచారం. ఆదివారం జిమ్‌లో కసరత్తులు చేస్తున్న సమయంలో లిగమెంట్ దెబ్బతిన్నట్లు తెలుస్తోంది. దీంతో అర్ధాంతరంగా భారత్‌కు వస్తున్నట్లు చెబుతున్నారు. ఈ సిరీస్‌లో రెండు టెస్టులు ఆడిన నితీశ్ కుమార్ రెడ్డి.. బౌలింగ్‌లో మూడు వికెట్లు తీయగా, బ్యాటింగ్‌లో 45 పరుగులు చేశాడు. ముఖ్యంగా మూడో టెస్ట్‌లో మంచి ప్రదర్శనతో ఆకట్టుకున్నాడు. బౌలింగ్‌లో కీలక వికెట్లు తీయడంతోపాటు బ్యాటింగ్‌లో పర్వాలేదనిపించాడు. ఈ నేపథ్యంలోనే అన్షుల్ కాంబోజ్‌కు బీసీసీఐ పిలుపునిచ్చింది. మరోవైపు రెండో టెస్ట్‌లో అదరగొట్టిన ఆకాశ్‌దీప్ సైతం గాయపడినట్లు వార్తలు వస్తున్నాయి. దీంతో నాలుగో టెస్ట్‌లో అతడు ఆడేది అనుమానంగా మారింది. ఈ ముగ్గురి ప్లేయర్ల గాయాల గురించి బీసీసీఐ ఇంకా అధికారికంగా ప్రకటించలేదు. పనిభారం కారణంగా జస్ప్రీత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్‌కు విశ్రాంతినివ్వాలని డిమాండ్లు వస్తున్న నేపథ్యంలో కీలక ఆటగాళ్ల గాయాలు తలనొప్పిగా మారాయి. ఇప్పటికే మూడో టెస్ట్‌లో గాయపడిన రిషభ్‌పంత్ ఇంకా పూర్తి కోలులేదని సమాచారం. నాలుగో టెస్ట్‌లో స్పెషలిస్ట్ బ్యాటర్‌గా దిగుతాడని చెబుతున్నారు. కరుణ్ నాయర్ వరుసగా మూడు టెస్ట్‌ల్లో విఫలం కావడంతో సాయిసుదర్శన్ లేదా అభిమాన్యు ఈశ్వరన్‌ను తుది జట్టులో తీసుకోవాలని మాజీలు సూచిస్తున్నారు. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ లేకపోవడంతో ఈ సిరీస్ ప్రారంభానికి ముందు ఇంగ్లాండ్ ముందు భారత్ కనీసం నిలుస్తుందా..? అని అందరూ అనుమానం వ్యక్తం చేశారు. అయితే ఈ అనుమానాలన్ని పటాపంచల్ చేస్తూ తొలి టెస్ట్‌లోనే టీమిండియా అదరగొట్టింది. గెలుపు అవకాశాలను సృష్టించుకుని.. నాలుగు రోజులు ఆధిపత్యం చెలాయించి చివరి రోజూ అనూహ్యంగా ఓటమిపాలైంది. ఇక రెండో టెస్ట్‌లో ఇంగ్లాండ్‌కు చుక్కలు చూపిస్తూ.. భారీ తేడాతో విజయం సాధించింది. మూడోటెస్ట్‌లోనూ అద్భుతంగా పోరాడింది. గెలుపు అంచుల వరకు వచ్చి.. చివరకు 22 పరుగుల తేడాతో ఓడిపోయింది. దీంతో సిరీస్‌లో నిలవాలంటే నాలుగో టెస్ట్‌లో భారత్ కచ్చితంగా గెలిచి తీరాల్సిందే. ఇలాంటి తరుణంలో ఆటగాళ్లు గాయాలు కావడంతో తుది జట్టు ఎలా ఉంటుందని ఉత్కంఠ నెలకొంది. బ్యాటింగ్ వరకు పెద్దగా సమస్యలు లేకపోయినా.. బౌలింగ్‌లో ఎవరిని తీసుకుంటారనేది ఆసక్తికరంగా మారింది. మాంచెస్టర్ వేదికగా ఈ నెల 23వ తేదీ నుంచి నాలుగో టెస్ట్ మొదలుకానుంది.

## ఫిడే మహిళల వరల్డ్ కప్ సెమీఫైనల్లోకి కోనేరు హంపి

భారత చెస్ ప్లేయర్, ఇంటర్నేషన్ గ్రాండ్ మాస్టర్ కోనేరు హంపి ఫిడే మహిళల చెస్ వరల్డ్ కప్ సెమీఫైనల్ చేరిన తొలి భారత క్రీడాకారిణిగా నిలిచారు. క్వార్టర్ ఫైనల్లో 1.5-0.5 పాయింట్ల తేడాతో చైనా ప్లేయర్ యుక్సిన్ సాంగ్ పై తెలుగు తేజం కోనేరు హంపి విజయం సాధించి ఫిడే మహిళల చెస్ వరల్డ్ కప్ సెమీఫైనల్లోకి దూసెకెళ్లారు. శనివారం జరిగిన తొలి గేమ్ లో గెలిచిన కోనేరు హంపి, నిన్న జరిగిన రెండో గేమ్ డ్రా చేసుకున్నారు. సెమీఫైనల్లో కోనేరు హంపి చైనా ప్లేయర్, టాప్ సీడ్ లీ టింజీతో తలపడతారు. మరోవైపు మరో క్వార్టర్ ఫైనల్లో 2-0తో జార్జియాకు చెందిన ననా జాగ్నిడ్జెపై లీ టింజీ విజయం సాధించింది. గత ఏడాది ప్రపంచ ర్యాపిడ్ చెస్ ఛాంపియన్‌గా హంపి నిలిచారు. ఫిడే మహిళల వరల్డ్ కప్ సెమీఫైనల్స్‌కు చేరుకున్న తొలి భారతీయురాలిగా నిలిచిన కోనేరు హంపిపై ప్రశంసల వర్షం కురుస్తోంది. ఏపీ సీఎం చంద్రబాబు, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తెలుగు తేజం కోనేరు హంపిని అభినందించారు. ఆమె సెమీఫైనల్లోనూ విజయం సాధించాలని ఆకాంక్షించారు. చెస్ వరల్డ్ కప్ విజేతగా అవతరించాలని, భవిష్యత్తులోనూ మరిన్ని విజయాలు సాధించి తెలుగు వారితో పాటు దేశానికి గర్వకారణంగా నిలవాలని తెలుగు రాష్ట్రాల సీఎంలు ఆకాంక్షించారు. ఫిడే ఉమెన్స్ వరల్డ్ కప్ సెమీ ఫైనల్ కు చేరిన గ్రాండ్ మాస్టర్ కోనేరు హంపికి నా ప్రత్యేక అభినందనలు. ఈ వరల్డ్ కప్ లో సెమీఫైనల్స్ చేరిన తొలి భారతీయ మహిళ కోనేరు హంపి కావడం తెలుగు ప్రజలకు గర్వకారణం. హంపి విజయం సాధించాలని మనసారా కోరుకుంటున్నానని రేవంత్ రెడ్డి అన్నారు. ఇద్దరు భారత క్రీడాకారిణులు దివ్య దేశ్‌ముఖ్, ద్రోణవల్లి హారికల మధ్య క్వార్టర్ ఫైనల్స్ నేడు ట్రైబ్రేక్ లో తేలనుంది. వీరి మధ్య జరిగిన రెండు గేమ్స్ డ్రాగా ముగియడంతో ట్రై బ్రేక్ తో ఫలితం తేల్చనున్నారు. మరో భారత క్రీడాకారిణి వైశాలి టోర్నీ నుంచి ఇప్పటికే వైదొలిగింది. క్వార్టర్ ఫైనల్స్ లో వైశాలిపై 0.5 1.5 తేడాతో తాన్ జ్యోంగి విజయం సాధించింది. మహిళల క్యాండిడేట్స్ టోర్నీకి అర్హత సాధించాలంటే తొలి మూడు స్థానాల్లో నిలవాల్సి ఉంటుంది.





## సొంతగడ్డపై అదరగొట్టిన బంగ్లాదేశ్

### 7 వికెట్ల తేడాతో పాకిస్థాన్‌ను మట్టికరిపించిన బంగ్లాదేశ్

సొంతగడ్డపై బంగ్లాదేశ్ అదరగొట్టింది. ఇటీవల శ్రీలంకతో టీ20 సిరీస్ నెగ్గిన బంగ్లా తాజాగా పాకిస్థాన్‌తో సిరీస్‌ను కూడా ఘనంగా ఆరంభించింది. మూడు టీ20ల సిరీస్‌లో భాగంగా జరిగిన తొలి మ్యాచ్‌లో బంగ్లాదేశ్ 7 వికెట్ల తేడాతో పాకిస్థాన్‌ను మట్టికరిపించింది. దీంతో బంగ్లాదేశ్ సిరీస్‌లో లీడ్‌లోకి దుసుకెళ్లగా, పాకిస్థాన్ ఖాతాలో అత్యంత చెత్త రికార్డు చేరింది.ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన పాకిస్థాన్ 19.3 ఓవర్లలో 109 పరుగులకే ఆలౌటైంది. బంగ్లా బౌలర్ల దెబ్బకు పాక్ బ్యాటర్లు విలవిల్లాడారు. ఓపెనర్ ఫకర్ జమాన్ (44 పరుగులు) టాప్ స్కోరర్. ఈ మ్యాచ్‌లో పాకిస్థాన్‌లో ముగ్గురు బ్యాటర్లే రెండంకెల స్కోర్ సాధించారు. మిగతా ప్లేయర్లంతా సింగిల్ డిజిట్ స్కోరుకే పరిమితమయ్యారు. ఈ క్రమంలోనే పాక్ చెత్త రికార్డు నమోదు చేసింది. టీ20 చరిత్రలో తొలిసారి బంగ్లాదేశ్ చేతిలో ఆలౌట్ అయ్యింది.గతంలో పాకిస్థాన్-బంగ్లాదేశ్ ఈ మ్యాచ్ కాకుండా 22సార్లు టీ20 ఫార్మాట్‌లో తలపడ్డాయి. ఇందులో అత్యధికంగా పాక్ 19సార్లు నెగ్గగా, బంగ్లాదేశ్ 3 మ్యాచ్‌ల్లో విజయం సాధించింది. కానీ గతంలో పాక్‌ను బంగ్లాదేశ్ ఎప్పుడు కూడా ఆలౌట్ చేయలేదు. పాక్ జట్టులోని పదికి పది వికెట్లు నేలకూల్చడం బంగ్లాదేశ్‌కు ఇదే తొలిసారి కావడం విశేషం.మ్యాచ్ విషయానికొస్తే, ఛేదనలో బంగ్లాకు కూడా పాక్ గట్టి షాక్ ఇచ్చింది. 7 పరుగులకే రెండు కీలక వికెట్లు పడగొట్టి మ్యాచ్‌పై ఆసక్తి పెంచింది. బౌలర్ సల్మాన్ మిర్జా తంజీద్ హసన్ తమిమ్ (1), లిట్టన్ దాస్ (1)ను పెవిలియన్ పంపి పాక్‌కు బ్రేక్ ఇచ్చాడు. కానీ, పర్వేజ్ హొసన్ (56 పరుగులు), తౌహిత్ హ్రిదయ్ (36) బంగ్లాను ఆదుకున్నారు. ఈ ఇద్దరూ మూడో వికెట్‌కు 73 పరుగులు జోడించి మ్యాచ్‌ను తమవైపునకు తిప్పుకున్నారు. 12.3 ఓవర్ వద్ద హ్రిదయ్ ఔటైనా, జెకర్ అలీ (15)తో కలిసి పర్వేజ్ మ్యాచ్ పూర్తి చేశాడు. 110 పరుగుల లక్ష్యాన్ని బంగ్లాదేశ్ 15.3 ఓవర్లలోనే అందుకుంది.

# నాకు అన్నం పెట్టిన సినీ పరిశ్రమకు, నన్ను నమ్మిన నిర్మాతకు నేను అండగా ఉంటాను

## 'హరి హర వీరమల్లు' ప్రెస్ మీట్ లో పవర్ స్టార్ పవన్ కళ్యాణ్

## ప్రాంతీయ సినిమాని జాతీయ స్థాయికి తీసుకెళ్లిన వ్యక్తి ఎ.ఎం. రత్నం గారు: పవర్ స్టార్ పవన్ కళ్యాణ్





పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అభిమానులతో పాటు సినీ ప్రియులంతా ఎంతగానో ఎదురుచూస్తున్న చిత్రం 'హరి హర వీరమల్లు'. ధర్మం కోసం పోరాడే యోధుడి పాత్రలో పవన్ కళ్యాణ్ కనువిందు చేయనున్నారు. ప్రముఖ నిర్మాత ఎ.ఎం. రత్నం సమర్పణలో మెగా సూర్య ప్రొడక్షన్ పతాకంపై ఎ. దయాకర్ రావు భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్న ఈ పీరియాడికల్ డ్రామాకు ఎ.ఎం. జ్యోతి కృష్ణ, క్రిష్ జాగర్లమూడి దర్శకులు. నిధి అగర్వాల్, బాబీ డియోల్ ముఖ్య పాత్రలు పోషించారు. జూలై 24న విడుదల కానున్న 'హరి హర వీరమల్లు' సినిమాపై అంచనాలు భారీగా ఉన్నాయి. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలకు, పాటలకు విశేష స్పందన లభించింది. ముఖ్యంగా ఇటీవల విడుదలైన ట్రైలర్ తో సినిమాపై అంచనాలు రెట్టింపు అయ్యాయి. తాజాగా చిత్రం బృందం ఘనంగా పాత్రికేయుల సమావేశం నిర్వహించింది.

ఈ సందర్భంగా పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ, "మీడియా మిత్రులతో రాజకీయాల పరంగా చర్చించాను కానీ, ఇలా ఒక సినిమా కోసం పెద్దగా మాట్లాడలేదు. సినిమాకి సంబంధించి మాట్లాడటానికి నేను మొహమాటపడతాను. సినిమాని ఎలా ప్రమోట్ చేసుకోవాలో నాకు తెలియదు. పని చేయడం తెలుసు తప్ప.. ఇంత చేశాను, అంత చేశాను అని చెప్పుకోవడం నాకు ఇబ్బందిగా ఉంటుంది. నేను అనుకోకుండా నటుడిని, సాంకేతిక నిపుణుడిని అయ్యాను. సినిమా గురించి మీడియాతో మాట్లాడకపోవడానికి నాకు పొగరో, అహంకారమో కారణం కాదు. సినిమా గురించి చెప్పుకోవడానికి నాకు ఇబ్బందిగా ఉంటుంది. కానీ, ఈ ప్రెస్ మీట్ ఎందుకు పెట్టానంటే.. ఎ.ఎం. రత్నం గారి కోసం పెట్టాను. సినిమా బతకాలి. సాయంత్రం ప్రీ రిలీజ్ ఈవెంట్ పెట్టుకొని ఇప్పుడు ప్రెస్ మీట్ ఎందుకు పెట్టామంటే.. ఈవెంట్ తర్వాత మళ్ళీ మీడియా మిత్రులతో మాట్లాడే అవకాశం రాదేమో అనే ఉద్దేశంతో పెట్టడం జరిగింది. అజ్ఞాతవాసి సినిమాలో త్రివిక్రమ్ గారు ఒక మాట రాశారు. "ఒక చిన్నపాటి సౌకర్యం కోసం ఒక యుద్ధమే చేయాల్సి వస్తుంది". అలాంటిది ఒక సినిమా చేయడమంటే ఎన్ని యుద్ధాలు చేయాలి. ఆర్థికంగా కావచ్చు, సృజనాత్మకంగా కావచ్చు. నేను సినిమాల్లోకి రాకముందు ఎ.ఎం. రత్నం గారి లాంటి వ్యక్తి నా నిర్మాత అయితే బాగుండు అనుకునేవాడిని. ప్రాంతీయ సినిమాని జాతీయ స్థాయికి తీసుకెళ్లిన వ్యక్తి ఆయన. తమిళ సినిమాలను తెలుగులో విడుదల చేసి, స్ట్రయిట్ సినిమాల స్థాయిలో ఆడించి సత్తా చూపించిన వ్యక్తి. ఫిల్మ్ ఇండస్ట్రీ క్రియేటివ్ పొటెన్షియాలిటీ పెంచిన వ్యక్తి. ఈ సినిమా చాలా ఒడిదుడుకులు ఎదుర్కొంది. రెండు కరోనా పరిస్థితులు ఎదుర్కొంది. క్రియేటివ్ గా కొంత ఇబ్బంది ఎదుర్కొంది. ఏం చేసినా, ఎన్ని ఎదురైనా సినిమా బాగా రావాలని అనుకుంటాం. ఈ సినిమాకి ప్రత్యేకించి ఎ.ఎం. రత్నం గారి తపన చూశాను. ముఖ్యంగా నేను రాజకీయాల్లోకి వెళ్ళిపోయి.. దర్శకత్వానికి, క్రియేటివ్ పార్ట్ కి దూరమైన తర్వాత.. నా ప్రధాన దృష్టి రాజకీయాలపై ఉన్న సమయంలో.. నా దగ్గరకు వచ్చి మళ్ళీ మీరు సినిమా చేయాలని అడిగినప్పుడు నా బెస్ట్ ఇచ్చాను నేను. ప్రస్తుతం నేను టైం ఇవ్వలేను. అలాంటిది నేను ఒక్క క్లైమాక్స్ కే దాదాపు 57 రోజులు షూట్ చేయాల్సి వచ్చింది. మే నెలలో మండుటెండలో షూట్ చేశాము. నేను ఎప్పుడో దేశ విదేశాల్లో నేర్చుకున్న మార్షల్ ఆర్ట్స్ ఇప్పుడు నాకు ఈ సినిమాకి పనికొచ్చాయి. కొరియోగ్రాఫర్స్ తో కూర్చొని క్లైమాక్స్ ను ప్రత్యేకంగా రూపొందించాము. సినిమాకి ఇదే ఆయువుపట్టు. సినిమా గురించి క్లుప్తంగా చెప్పాలంటే.. కృష్ణా నది తీరంలో కొల్లూరులో దొరికిన కోహినూర్ వజ్రం.. హైదరాబాద్ సుల్తాన్ల దగ్గరకు ఎలా వచ్చింది? ఆ తర్వాత ప్రయాణం ఎలా జరిగింది? ఈ నేపథ్యంలో జరిగే కథ ఉంది. దీనికి పునాది వేసింది క్రిష్ జాగర్లమూడి గారు. ఒక మంచి కాన్సెప్ట్ తో వచ్చారు. ఆయన, రత్నం గారు వచ్చి ఈ కథ చెప్పినప్పుడు నచ్చి వెంటనే ఓకే చేశాను. అయితే కరోనా అనేది సినిమాపై తీవ్ర ప్రభావం చూపించింది. నేను ఎ.ఎం. రత్నం గారిని దగ్గరనుండి చూశాను. ఒకప్పుడు ఆయన వెంట నిర్మాతలు, డిస్ట్రిబ్యూటర్లు, హీరోలు, దర్శకులు తిరిగేవారు. ఖుషి సినిమా సమయంలో మాకు ఒక నెల ముందే ప్రీ ప్రొడక్షన్ అయిపోయింది. మాకు అంత సౌకర్యాన్ని ఇచ్చారు. అలాంటి వ్యక్తి నలిగిపోతుంటే నాకు బాధేసింది. ఇది డబ్బు గురించో, విజయం గురించో కాదు.. మన వాళ్ళ కోసం, సినీ పరిశ్రమ కోసం నమ్మి నిలబడటం. కొన్ని కారణాల వల్ల క్రిష్ గారు ఈ సినిమా పూర్తి చేయలేకపోయినప్పటికీ.. ఒక మంచి కాన్సెప్ట్ తో ఈ సినిమాకి పునాది వేసిన ఆయనకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు. నేను ఖుషి సినిమా చేస్తున్న సమయంలో జ్యోతికృష్ణ లండన్ లో ఫిల్మ్ మేకింగ్ కోర్స్ చేశారు. ఆయనతో మాట్లాడుతుంటే సెన్సిబుల్ డైరెక్టర్ అనిపించింది. ఈ సినిమా అసలు పూర్తవుతుందా లేదా అని మాటలు వినిపిస్తున్న సమయంలో.. మాకు ప్రాణవాయువు ఇచ్చిన వ్యక్తి కీరవాణి గారు. నేను ఎప్పుడు సినిమా క్వాలిటీ మీద దృష్టి పెడతాను తప్ప.. సినిమా గురించి పెద్దగా మాట్లాడను. కానీ, ఈ సినిమాకి మాట్లాడటం అవసరం అనిపించింది. నిర్మాతలు కనుమరుగు అవుతున్న ఈ సమయంలో ఒక బలమైన సినిమా తీసి, ఒడిదుడుకులు తట్టుకొని నిలబడిన నిర్మాతకు అండగా ఉండాలనే ఉద్దేశంతో.. నా బిజీ షెడ్యూల్ వదిలేసి, ప్రత్యర్థులు నన్ను విమర్శిస్తున్నా ఇక్కడికి వచ్చాను. ఎందుకంటే సినీ పరిశ్రమ నాకు అన్నం పెట్టింది. ఇక్కడ ఎందరో మీడియా మిత్రులు నాకు వ్యక్తిగతంగా తెలుసు. సినిమా అంటే నాకు అపారమైన గౌరవం. రత్నం గారి లాంటి నిర్మాత ఇబ్బంది పడకూడదని.. ఈ సినిమాని నేను నా భుజాలపైకి తీసుకున్నాను. రత్నం గారు, జ్యోతికృష్ణ గారు, మనోజ్ పరమహంస గారు నిద్రలు మానుకొని మరీ ఈ సినిమా కోసం కష్టపడ్డారు. అలాగే నిధి అగర్వాల్ సినిమా ప్రమోషన్ బాధ్యతను తీసుకున్నారు. ఈ సినిమా అనాథ కాదు.. నేనున్నాను అని చెప్పడానికి వచ్చాను ఈరోజు. కోట్లాది మంది ప్రజలకు అండగా ఉండేవాడిని, దేశంలో ఉన్న సమస్యలకు స్పందించేవాడిని.. అలాంటిది నా సినిమాని నేను ఎందుకు వదిలేస్తాను. ఒక చిన్న మేకప్ మ్యాన్ స్టార్ట్ అయ్యి.. దర్శకుడిగా, రచయితగా, నిర్మతగా అంచలంచెలుగా ఎదుగుతూ ఈ స్థాయికి వచ్చారు రత్నం గారు. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా, ఎవరెన్ని ఇబ్బందులు పెట్టిన మౌనంగా ఉంటారు. కులం, మతం, ప్రాంతంతో సంబంధం లేకుండా.. ప్రతిభ ఉంటే ఎవరైనా సినీ రంగంలో రాణించవచ్చు. అందుకే సినీ పరిశ్రమ అంటే నాకు అంత గౌరవం. సినిమా చేయడం అనేది ఒక యజ్ఞం లాంటిది. డబ్బులు మిగులుతాయో లేదో కూడా తెలీదు. రత్నం గారు మంచితనం గురించి, ఆయన చేసిన మంచి సినిమా గురించి చెప్పడానికి ఇక్కడికి వచ్చాను. నేను డిప్యూటీ సీఎం అయిన తర్వాత.. పాలనా సమయానికి ఇబ్బంది కలగకుండా, నా వ్యక్తిగత సమయాన్ని ప్రతి రోజూ రెండు గంటలు కేటాయించాను. అందుకు తగ్గట్టుగా జ్యోతికృష్ణ, పరమహంస గారు షూట్ ని ప్లాన్ చేశారు. అవుట్ పుట్ అద్భుతంగా వచ్చింది. ప్రతి సీన్ ని ఎలా చేయబోతున్నామో జ్యోతికృష్ణ ముందే ప్రీ విజువలైజ్ చూపించారు. ఆయన సత్తా ఉన్న దర్శకుడు. సాంకేతిక విభాగాల మీద మంచి పట్టుంది. అలాంటి వ్యక్తికి మనోజ్ పరమహంస గారు తోడయ్యారు. రత్నం గారి అనుభవంతో వీరిద్దరూ కలిసి సినిమాని గొప్పగా మలిచారు. నాకు ఇష్టమైన నిర్మాత, తెలుగు పరిశ్రమకు అండగా ఉన్న నిర్మాత రత్నం గారి బెస్ట్ ఇవ్వాలి అనుకున్నాను. ఫిల్మ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గా రత్నం గారి పేరుని ముఖ్యమంత్రి చంద్రబాబు గారికి నేను ప్రతిపాదించాను. నా నిర్మాత అని కాదు.. ఇలాంటి వ్యక్తి ఉంటే సినీ పరిశ్రమ బాగుంటుందని ప్రతిపాదించాను. థియేటర్ కి వచ్చిన ప్రేక్షకులందరికీ ఈ సినిమా ఓ మంచి అనుభూతిని ఇస్తుందని నేను నమ్ముతున్నాను. సినిమా అనేది మా జీవితంలో ఎంతో కొంత ప్రభావాన్ని చూపించాలి. అలాంటి ప్రభావాన్ని, ఎనర్జీని ఇచ్చే సినిమా అవుతుందని ఆశిస్తున్నాను." అన్నారు.

# అన్ బిలీవబుల్ మేకోవర్, బీస్ట్ మోడ్‌లోకి మారిన గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, 'పెద్ది' నెక్స్ట్ షెడ్యూల్ రేపటి నుంచి ప్రారంభం

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ 'పెద్ది' కోసం తన బెస్ట్ ఎఫర్ట్స్ పెడుతున్నారు. నేషనల్ అవార్డ్ విన్నింగ్ ఫిలిం మేకర్ బుచ్చి బాబు సానా దర్శకత్వం వహిస్తున్నారు. ప్రముఖ పాన్-ఇండియా నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పణలో విజనరీ వెంకట సతీష్ కిలారు తన ప్రతిష్టాత్మక బ్యానర్ వృద్ధి సినిమాస్ బ్యానర్ పై భారీ స్థాయిలో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇప్పటికే సినిమా ఫస్ట్ షాట్ గ్లింప్స్ తో దేశవ్యాప్తంగా హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది.

ఈ చిత్రం కీలకమైన, లెన్తీ షెడ్యూల్ రేపు ప్రారంభం కానుంది. ఈ కీలకమైన ఫేజ్ కి ముందు రామ్ చరణ్ ఈ పాత్ర కోసం నెవర్ బిఫోర్ అవతార్ లోకి మారారు. పవర్‌ఫుల్ లుక్‌కి ఫిట్ అవడానికి ఫిజికల్ గా ట్రాన్స్ ఫర్మేషన్ అయ్యారు. కంటిన్యూగా కసరత్తులు చేస్తూ, డెడికేషన్‌తో ఫిజిక్‌ను సాలిడ్ గా తీర్చిదిద్దుకున్నారు. జిమ్‌లో తీసిన ఫోటో చూస్తే... రగ్గ్డ్ బీర్డ్, ముడివేసి వేసిన జుట్టు, స్ట్రాంగ్ బాడీతో లుక్ అదిరిపోయింది. ఈ మార్పు కేవలం లుక్ కోసమే కాదు, పాత్రపై అతని అంకితభావానికి నిదర్శనం. గ్రీక్ గాడ్ లా కనిపిస్తున్న చరణ్ రెగ్యులర్ మోడ్ వదిలేసి బీస్ట్ మోడ్‌లోకి ఫుల్ గా మారిపోయారు.



చరణ్ పుట్టిన రోజు మార్చి 27న విడుదల కానున్న పెద్ది, తన కెరీర్‌లో అత్యంత ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్టులలో ఒకటిగా ఇప్పటికే సెన్సేషన్ క్రియేట్ చేసింది. ఇప్పుడు చరణ్ ఇంటెన్స్ ట్రైనింగ్ చేస్తుండడంతో, ఫ్యాన్స్ లో చాలా క్యురియాసిటీ నెలకొంది.

ఈ చిత్రం నుంచి కన్నడ సూపర్‌స్టార్ శివ రాజ్‌కుమార్ ఫస్ట్ లుక్ కూడా ఇటీవల అతని పుట్టినరోజున విడుదలైంది. ఈ చిత్రంలో జాన్వి కపూర్ కథానాయికగా నటించగా, జగపతి బాబు, దివ్యేందు శర్మ కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

ఈ చిత్రానికి ప్రఖ్యాత సినిమాటోగ్రాఫర్ ఆర్ రత్నవేలు డీవోపీగా పని చేస్తున్నారు. ఆస్కార్ అవార్డు గ్రహీత మాస్ట్రో ఎ.ఆర్. రెహమాన్ సంగీతం అందిస్తున్నారు. జాతీయ అవార్డు గ్రహీత నవీన్ నూలి ఎడిటర్.

రామ్ చరణ్ పుట్టినరోజు మార్చి 27, 2026న ఈ చిత్రం విడుదల కానుంది.

# వరుణ్ తేజ్, మేర్లపాక గాంధీ, UV క్రియేషన్స్, ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్టైన్మెంట్, ఎస్ థమన్ #VT15 శరవేగంగా జిరుగుతున్న మ్యూజిక్ సెషన్స్ - త్వరలో టైటిల్, ఫస్ట్ లుక్



మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ మోస్ట్ ఎవైటెడ్ మూవీ#VT15, టాలెంటెడ్ డైరెక్టర్ మేర్లపాక గాంధీ డైరెక్షన్‌లో, UV క్రియేషన్స్, ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్లపై భారీ బడ్జెట్‌తో గ్రాండ్‌గా రూపొందుతోంది. ఈ సినిమా వరుణ్ కెరీర్‌లోనే వెరీ స్పెషల్, ఎక్సయిటింగ్ ప్రాజెక్ట్‌గా ఉండబోతోంది. హారర్-కామెడీ, ఇండియన్ & కొరియన్ బ్యాక్డ్రాప్, యూనిక్ కాన్సెప్ట్‌తో తెరకెక్కుతోంది. ఇప్పటికే ఇండియా, విదేశాల్లో మూడు మేజర్ షెడ్యూల్స్ కంప్లీట్ చేసి, గ్రాండ్ విజువల్స్‌ని క్యాప్చర్ చేశారు. షూటింగ్ చాలా స్పీడ్‌గా కంప్లీషన్ దిశగా వెళ్తోంది. ఈ చిత్రానికి థమన్ సంగీతం అందిస్తున్నారు. ఆయన కంపోజింగ్ సెషన్స్ శర వేగంగా జరుగుతున్నాయి. 'తొలిప్రేమ' తర్వాత వరుణ్ – థమన్ కాంబో మరోసారి అదరగొట్టే ఆల్బమ్ ఇవ్వబోతోంది. ఇందులో ఇప్పటికే రెండు ఎనర్జిటిక్ సాంగ్స్ షూట్ అయ్యాయి. ఇవి సినిమాకే హైలైట్స్ కానున్నాయి. త్వరలోనే టైటిల్, ఫస్ట్ గ్లింప్స్ అఫీషియల్‌గా రిలీజ్ చేయనున్నారు.

# రాకింగ్ స్టార్ మంచు మనోజ్ చేతుల మీదగా "థాంక్యూ డియర్" చిత్రంలోని 'చిక్కక చిక్కిన గుమ్మ' సాంగ్ లాంచ్

తోట శ్రీకాంత్ కుమార్ రచన దర్శకత్వంలో పప్పు బాలాజీ రెడ్డి నిర్మాతగా మహాలక్ష్మి ప్రొడక్షన్స్ బ్యానర్ పై త్వరలో ప్రేక్షకుల ముందుకు రానున్న చిత్రం థాంక్యూ డియర్. ధనుష్ రఘుముద్రి, హెబ్బా పటేల్, రేఖ నిరోషా ముఖ్యపాత్రలో కనిపిస్తూ వీర శంకర్ , నాగ మహేష్ , రవి ప్రకాష్ , ఛత్రపతి శేఖర్ , బలగం సుజాత , సంక్రాంతి ఫేమ్ శ్రీనివాస్ నాయుడు తదితరులు కీలకపాత్రలు ఈ చిత్రంలో పోషించనున్నారు. సుభాష్ ఆనంద్ ఈ చిత్రానికి సంగీతాన్ని అందించగా పి ఎల్ కే రెడ్డి డిఓపిగా పనిచేశారు. ఇటీవలే ఈ చిత్ర టీజర్ ను సెన్సేషనల్ డైరెక్టర్ వివి వినాయక్ లాంచ్ చేయడం జరిగింది. కాగా నేడు ఈ చిత్రంలోని తొలి గీతం 'చిక్కక చిక్కిన గుమ్మ'ను రాకింగ్ స్టార్ మంచు మనోజ్ చేతుల మీదగా లాంచ్ చేయడం జరిగింది. ఈ పాటను నిర్మాత బాలాజీ రెడ్డి స్వయంగా రాయగ శ్రీచరణ్ ఈ పాటకు తన స్వరాన్ని జోడించారు.

ఈ సందర్భంగా మంచు మనోజ్



మాట్లాడుతూ... "ఈరోజు థాంక్యూ డియర్ చిత్రం నుండి నా ద్వారా తొలి పాటను విడుదల చేయడం నాకు చాలా సంతోషకరంగా ఉంది. తమ్ముడు ధనుష్ రఘుముద్రికి ఆల్ ద బెస్ట్. నాన్నగారి దగ్గర నుండి మీ కుటుంబం మాకు ఎంతో సన్నిహితులు. డైరెక్టర్, ప్రొడ్యూసర్, మ్యూజిక్ డైరెక్టర్ ఇంకా ఇతర చిత్ర బంధం అందరికీ ఆల్ ద బెస్ట్. థాంక్యూ డియర్ చిత్రం గొప్ప విజయం సాధించాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నాను" అన్నారు.

హీరో ధనుష్ రఘుముద్రి మాట్లాడుతూ... "మా థాంక్యూ డియర్ సినిమాలోని తొలి పాట చిక్కక చిక్కిన గుమ్మ పాటను రాకింగ్ స్టార్ మనోజ్ గారు లాంచ్ చేయడం ఎంతో సంతోషాన్ని ఇచ్చింది. ఆయనకు ధన్యవాదములు తెలుపుకుంటున్నాను" అన్నారు.

నిర్మాత బాలాజి రెడ్డి మాట్లాడుతూ... "మంచు మనోజ్ గారి చేతుల మీదుగా మా చిత్రం థాంక్యూ డియర్ నుండి పాట విడుదల చేయడం జరిగింది. మాకు సపోర్టు చేసినందుకుగాను మనోజ్ గారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. సినిమా కూడా మంచి హిట్ అవుతుంది అని కోరుకుంటున్నాను" అన్నారు. సంగీత దర్శకుడు సుభాష్ ఆనంద్ మాట్లాడుతూ... "నేడు మా థాంక్యూ డియర్ సినిమా నుండి చిక్కక చిక్కిన గుమ్మ పాటను మంచు మనోజ్ గారు విడుదల చేశారు. పాటను వింటూ మనోజ్ గారు బాగా ఎంజాయ్ చేశారు. మనోజ్ గారికి పర్సనల్ గా ఈ పాట బాగా కనెక్ట్ అయింది. ఈ పాట సక్సెస్ అవ్వాలని చిత్ర బృందం అంతా కోరుకుంటున్నాము" అన్నారు. లైన్ ప్రొడ్యూసర్ పునీత్ మాట్లాడుతూ... "ఈరోజు థాంక్యూ డియర్ నుండి రాకింగ్ స్టార్ మనోజ్ గారు పాటను విడుదల చేయడం జరిగింది. ఆయన పాటకు బాగా కనెక్ట్ అయ్యారు. పాటను అలాగే సినిమాను ప్రేక్షకులు కూడా ఆదరించాలని కోరుకుంటున్నాను" అంటూ ముగించారు.

## పెద్ది మూవీ కోసం రామ్ చరణ్ కసరత్తులు

రామ్‌చరణ్ హీరోగా బుచ్చిబాబు దర్శకత్వంలో రూపొందుతోన్న చిత్రం 'పెద్ది' సినిమా కోసం అభిమానులతో పాటు సినీ ప్రియులంతా ఎదురుచూస్తున్నారు. ఇందులో చరణ్ డిఫరెంట్ లుక్‌లో కనిపించనున్నారు. ఇప్పటికే రిలీజైన పోస్టర్స్ అందరినీ ఆకట్టుకున్నాయి. తాజాగా ఈ సినిమా కోసం తాను వర్క్‌వుట్స్ చేస్తున్నట్లు- తెలుపుతూ రామ్ చరణ్ ఓ ఫొటో షేర్ చేశారు. ప్రస్తుతం అది వైరల్ అవుతోంది. జిమ్‌లో వర్క్‌వుట్స్ చేస్తోన్న ఫొటోను షేర్ చేసిన ఆయన ..'పెద్ది కోసం మారుతున్నాను ఇలా.. దృఢమైన సంకల్పం.. గొప్ప ఆనందం' అనే క్యాప్షన్ పెట్టారు. దీంతో ఆయన న్యూలుక్ ఫొటోను అభిమానులు షేర్ చేస్తున్నారు. ఇప్పటికే ఈ 'పెద్ది' గ్లింప్స్‌లోని కొన్ని సన్నివేశాలతోనే పాన్ ఇండియా స్థాయిలో సినిమాపై ప్రత్యేకమైన ఉత్సుకతని రేకెత్తించింది చిత్రబృందం.

# కోట శ్రీనివాసరావు కుటుంబాన్ని పరామర్శించిన డా. మంచు మోహన్ బాబు

టాలీవుడ్ సీనియర్ నటుడు స్వర్గీయ కోట శ్రీనివాసరావు కుటుంబాన్ని డా. మంచు మోహన్ బాబు పరామర్శించారు. కోట శ్రీనివాసరావుతో తనకున్న అనుబంధాన్ని, ఆత్మీయతను, నాటి రోజుల్ని తలుచుకున్నారు. ఆయన అకాల మరణం చెందిన రోజున తాను హైదరాబాద్‌లో లేను అని మోహన్ బాబు తెలిపారు. అందుకే ఈ రోజు ఇలా ఆయన కుటుంబాన్ని పరామర్శించేందుకు వచ్చానని అన్నారు.

ఈ మేరకు డా. ఎం. మోహన్ బాబు గారు మీడియాతో మాట్లాడుతూ.. 'కోట శ్రీనివాసరావు నాకు అత్యంత ఆప్తుడు. ఆయన అకాల మరణం రోజు నేను హైదరాబాద్‌లో లేను. ఆయన మరణం తీవ్ర దిగ్భ్రాంతి కలిగించింది. కన్నప్ప రిలీజ్ రోజు ఫోన్ చేసి.. సినిమా చాలా బాగుంది.. విష్ణుకు మంచి పేరు వచ్చింది అని నాతో చెప్పారు. 1987 సంవత్సరంలో "వీరప్రతాప్" అనే సినిమాలో మాంత్రికుడుగా మెయిన్ విలన్‌గా నా బ్యానర్‌లో అవకాశం ఇచ్చాను. మా బ్యానర్‌లో, బయట బ్యానర్‌లలో మేం కలిసి చాలా సినిమాల్లో నటించాం.

ఏ పాత్రనైనా అవలీలగా పోషించగలిగిన గొప్ప నటుడు కోట. విలన్‌గా, కమెడియన్‌గా క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా డిఫరెంట్ టైప్ ఆఫ్ మాడ్యులేషన్‌లో ఏ డైలాగ్ అయినా చెప్పగలిగే గొప్ప నటుడు. కోట శ్రీనివాసరావు మా ఫ్యామిలీకి అత్యంత సన్నిహితులు. ఆయన మరణం నా కుటుంబానికే కాకుండా సినిమా పరిశ్రమకు తీరని లోటు. వారి ఆత్మకు శాంతి, వారి కుటుంబానికి మనశ్శాంతి కలగాలని కోరుకుంటున్నాను' అని అన్నారు.



# రిషబ్ శెట్టి 'కాంతార చాప్టర్ 1' షూటింగ్ పూర్తి,

## మూడు ఏళ్ల సినిమా ప్రయాణాన్ని చూపించే పవర్ ఫుల్ మేకింగ్ వీడియో ని రిలీజ్ చేసిన హోంబలే ఫిల్మ్స్

రాజకుమార, కెజిఎఫ్, సలార్, కాంతార వంటి మైల్ స్టోన్ చిత్రాలతో ప్రశంసలు పొందిన నిర్మాణ సంస్థ హోంబాలే ఫిల్మ్స్, ప్రస్తుతం అత్యంత ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్టలలో ఒకటైన కాంతార చాప్టర్ 1 ను రూపొందిస్తోంది. రిషబ్ శెట్టి ప్రధాన



పాత్ర పోషించడమే కాకుండా దర్శకత్వం కూడా వహిస్తున్నారు. ఈ చిత్రం ఇప్పటికే అద్భుతమైన ఫస్ట్ లుక్, బర్త్ డే స్పెషల్ పోస్టర్ తో ట్రిమెండస్ రెస్పాన్స్ తెచ్చుకుంది. ఈరోజు, నిర్మాతలు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న కాంతార చాప్టర్ 1 మేకింగ్ వీడియోను విడుదల చేశారు. దాదాపు 250 రోజుల షూటింగ్, మూడు సంవత్సరాల కష్టం అంతా మిక్స్ అయిన ఈ వీడియో ఒక సినిమాటిక్ ఫెస్టివల్‌లా కనిపిస్తుంది. కేవలం బీహైండ్ ది సీన్స్ అనిపించకుండా సినిమా పుట్టిన తీరుని అద్భుతంగా చూపించారు. విభిన్న భూభాగాలు, కాంప్లెక్స్ సెటప్‌లలో పనిచేసే భారీ టీం కలిగి ఉన్న ఈ వీడియో రిషబ్ శెట్టి డెడికేషన్‌కు ట్రీబ్యూట్ లా వుంది.సినిమాకి సంగీతాన్ని అందిస్తున్న బి. అజనీష్ లోకనాథ్ ఆల్రెడీ తన స్పిరిచువల్ టచ్ తో అద్భుతం అనిపించారు. డివోషనల్ విజువల్స్ ను ఆర్ట్ డైరెక్టర్ వినేష్ బంగ్లాన్ అద్భుతంగా డిజైన్ చేశారు. సినిమాటోగ్రఫీ విషయంలో అరవింద్ కాశ్యప్ వర్క్ కూడా ప్రేక్షకులను మెస్మరైజ్ చేస్తోంది.అక్టోబర్ 2న గ్లోబల్ రిలీజ్ కానున్న ఈ సినిమా కన్నడ, హిందీ, తెలుగు, మలయాళం, తమిళం, బెంగాలీ, ఇంగ్లీష్ భాషల్లో రానుంది. కాంతార చాప్టర్ 1 తో హోంబాలే ఫిల్మ్స్ భారతీయ సినిమాలో సరిహద్దులను దాటే సంప్రదాయాన్ని కొనసాగిస్తోంది, స్టోరీ టెల్లింగ్, సినిమాటిక్ ఎక్సలెన్స్‌ను బ్లెండ్ చేసి గ్రేట్ సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ ని అందించబోతోంది.

Editor, Printed, Published and Owned by Sudheer Kumar, Printed at Ratna Graphics , # 2-3-703/7, Thirumala Nagar Colony, Opposite : Police Line , Amberpet, Hyderabad-500013, Published At H.NO. 6-3-553/G2, ClassicCourt Anexa, opp: NKM Grand, Erramanzil Colony, Somajiguda, Hyderabad-500038, T.S. E-Mail: info.southindiatimes@gmail.com. ,Contact :9000657700. RNI NO. APTEL/2012/46756